
ప్రతి జ్ఞాపకం... 'చిత్రం'గా పదిలం



మధ్య పేజీల్లో

● నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



16

శ్రీకాకుళం
శనివారం 19 ఆగస్టు 2017

హై హై... వైఫై



భారత్ సంచార్‌నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్).. తన సేవలను విస్తృతం చేస్తోంది. ప్రజల అభిమానాన్ని చూరగొనడానికి ప్రయత్నిస్తోంది. అందులో భాగంగా విద్యాలయాల్లో వైఫై సేవలను అందించడానికి నిర్ణయించింది. ముందుగా మూడు ఇంజనీరింగ్ కాలేజీలను ఎంపిక చేసుకొని.. సెప్టెంబర్ 1 నుంచి సేవలను ప్రారంభి స్తోంది. గ్రామీణులకు చేరువయ్యేందుకుగాను ప్రయోగాత్మకంగా నాలుగు గ్రామాలను ఎంపిక చేసి... ఉచిత వైఫై సేవలు అందించ నుంది. అనంతరం ప్రధాన బస్టాండ్లు, పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రాల్లో విస్తరించేందుకు వ్యూహాత్మకంగా అడుగులేస్తోంది.



● మూడు ఇంజనీరింగ్ కాలేజీల్లో బీఎస్ఎన్ఎల్ ఉచిత సేవలు
● దూసి,కల్లేపల్లి,గుల్లసీతారాంపురం,జి.సిగడాం గ్రామాలకూ..
● సెప్టెంబరు 1 నుంచి అరగంట పాటు డేటా ఫ్రీ
● మలిదశలో జిల్లాలో 11 ప్రాంతాల్లో ఏర్పాటు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, శ్రీకాకుళం)
జిల్లాలో వేలాది మంది ఇంజనీరింగ్ విద్యార్థులకు తీపి కబురు. చేతిలో సెల్ ఉన్నా ఇంటర్నెట్ బ్యాలెన్స్ లేక ఇబ్బందిపడే వారికి బీఎస్ఎన్ఎల్ శుభవార్త అందించింది. ఏమాత్రం ఖర్చు లేకుండా ఉచితంగా వైఫై సేవలు అందించాలని నిర్ణయించింది. ఎచ్చెర్లలోని శివానీ ఇంజనీరింగ్ కాలేజీ, వెంకటేశ్వర కాలేజీ, టెక్కలిలో ఐతం - మిగతా 14లో



నృత్య సౌరభం

కళ్లలో ఎన్నో భావాలు...మోములో నవరసాలు...నడకలో నయగారాలు...నృత్యాభినయంలో అనుభవజ్ఞులకు సైతం తీసిపోమంటున్నారు ఆ చిన్నారులు. శ్రీకాకుళం బాపూజీ కళామందిర్‌లో శుక్రవారం సాయంత్రం వేసవి నృత్య శిక్షణ శిబిరం ముగింపు ఉత్సవాన్ని నిర్వహించారు. 2లో



నిరీక్షణ

7లో

● డైట్‌సెట్ ఫలితాలలో జాప్యం
● విద్యార్థుల్లో ఆందోళన

అక్టోబరులో బీచ్ ఫెస్టివల్

● కలెక్టర్ ధనుంజయరెడ్డి వెల్లడి

16 లో



వర్షం.. హర్షం

● అల్పపీడన ప్రభావంతో ఏకధాటిగా వాన
● భామిని, రణస్థలంలో అత్యధికం
● పొందూరు, బూర్జ మండలాల్లో అత్యల్పం
● వరద నీటితో పొంగి ప్రవహిస్తున్న నదులు, కాలువలు
● కళకళలాడుతున్న చెరువులు

(శ్రీకాకుళం-ఆంధ్రజ్యోతి)
అల్పపీడన ప్రభావంతో జిల్లావ్యాప్తంగా వర్షం కురిసింది. శుక్రవారం వేకువజాము నుంచి సాయంత్రం వరకూ ఏకధాటిగా వర్షం పడింది. అత్యధికంగా భామినిలో 31.6 మిల్లీమీటర్లు, రణస్థలంలో 26.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. పొందూరులో 3.6, బూర్జలో 4.0 మిల్లీమీటర్ల అత్యల్ప వర్షపాతం నమోదైంది. పాలకొండ, హిరమండలం, భామిని, రణస్థలం, సీతంపేట, పలాస, ఆమదాలవలస, టెక్కలి, సోంపేట - మిగతా 14లో



ఇచ్ఛాపురం : ఉధృతంగా ప్రవహిస్తున్న బాహుదా నది



నాట్యానికి.. నగిషీలు..



ఘనంగా వేసవి నృత్య శిక్షణ శిబిరం ముగింపోత్సవం

స్వాతిస్వామినాథ్ ఆధ్వర్యంలో కార్యక్రమం

హాజరైన ఎమ్మెల్యే, కలెక్టర్

నృత్య రీతులు ప్రదర్శిస్తున్న చిన్నారులు

బాపూజీ కళామందిర్ (పాతశ్రీకాకుళం) : ప్రతి ఒక్కరూ తమ ఉద్యోగ, వృత్తుల్లో అలసిపోయి ఉన్నవారికి సంప్రదాయ శాస్త్రీయ నృత్యాలు, కళాకారుల చేసే వీనుల విందైన కార్యక్రమాలు ఎంతగానో సేదదీరుస్తాయని కలెక్టర్ కె.ధనుంజయరెడ్డి పేర్కొన్నారు. స్థానిక బాపూజీ కళామందిర్‌లో సంప్రదాయం సంగీత, నాట్య గురుకులం నృత్య దర్శకురాలు స్వాతిస్వామినాథ్ ఆధ్వర్యంలో 2017 వేసవి నృత్య శిక్షణా శిబిరం ముగింపు ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులు తమ నృత్య ప్రదర్శనలో ఎంతో నైపుణ్యం కనబర్చారన్నారు. త్వరలోనే 'సంప్రదాయం' ఆధ్వర్యంలో కళ్లేపల్లిలో కళాక్షేత్రాన్ని ప్రారంభించేందుకు సన్నహాలు చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి మాట్లాడుతూ శాస్త్రీయ నృత్య కార్యక్రమానికి వాయిద్య సహకారాన్ని చిన్నారులే అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇటువంటి కార్యక్రమాలను మరిన్ని నిర్వహించాని స్వాతిస్వామినాథన్ ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు ఎమెల్యే, కలెక్టర్ ప్రశంసాపత్రాలను అందజేశారు. దివ్యాంగురాలైన నృత్యకళాకారిణి కావ్య సభావేదిక పైకి రాలేకపోవడంతో కలెక్టర్, ఎమ్మెల్యే స్వయంగా ఆమె వద్దకు వెళ్లి ప్రశంసాపత్రం అందజేశారు. వాయిద్య కళాకారులకు మెమోంటోలు అందజేశారు. శాస్త్రీయ నృత్య ప్రదర్శనలో దూసి కనకమహాలక్ష్మి గాత్ర సహకారం చేయగా, నట్టువాంగం స్వాతిసోమనాథ్ మెహర్ ప్రభాకర్, మృదంగం బంకుపల్లి దుర్గాశ్రీనివాస్, వయోలిన్ దూసి రమేష్ సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో పర్యాటశాఖాధికారి నారాయణరావు, జగన్నాథ నాయుడు, కళాకారుల సమైఖ్యా గౌరవ అధ్యక్షుడు ఎల్.రామలింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



నృత్య ప్రదర్శనకు హాజరైన ప్రేక్షకులు



వేదికపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి పక్కన కలెక్టర్ ధనుంజయరెడ్డి



నృత్య ప్రదర్శన చేస్తున్న చిన్నారులు



రూ.పది పోయి ఐదు వచ్చే..

(మెళియాపుట్టి)

రోజులాగే మల్లిపురం మల్లేసు ఆర్టీసీ బస్సు ఎక్కాడు. నారాయణరావు టీ దుకాణానికి వెళ్లాడు. రాజులమ్మ కూరగాయలు కొందామని సంతకు వెళ్లింది. వీళ్లంతా మధ్య తరగతి కుటుంబీకులే. వీరి వద్ద పది రూపాయల నాణేలు ఉన్నాయి. అధికారికంగా అవి చెల్లుబాటులో ఉన్నా దుకాణల వద్ద చెల్లడం లేదు. మల్లేసు వద్ద పది రూపాయల నాణేం మాత్రమే ఉండడంతో కండక్టరు మధ్యలో బస్సు దించేశాడు. ఇక మిగతా ఇద్దరి పరిస్థితి కూడా ఇలాగే ఉంది. ఇది వీరి విషయంలోనే కాదు. రెండు నెలలుగా వృద్ధులకు పింఛన్లు ఇచ్చే సమయంలో బ్యాంకు అధికారులు అధికంగా పది రూపాయాల నాణేలు ఇవ్వడంతో అవి తిరిగి వ్యాపారులు తీసుకోకపోవడంతో సమస్య జఠిలంగా మారుతోంది. ఇదే అదునుచూసి కొంతమంది వ్యక్తులు పది రూపాయల నాణానికి ఐదు రూపాయలు ఇస్తామంటూ వస్తున్నారు. దీంతో లక్షలాది రూపాయలు వ్యాపారం జరుగుతున్నా పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. కొంతమంది చిరు వ్యాపారుల నుంచి చిల్లర వ్యాపారులు వరకు వేలల్లో నాణేలు పేరుకుపోతున్నాయి. గత నెల వరకు పోస్టల్ అధికారులు ఈ పది రూపాయల నాణాలను డిపాజిట్‌కు తీసుకునే వారు. వారు కూడా ప్రస్తుతం విముఖత చూపుతున్నారు.

పేరుకు పోతున్న రూ.10 నాణేలు

రూ.10కి ఐదు చెల్లింపు

చొరవ చూపని బ్యాంకులు, అధికారులు

వ్యాపారాలు సాగక వర్తకుల దిగాలు

దేవుడు చెంతకు

ఇక ఎటూ చెల్లుబాటు కావడం లేదనే ఉద్దేశంతో భక్తులు దేవుడి హుండీలో ముడుపులుగా ఈ పది రూపాయల నాణేలను వేస్తున్నారు. దీంతో చిన్న ఆలయాల్లో సైతం హుండీ తెరిస్తే పది రూపాయల నాణేలు గలగలలు వినిపిస్తుండటంతో నిర్వాహకులు అవాక్కవుతున్నారు. ఒక శివాలయం పూజారి వద్ద 500 నుంచి వెయ్యి రూపాయల వరకు పది రూపాయల నాణేలు వస్తున్నాయని చెబుతున్నారు.

వ్యాపారానికి తప్పని ఇబ్బందులు :

గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే వ్యాపారాలు సాగక వర్తకులు లబోదిబోమంటున్నారు. దీనికి తోడు పది రూపాయల నాణేలు చెల్లవంటూ ప్రచారం జరుగుతుండడంతో మరింత గడ్డ పరిస్థితి ఎదురవుతోందని వ్యాపారులు వాపోతున్నారు. మరికొంత మంది వ్యాపారులు బేరాలు లేక పది రూపాయలు నాణేలు తీసుకుంటున్నా, వారి నుంచి మాత్రం తిరిగి వినియోగదారులు తీసుకోకపోవడంతో బావురుమంటున్నారు.

పట్టించుకోని అధికారులు..

ఇంత జరుగుతున్నా ఆర్‌బీఐ, రీజనల్ బ్యాంకు అధికారులు సైతం ప్రకటనలు ఇస్తున్నారే తప్ప ప్రజల్లో చైతన్యం తీసుకు రావడంలేదు. పది రూపాయలు నాణేలు చెల్లవంటూ గ్రామాలతో పాటు పట్టణాల్లో కూడా ప్రచారం జోరందుకుంటోంది. దీనిపై అధికారులు చలించకపోవడం బ్యాంకుల్లో సైతం తీసుకోకపోవడంతో చెల్లుబాటు కావనే విషయం మరింత బలపడుతోంది. గతంలో ఆర్‌బీఐ దీనిపై హెచ్చరికలు జారీ చేసినా తదుపరి ఆవిషయమ్మై స్పందించకపోవడంతో నాణేల నిల్వలు పెరిగిపోతున్నాయి.

అంతర పంటలపై ఆసక్తి..

● భారీగా కొబ్బరి మొక్కల విక్రయం ● ఎగబడుతున్న రైతులు

(కవిటి)

ఖరీఫ్ అనగానే వ్యవసాయ పనుల్లో రైతులు, కూలీలు హడావుడిగా ఉంటారు. కాలం రైతులు, కులీలు హడావిడి, ఇక ఉద్ధాన ప్రాంతంలో కాస్తా ప్రత్యేకంగా ఉంటుంది. ఒకవైపు పంటల పొలాలు, మరో వైపు కొబ్బరి తోటలు విస్తారంగా ఉండడంతో వీటి సాగుకు రైతులు తలమునకలవుతారు. విత్తనాలు వేయడం, నారుమడ్లు సిద్ధం చేయడం కనిపిస్తుంది. ఈ ప్రాంతంలో మాత్రం ఒక వైపు పంట పొలాలు సిద్ధం చేస్తూ, మరో వైపు అంతర పంటల సాగుపై దృష్టి కేంద్రికరిస్తారు. ఒకప్పుడు ఉద్యానశాఖ సోంపేట, బారువ, కవిటి మండలాల్లో శిలగాం నర్సీరీలు ఏర్పాటు చేసి అన్ని రకాలు మొక్కలు రైతులకు అందుబాటులో ఉంచేవారు. ప్రస్తుతం ఉద్దాన ప్రాంతంలో ప్రభుత్వ నర్సరీలు కొనుమరుగయ్యాయి. దీంతో గోదావరి జిల్లాలకు చెందిన కొంతమంది వ్యాపారులు ఉద్దాన ప్రాంత రైతులకు తూర్పు గోదావరి జిల్లా వ్యాపారులు వివిధ రకాల మొక్కలను విక్రయిస్తున్నారు. నాణ్యమైనవి కావడంతో రైతులు కూడా భారీ మొత్తంలో కొనుగోలు చేస్తున్నారు. హైబ్రీడ్ కొబ్బరి, మామిడి, జీడి, పనస, సపోట, జామ, నిమ్మ, మొదలగు రకాల అంతర పంటలతో పాటు రకరకాల పూల మొక్కలు సైతం విక్రయిస్తున్నారు. ఉద్దాన ప్రాంతానికి ప్రకృతి వైపరీత్యాల కారణంగా కొబ్బరి తీవ్రంగా నష్టపోతూ వస్తోంది. పైలాన్, హుద్‌హుద్ తుపాన్లతో కొబ్బరి పూర్తిగా నేలకొరిగింది. ఈ నేపథ్యంలో ఉద్ధాన ప్రాంత రైతులు అంతర పంటలపై మొగ్గు చూపుతున్నారు. త్వరితంగా కాపు కాసి ఆదాయాన్నిచ్చే పంటల వైపు రైతులు దృష్టి సారిస్తున్నారు. కవిటి, మండలంలో ఎక్కువగా ఇసుక నేలలు కారణంగా కొబ్బరి తోటల్లో అంతర పంటలుగా జీడి, మామిడి, అరటి, పనస, సపోట, నిమ్మ, మునగ తదితర పంటలను పండించుకునే అవకాశం ఉంటుంది. కొబ్బరికి చీడపీడల తో దిగుబడులు తగ్గడం, ధరలు సక్రమంగా లేని కారణంగా రైతులు అంతర పంటలపై ఆసక్తి కనబరుస్తున్నారు.



విక్రయానికి ఉంచిన అంతర పంటల మొక్కలు

బ్లాక్‌లిస్ట్‌లో...
ఆరు రైస్‌మిల్లులు

● కస్టమ్ మిల్లింగ్‌కు పంపిన ధాన్యాన్ని దుర్వినియోగం చేసినందుకు..

● ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ సంస్థ

(శ్రీకాకుళం సిటీ)

జిల్లాలోని ఆరు రైస్‌మిల్లులపై జిల్లా యంత్రాంగం కొరడా ఝుళిపించింది. ఏపీ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థను మోసం చేసినందుకు ఆయా మిల్లులను శాశ్వతంగా బ్లాక్‌లిస్ట్‌లో పెట్టేందుకు నిర్ణయించింది. ఈ మేరకు పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ మేరకు ఏపీ రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ సంస్థ ఉత్తర్వులు జారీచేసింది. కోటబొమ్మాళి మండలం తర్లిపేటలోని ప్రేమ ఇండస్ట్రీస్, వజ్రపుకొత్తూరు మండలంలోని పాతటెక్కలిలో ఉన్న శ్రీవెంకటేశ్వర మోడరన్ రైస్‌మిల్, నందిగాం మండలం పాలవలసలోని సాయిదుర్గా మోడరన్ రైస్‌మిల్, ఇదే మండలం దిమిలాడలోని శివకృష్ణ మోడరన్ రైస్‌మిల్, వీరఘట్టంలోని స్వామి అయ్యప్ప రైస్‌మిల్, సారవకోట మండలం బుడితిలోని శ్రీలక్ష్మి మోడరన్ రైస్‌మిల్లులను బ్లాక్‌లిస్టులో పెడుతూ ఉత్తర్వులు జారీఅయ్యాయి. 2015-16 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ఈ మిల్లుల యజమానులు ఏపీ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ద్వారా కస్టమ్‌మిల్లింగ్ కోసం పంపిన ధాన్యాన్ని దుర్వినియోగం చేసి కార్పొరేషన్‌ను మోసం చేశారని... అందువల్ల బ్లాక్‌లిస్ట్‌లోపెడుతున్నామని కార్పొరేషన్ వైస్‌చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జారీచేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

జిల్లాలో జాతీయ రహదారి 193 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. రోజుకు వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. నాలుగు లైన్ల విస్తరణ తరువాత ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని అంతా భావించినా....ప్రధాన కూడళ్లలో ఫ్లైఓవర్ కానీ...అండర్‌పాసేజ్ కానీ నిర్మాణానికి నోచుకోకపోవడంతో ప్రమాదాలు పెరుగుతూ వచ్చాయి. ఏటా వందలాది మంది మృత్యువాత పడుతున్నారు. కంచిలి మండలం బూరగాం నుంచి జాడుపూడి వరకూ జరిగిన ప్రమాదాల్లో గత రెండేళ్లలో 29 మంది మృత్యువాతపడగా...87 మంది గాయాలపాలయ్యారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు..!

అమ్మో.. హైవే..!



ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న కంచిలి బైపాస్ రహదారి ఇదే..!

(కంచిలి)

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో జాతీయ రహదా రిపై ప్రయాణమంటే భయం..భయం. కంచిలి మం డలంలోని బూరగాం నుంచి జాడుపుడి వరకూ ఉ న్న 12 కిలోమీటర్ల రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది. రెండేళ్ల కాలంలో ప్రమాదాల్లో 29 మంది మృత్యువాతపడగా... 87 మంది గాయాలపాలయ్యారు. కంచిలి దాబా హోటల్, మఖరాంపురం జంక్షన్, అంపురం జంక్షన్, జాడుపుడి, కం చిలి ఫ్లై ఓవర్ మలుపుల వద్ద ఏ మాత్రం అప్రమత్తంగా లేకపోయినా ప్రమాదాలకు గురికావాల్సిందే. కంచిలి ఫ్లై ఓవర్ నుంచి దిగువకు వచ్చే సమయంలో వాహనాలు వేగంగా రావడం, కంచిలి దా బా హోటల్ వద్ద మలుపు వద్ద వేగాన్ని నియంత్రించే క్రమంలో వాహనాలు అదుపుతప్పుతున్నాయి. రాత్రి వేళల్లో రహదారి పక్కనే వాహనాలు నిలుపుదల చేయడం సైతం ప్రమాదాలకు కారణమౌతోందని వాహన చోదకులు చెబుతున్నారు. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, ప్రమాదాలను నివారించాలని పలువురు కోరుతున్నారు.

● రెండేళ్లలో 29 మంది మృతి

. 2015లో కంచిలి, మఖరాంపురం, అంపురం జంక్షన్‌ల వద్ద 21 రోడ్డు ప్రమాదాలు జరుగగా...8 మంది మృతి చెందారు. 37 మంది గాయపడ్డారు. అలాగే 2016లో 24 ప్రమాదాలు జరుగగా.. 11మంది మృతి చెందారు. 30 మంది గాయాలపాలయ్యారు. 2017 జనవరి నుండి ఇప్పటి వరకు 5 ప్రమాదాలు జరుగగా.. వీటిలో 10 మంది మృతి చెందారు. 20 మంది గాయపడ్డారు. ఇవన్నీ కేవలం పోలీసుల రికార్డుల్లో నమోదైనవి మాత్రమే. నమోదు కాకుండా ఇంకా చిన్న చిన్న ప్రమాదాలు చాలా జరిగాయి.

ప్రమాదాల నియంత్రణకు చర్యలు



ఎస్పీ ఆదేశాలు మేరకు జాతీయ రహదారి బూరగాం నుంచి జూడుపుడి వరకూ ప్రతిరోజూ పెట్రోలింగ్ చేయడమే కాకుండా వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ చేపడుతున్నాం. ఇటీవల ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయి.

ప్రసాదరావు, ఎస్ఐ, కంచిలి



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

సంకిలిలో వైద్య శిబిరం

ఇంటింటికీ వెళ్లి రక్తనమూనాలు సేకరించిన వైద్య సిబ్బంది

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

సంకిలి(రేగిడి): సంకిలిలో శుక్రవారం వైద్యాధికారి పి.పవన్‌కుమార్ ఆధ్వర్యంలో మెగా వైద్యశిబిరం నిర్వహించారు. మంగళవారం గ్రామానికి చెందిన రాయపురెడ్డి శ్రీలక్ష్మీ జ్వరంతో మృతిచెందిన విషయం తెలిసిందే. గ్రామంలో పరిస్థితులపై 'ఆంధ్రజ్యోతి' ప్రచురించిన కథనానికి వైద్యఆరోగ్య శాఖ అధికారులు స్పందించారు. గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఇంటింటా రక్తనమూనాలు సేకరించారు. అవసరమైన వారికి వైద్య పరీక్షలు చేసి ఉచిత మందులు పంపిణీ చేశారు. గ్రామంలో తాగునీటి వనరుల వద్ద క్లోరినేషన్ చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి ఎం సావిత్రి, సర్పంచ్ రాయపురెడ్డి కృష్ణారావు ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టారు. ఏఎన్‌ఎంలు రమణమ్మ, హెల్త్ సూపర్‌వైజర్లు జనార్ధనరావు, రుంకు శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

ఉంగరాడ ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు

● ఉత్తర్వులు జారీచేసిన డీఈవో

● విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు చర్య..

రేగిడి: ఉంగరాడ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు కుమిలి పెంటయ్యను సస్పెన్షన్‌కు గురయ్యారు. ఈ మేరకు డీఈవో ఆబోతుల ప్రభాకరరావు ఉత్తర్వులు జారీచేసినట్టు ఎంఈవో ప్రసాదరావు తెలిపారు. 2016లో పెంటయ్య వండానపేట ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా పనిచేసేవారు. అప్పట్లో ఆయన విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించేవారని...విధులకు మద్యం సేవించి రావడం...అనుమతి లేకుండా పాఠశాలలను మూసివేయడం చేయడంతో గ్రామస్థులు అప్పటి డీఈవో దేవానందరెడ్డికి ఫిర్యాదు చేశారు. దీంతో డీఈవో విచారణ అధికారులుగా రాజాం ఎంఈవో ఆర్వీఆర్‌జే రాజు, డోలపేట జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రవిలను నియమించారు. వారు దర్యాప్తు చేపట్టి ఫిర్యాదు నిజమేనని నివేదికను ఆర్జేడీకి పంపించారు. ఆర్జేడీ ఆదేశాల మేరకు శుక్రవారం డీఈవో అబోతుల ప్రభాకరరెడ్డి ఆయనపై సస్పెన్షన్ వేటు వేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

రణస్థలం: జాతీయ రహదారిపై నడికుదిటిపాలెం జంక్షన్ సమీపంలో లారీ ఢీకొన్న ఘటనలో సీహెచ్ రామారావు(30) అనే యువకుడు దుర్మరణం పాలయ్యాడు. శుక్రవారం రాత్రి యాగాటిపాలెం నుంచి నుంచి బైక్‌పై వస్తుండగా లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో రామారావు అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఘటనాస్థలానికి చేరుకొని కన్నీరుమున్నీరవుతున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. జేఆర్‌పురం పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

కానిస్టేబుల్‌పై హత్యాయత్నం కేసులో ముగ్గురి అరెస్ట్

పలాస: కాశీబుగ్గ పోలీసుస్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ రేణుకేశ్వరరావుపై హత్యాయత్నం కేసునకు సంబంధించి ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు కాశీబుగ్గ ఎస్ఐ కేవీ సురేష్ తెలిపారు. వీరిని గురువారం రాత్రి అరెస్టు చేశామని... శుక్రవారం కోర్టులో హాజరుపరిచామన్నారు. అరెస్టయిన వారిలో కొత్తపల్లి గోవింద్, మహమ్మద్‌షమీ, డోల జగన్ ఉన్నారన్నారు. వీరు ప్రధాన నిందితులుగా భావిస్తున్న ముగ్గురికి సహకరించారని తమ పరిశీలనలో వెల్లడైందని..ఈ కారణంగా వీరిని అరెస్టు చేసినట్టు చెప్పారు. ప్రధాన నిందితులు ముగ్గురి కోసం గాలిస్తున్నట్టు తెలిపారు.

దివ్యాంగుల సేవలపై పరిశీలన

మందస: మందస విద్యావనరుల కేంద్రంలో నిర్వహిస్తున్న విభిన్న ప్రతిభావంతుల కేంద్రాన్ని ఆర్‌వీఎం ఏఈ కోఆర్డినేటర్ సంజీవరావు శుక్రవారం పరిశీలించారు. హాజరవుతున్న దివ్యాంగుల వివరాలు, ఇఈఆర్‌టీల పనితీరును పరిశీలించారు. ప్రతివారం దివ్యాంగులకు జరుగుతున్న ఫిజియోథెరపీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండలంలో బడిబయట ఉన్న 1250మంది విద్యార్థులను ఏయే పాఠశాలల్లో చేర్పించారో వివరాలను ఎంఈవో నుంచి ఆరాతీశారు. ఆయనతో పాటు ఐఈఆర్‌టీలు ప్రసాదరావు,బి.అంబిక, డి.రాంబాబు, పురుషోత్తం ఉన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న కోఆర్డినేటర్ సంజీవరావు

సంతల్లో సమస్యల జోరు

●కనీసవసతులు కరువు ●వేధిస్తున్న స్థల సమస్య ●పలాస నియోజక వర్గంలో దుస్థితి

పేదల సూపర్‌బజార్లగా పేరొందుతున్న సంతలు సమస్యలతో కునారిల్లుతున్నాయి. తాగునీరు, మరుగుదొడ్లు తదితర వసతులు కొరవడ్డాయి.

హరిపురం:పలాస నియోజకవర్గంలో మందస, పలాస, వజ్రపుకొత్తూరు మండలాల పరిధిలో ఐదు సంతలు నిర్వహిస్తున్నారు.మందస మండలంలోని మం దస, అంబుగాం, సిరిపురం వజ్రపుకొత్తూరులోని పూండి, పలాసలో కాశీబుగ్గ సంతలు సమస్యలతో కొట్టిమిట్టాడుతున్నాయి. ప్రధానంగాస్థల సమస్య వేధిస్తోంది. దీంతోమందస, పలాస సంతలు రోడ్లపైనే నిర్వహిస్తుండడంతో వినియోగదారులు, అమ్మకందారులు ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాకాలంతో అమ్మకందారులు తడిసి ముద్దవుతున్నారు.



కొనుగోలుదారులతో రద్దీగా ఉన్న మందస సంత

రోడ్లపై అమ్మకాలు...

మందసలో సోమవారం జరిగే సంత పురస్కరించుకొని ట్రాఫిక్‌కుఅంతరాయం కలుగుతోంది. శుక్రవారంనిర్వహించే కాశీబుగ్గ సంతవల్ల ఈమార్గంలో వచ్చే విద్యార్థులు, వాహనచోదకులు అవస్థలుపడుతున్నారు. పూండి, అంబుగాం సంతలకు ఖాళీస్థలాలు ఉన్నా అవి సరిపోకపోవడంతో రోడ్లపైనే అమ్మకాలు చేయాల్సి వస్తోంది. మందసలో సంత కోసం స్థలం ఉన్నా..రోడ్డుపై నిర్వహిస్తునానరు. ఆ స్థలం పరుల పాలవుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రత్యేక స్థలం కేటాయించండి



సంతలు పేదలపాలిట సూపర్‌బజార్లగా వర్ధిల్లుతున్నాయి. పట్టణాల్లో ఎకరాల కొద్ది ప్రభుత్వ స్థలం ఆక్రమిస్తున్నారు. ఆక్రమణలకు అడ్డుకట్టు వేసి ప్రజలకు ఉపయోగార్థం ఇటువంటి సంతలకు కొంత స్థలం కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పిస్తే ఎంతో మేలు జరుగుతుంది. ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోవాలి.

-సూర్యనారాయణ, హరిపురం

అధికారుల పర్యవేక్షణ అవసరం



సంతలనిర్వహణలో అధికారుల పర్యవేక్షణ కొరవడింది. నకిలీలకు అడ్డుకట్టు వేసి ప్రజలకు రక్షణ కల్పించాలి. దీంతో పాటు ప్రజలు, అమ్మకందారుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లవచ్చు. సమస్యలను పరిష్కరిస్తే సంతలు అందరి మార్కెట్లగా పేరొందుతాయి. సంతల్లో పూర్తిస్థాయిలో వసతులు కల్పించి అందరికీ అందుబాటులోకి తీసుకురావాలి.

-జుత్తు చిరంజీవులు, బిడిమి

ఆంగ్ల ఉపాధ్యాయుని నియమించేదెన్నడో?

హుకుంపేట(పూండి): హుకుంపేట జడ్పీ హైస్కూల్‌లో ఆంగ్ల ఉపాధ్యాయుడు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారు. ఇక్కడ పనిచేసిన ఆంగ్ల ఉపాధ్యాయుడు సూరపునాయుడు 2014 జూన్12న డిప్యూటేషన్‌పై వెళ్లిన ఆయన ఇప్పటివరకూ రాకపోవడంతో విద్యార్థులు బోధన కుంటుపడుతోందని రాష్ట్ర మత్స్యకార ప్రతినిధి మైలపల్లి చంద్రశేఖర్ వాపోయారు. 366 మంది విద్యార్థులు ఉండగా, 17 మంది ఉపాధ్యాయులకుగాను హెచ్‌ఎంతో పాటు 15 మంది ఉపాధ్యాయులు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. మూడేళ్లుగా ఆంగ్ల ఉపాధ్యాయుడు డిప్యూటేషన్‌పై వెళ్లడం, గ్రేడ్-1 హిందీ ఉపాధ్యాయ పోస్టు ఖాళీగా ఉండడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. రెండు మీడియంలో విద్యాబోధన జరుగుతుండగా, 11 సెక్షన్లకు ఒకేఆంగ్ల ఉపాధ్యాయుడు ఉండడంతో అవస్థలు తప్పడంలేదు.ఇక్కడ ఇబ్బందులు గుర్తించి డిప్యూటేషన్‌పై వెళ్లిన ఆ ఉపాధ్యాయుడ్ని వెనక్కు రప్పించేందుకు ఏర్పాట్లు చేయాలని, లేకుంటే ఆయన స్థానంలో మరొకర్ని నియమించేందుకు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. 26 ఏళ్ల కిందట ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ అయినా నాన్‌టీచింగ్ సిబ్బందిలేక బెల్ కొట్టడం నుంచి బిల్లు పెట్టడం వరకూ అన్నీ బాధ్యతలు హెచ్‌ఎం నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. అటెండర్, జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్ పోస్టులు నియమించాలని పలువురు కోరుతున్నారు.

అన్ని పార్టీల అంగీకారంతోనే విభజన

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి దున్న వాసుదేవ్



మాట్లాడుతున్న డాక్టర్ దున్నవాసుదేవ్

బైపల్లి(వజ్రపుకొత్తూరు):బీజేపీ, టీడీపీ, కమ్యూనిస్టు తదితర అన్ని పార్టీలతోపాటు కాంగ్రెస్ పార్టీ అంగీకారంతోనే రాష్ట్ర విభజన జరిగిందని, ఒక్క కాంగ్రెస్ పార్టీనే నిందించడం సరికాదని ఆ పార్టీ పలాస నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దున్నవాసుదేవ్ తెలిపారు. శుక్రవారం బైపల్లి, అక్కుపల్లిల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగాబైపల్లిలో విలేఖరులతో మాట్లాడుతూ మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో పార్టీ వజ్రపుకొత్తూరు, మందస మండలాధ్యక్షులు ఎం.శాంతమూర్తి, వీరాస్వామి, తామాడగణపతి, మురళీమోహనరావు పాల్గొన్నారు.

ఒత్తిడిని జయిస్తే విజయం సొంతం

ఐతం ఇంజినీరింగ్ కళాశాల డీన్ ప్రొఫెసర్ విష్ణుమూర్తి

కుంటికోట(హరిపురం):ఉద్యోగులు, విద్యార్థులు, యువకులు ఒత్తిడిని జయిస్తేనే విజయవంతం సొంతమవుతుందని ఐతం ఇంజినీరింగ్ కళాశాల డీన్ ప్రొఫెసర్ డి.విష్ణుమూర్తి తెలిపారు. మందస మండలంలోని కుంటికోటలోని యువజన ట్రైనింగ్ సెంటర్(వైటీసీ)లో అన్ని ప్రభుత్వ శాఖల్లోని జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు, సూపరింటెండెంట్లకు రెండురోజులు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు విధినిర్వహణలో ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఎలా ఎదుర్కోవాలో వివరించారు. ఒత్తిడిలేకుండా తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. న్యాయవాది అనిల్‌కుమార్ చట్టాల తీరుతెన్నులు, ఉపయోగాలు, నిర్భయచట్టం గురించి అవగాహన కల్పించారు. ఏదైనా న్యాయపరమైన సమస్య వస్తే తీసుకోవాల్సి చర్యలు గూర్తి వివరించారు. ఉద్యోగులపై పోలీసుల బాధ్యత, విధినిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను డీఎస్‌పీవో సీహెచ్ వివేకానంద వివరించారు.కార్యక్రమంలో హెచ్‌ఆర్‌డీ జిల్లా మేనేజర్ మోహనరావు, వైటీసీ మేనేజర్ రామినాయుడు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విష్ణుమూర్తి

ఆసుపత్రి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

అభివృద్ధి కమిటీ చైర్మన్ పుల్లా వాసు

హరిపురం:హరిపురం ఆసుపత్రి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు అభివృద్ధి కమిటీ చైర్మన్ పుల్లా వాసు తెలిపారు. మందస మండలంలోని హరిపురం సీహెచ్‌సీలో శుక్రవారం సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వాసు మాట్లాడుతూ ఆసుపత్రిలో మరుగుదొడ్లు, బెడ్ల మరమ్మతులు, పారిశుధ్య నిర్వహణ, పిచ్చిమొక్కలను తొలగించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఇన్వర్టర్, బ్యాటరీ, ఆపరేషన్ థియేటర్‌లో పరికరాలు కొనుగోలు, మందుల నిల్వకోసం పరికాల నిర్వహణ తదితర పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. కంటెన్‌జెన్సీ నిధులతో గ్రూప్-4 ఉద్యోగులను నియమించి రోగులకు సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు ఎస్.కృష్ణారావు, చిన్నంనాయుడు, రోజాకుమారి, హెడ్‌నర్స్ విజయకుమారి, అభివృద్ధి కమిటీ సభ్యులు బి.కృష్ణారావు, తిరుపతిరావు, రమణమ్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పుల్లా వాసు

రెవెన్యూ సేవలు వినియోగించుకోండి

తహసీల్దార్ శ్యామసుందరరావు

అంబుగాం(హరిపురం):ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రెవెన్యూ సదస్సులు వినియోగించుకోవాలని మందస తహసీల్దార్ శ్యామసుందరరావు కోరారు. మందస మండలంలోని కుంటికోట, కొత్త కమలాపురం, పాతకమలాపురం, బిడిమి, సువర్ణాపురంల్లో శుక్రవారం రెవెన్యూ సదస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించి పట్టాదారు పాస్‌పుస్తకాలను అందజేశారు. అడంగల్, 1బీలో ఏర్పడిన సమస్యలకు పరిష్కారమార్గాలను చూపించారు. కార్యక్రమంలో ఆర్‌ఐలు దువ్వాడ అమర్‌నాథ్, సునంద, సర్పంచ్‌లు దుంపల లింగరాజు, కొత్తపల్లి వాసు, ఉద్యానవన శాఖ అధికారులు ఉమాభరణి, శంకరరావు, ఏవో పోలారావు, ఉదయ్ పాల్గొన్నారు.



కుంటికోటలో పట్టాదారు పాస్‌పుస్తకం అందజేస్తున్న తహసీల్దార్ శ్యామసుందరరావు

తాడివాడలో...

తాడివాడ(వజ్రపుకొత్తూరు): రైతుసేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం ద్వారా పూర్తిస్థాయిలో సేవలందించేందుకు సిద్ధంగా ఉండడంతో వినియోగించుకోవాలని ఆర్‌ఐరామకృష్ణ తెలిపారు.శుక్రవారం చినవంక పంచాయతీ పరిధిలో గల తాడివాడలో జరిగిన రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో రైతులు అడంగల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో సర్వేయరు తిరుపతిరావు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ అభివృద్ధికి కృషి

సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్

హరిపురం:జిల్లాలో బాల్ బ్యాడ్మింటన్ అభివృద్ధికి నిరంతరం కృషిచేయనున్నట్లు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చాపర వేణుగోపాల్ తెలిపారు. శుక్రవారం డీఎస్‌డీవో శ్రీనివాసకుమార్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా వేణుగోపాల్ 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ జిల్లాలో మరిన్ని టోర్నీల నిర్వహణకు చర్యలు తీసుకోనున్నామని చెప్పారు. హరిపురం, పలాసల్లో పలువురు క్రీడాకారులు, శ్రీకాకుళంలో డీఎస్‌డీవో శ్రీనివాసకుమార్ వేణుగోపాల్‌కు అభినందించారు.



వేణుగోపాల్‌ను అభినందిస్తున్న డీఎస్‌డీవో

మహిళా సంఘానికి రుణ పంపిణీ

రాజమ్మకాలనీ(పలాస):స్థానిక మున్సిపల్‌కార్యాలయంలో అన్నపూర్ణ ఆశ్రమంవీధికి చెందిన సూర్యతేజ మహిళా సంఘానికి రూ.50వేల రుణాన్ని శుక్రవారం చైర్మన్ కోతపూర్ణచంద్రరావు అందజేశారు. మహిళలు తీసుకున్న రుణాలు సకాలంలో బ్యాంకులకు చెల్లించి మరొకరికి రుణం వచ్చేవిధంగా సహకరించాలని కోరారు. ఆయన వెంట బల్లయ్య, శ్రీను, లక్ష్మణ్, స్వప్న పాల్గొన్నారు.



రుణపత్రం అందజేస్తున్న పూర్ణచంద్రరావు

ఆంధ్రజ్యోతి 5 పలాస

శనివారం 19 ఆగస్టు 2017

। పలాస । పలాస రూరల్ । కాశీబుగ్గ



మాట్లాడుతున్న నాగరాజు

'ఉపాధి'లో పశుగ్రాసం పెంపకం

పశుసంవర్ధకశాఖ ఏడీ నాగరాజు

ఉల్లాసపేట(పలాస):ఉపాధిహామీ పథకం ద్వారా పశుగ్రాస పెంపకానికి చర్యలు తీసుకుంటున్నామని పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకుడు కె.నాగరాజు తెలిపారు. పలాసలోని ఉల్లాసపేట పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో పలాస, వజ్రపుకొత్తూరు మండలాల పశువైద్యాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఊరురా ప్రచారం చేయాలని కోరారు. సెప్టెంబర్‌లో నిర్వహించాల్సిన గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమంపై అధికారులతో చర్చించారు. సమావేశంలో పశువైద్యశాఖాధికారులు పి.చంద్రశేఖర్, బి.రవి, డి.శ్రీకాంత్, కె.రవి, పి.పద్మావతితో పాటు సహాయక సిబ్బంది ఢిల్లేశ్వరరావు, రమణ, ధర్మేంద్ర, కళ్యాణ్ పాల్గొన్నారు

'స్వచ్ఛభారత్'పై అవగాహన



స్వచ్ఛభారత్‌పై ప్రయాణికులకు వివరిస్తున్న విష్ణుప్రసాద్

రైల్వేకాలనీ(పలాస):స్వచ్ఛభారత్ లక్ష్యాలపై ప్రయాణికులకు ప్రజారోగ్యఅధికారి విష్ణుప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. రైల్వేస్టేషన్ పరిశుభ్రంగా ఉంచాలని, ఫ్లాట్‌ఫారంపై చెత్త పారబోయకుండా తొట్టెల్లో వేయాలని, ప్రయాణికులకు కూడా ఈ విషయాన్ని చెప్పి శుభ్రత పాటించాలని వివరించారు.

భక్తిశ్రద్ధలతో సామూహిక వ్రతాలు



కొత్తమ్మ ఆలయంలో సామూహిక వ్రతాలు చేస్తున్న మహిళలు

చిన్నబడాం(పలాస):స్థానిక చిన్నబడాం కొత్తమ్మతల్లి ఆలయం వద్ద సాయిశిరీష హైస్కూల్ డైరెక్టర్ కవిటి భారతి ఆధ్వర్యంలో శుక్రవారం మహిళలు సామూహిక కుంకుమ పూజలు, వ్రతాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కోత అరుణకుమారి, విజయలక్ష్మి, కె.మధు, బి.మీనమ్మ, ప్రభావతి, బతకల పులిరాజు, శ్రీను పాల్గొన్నారు.

సినిమాలు

పలాస- కాశీబుగ్గ

హరిశంకర్--ఆనందో బ్రహ్మ

రవిశంకర్--ఫిదా

భాస్కరరామ-

జయజానకి నాయక

శ్రీవెంకటేశ్వర-

నేనే రాజు నేనే మంత్రి

అన్నపూర్ణ-లై

మందస

మహేంద్ర-జయజనాకినాయక

అర్హులందరికీ ఎన్‌టీఆర్ గృహాలు

ఎమ్మెల్యే శివాజీ

పలాస: నియోజకవర్గంలో అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ ఎన్‌టీఆర్ గృహకల్ప కింద గృహాలు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే గౌతు శివాజీ తెలిపారు. శుక్రవారం పలాస టీడీపీ కార్యాలయంలో హౌసింగ్ శాఖాధికారులతో సమీక్షించారు.పలాస నియోజకవర్గంలో ఇప్పటివరకూ ఎన్ని ఇళ్లు నిర్మించారు, బిల్లుల చెల్లింపుపై శివాజీ అధికారులను ప్రశ్నించారు. 2014తర్వాత నియోజకవర్గంలో మంజూరైన ఇళ్లలో 89 ఇళ్లకు ఐడీ నెంబర్లు లేవని అధికారులు వివరించారు. సూదికొండ వద్ద ఉన్న ముస్లిం కాలనీలో గతంలో ఇళ్ల పట్టాలు అందించామని, కొంతమంది మాత్రమే ఇళ్లు నిర్మించగా, మరికొన్ని ఇళ్లు వివిధ దశల్లో ఉండడంతో పురపాలక సంఘ, గృహనిర్మాణ అధికారులు పరిశీలించి వాస్తవ నివేదిక ఇవ్వాలని శివాజీ కోరారు.

ఆన్‌లైన్‌లో హౌస్ ఫర్ ఆల్ వివరాలు

మున్సిపాల్టీలో హౌస్ ఫర్ ఆల్ కింద దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపరచామని కమిషనర్ పి.జగన్మోహనరావు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. మందస మండలంలోని టి.గంగువాడలో ఇళ్ల సమస్యలు ఉన్నాయని ఆ మండల టీడీపీ అధ్యక్షుడు దాసరితాతారావు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ఈ సమస్యను పరిష్కరించేందుకు అధికారులు చర్యలుతీసుకోవాలని ఆదేశించారు. వజ్రపుకొత్తూరు మండలంలో మత్స్యకారులకు కేటాయించిన ఇళ్ల స్థలాల్లో నీటి సదుపాయం ఉందో లేదో పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసేందుకు చిత్తశుద్ధితో ఉందని, అధికారులు లక్ష్యాలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు. నియోజకవర్గంల్లో మంజూరైన ఇళ్లలో ఇప్పటివరకూ 1161 ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్నాయని అధికారులు తెలిపారు. హుద్‌హుద్ ఇళ్లు పలాసలో వజ్రపుకొత్తూరులో 192 చొప్పున మంజూరు కాగా, పలాసలో నిర్మాణం తుదిదశకు చేరుకున్నట్లు అధికారులు వివరించారు. సమావేశంలో హౌసింగ్ ఈఈ కె.రవికుమార్, డీఈ శేషగిరిరావు, ఏఈ ఎన్.రఘు, చంద్రమూర్తి, జి.రామ్మోహనరావు, టీపీఎస్ సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పీరుకట్ల విఠల్, వజ్రపుకొత్తూరు ఎంపీపీ జి.వసంతస్వామి, సీహెచ్‌సీ చైర్మన్ గాలి కృష్ణారావు, టీడీపీ పట్టణాధ్యక్షుడు లొడగల కామేశ్వరరావుయాదవ్, వైస్‌చైర్మన్ గురిటి సూర్యనారాయణ, కొవ్వూరు సురేష్‌కుమార్,సవర రాంబాబు, చంద్రశేఖర్‌త్యాడి పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే శివాజీ

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

పలాస: టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే గౌతు శివాజీ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం 60రోజులు పాటు నిర్వహించడానికి నిర్ణయించామని తెలిపారు. ఆఫ్‌షోర్ రిజర్వాయర్ పూర్తిచేసేందుకు అన్నిరకాల అనుమతులు లభించాయని, త్వరలో ఆమోదం లభిస్తుందని చెప్పారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారి పీరుకట్ల విఠల్‌రావు, టీడీపీ పట్టణాధ్యక్షుడు లొడగల కామేశ్వరరావుయాదవ్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు దువ్వాడ కృష్ణమూర్తినాయుడు, బోసుబాబు, మందస మండల టీడీపీ అధ్యక్షుడు దాసరి తాతారావు, వజ్రపుకొత్తూరు ఎంపీపీ వసంతస్వామి, వైస్‌చైర్మన్ గురిటి సూర్యనారాయణ, సీహెచ్‌సీ చైర్మన్ గాలి కృష్ణారావు, పీహెచ్‌సీ చైర్మన్ తమ్మినాన గంగారామ్, నాయకులు దట్టి లింగరాజు, గోవింద పాపారావు పాల్గొన్నారు.

కొండవూరులో 'రైతు సేవలో రెవెన్యూ శాఖ'

పూండి: రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆర్ఐ రామకృష్ణ తెలిపారు.శుక్రవారం కొండవూరు, సీతాపురం, పెద్దబొడ్డపాడు గ్రామాల్లో రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం నిర్వహించారు. రైతులు భూముల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచుకోవాలని, అమ్మకాలు, కొనుగోలుకు అడంగల్ కోసం వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. కా ర్యక్రమంలో వీఆర్‌వోలు లక్ష్మణ, ఇందిరాప్రియదర్శిని పాల్గొన్నారు.

యువజనోత్సవాలకు దరఖాస్తుల ఆహ్వానం

వజ్రపుకొత్తూరు: టెక్కలి డివిజన్ స్థాయిలో ఈనెల 29న టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహించే యువజనోత్సవాలకు ఆసక్తి గల కళాకారుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీవో తిరుమల రావతెలిపారు. ఈ పోటీలకు 15 నుంచి 29 సంవత్సరాల వయస్సుగల యువత అర్హులని, డివిజన్ స్థాయిలో ఎంపికైన కళాకారులను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. పోటీల్లో జానపద నృత్యాలు, గీతాలు, వన్‌యాక్షన్‌ప్లే, వక్తృత్వపోటీలు, సంప్రదాయగాత్రం, నృత్యం, సంప్రదాయ వాయిద్యాలు, హార్మోనియం, గిటార్‌లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలకు 08942-240601 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

మత్స్యకారుడి గల్లంతుపై విచారణ

గుణుపల్లి(వజ్రపుకొత్తూరు): సముద్రంలో చేపలవేటకు వెళ్లి అలల తాకిడికి గత ఏడాది అక్టోబర్ 19న గల్లంతైన గుణుపల్లికి చెందిన పిన్నాసి పాపారావు ఆచూకీపై ఆర్డీవో వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం మత్స్యకారుడి స్వగృహం వద్ద విచారణ నిర్వహించారు. ఇప్పటివరకు పాపారావు ఆచూకీ తెలియకపోవడంతో మృతి చెంది ఉంటాడని, అయితే మృతదేహం కూడా లభ్యం కాలేదని సర్పంచ్ జోగి తరుణీబాయి, ఎంపీటీసీ సభ్యురాలు చొక్కర దేవకమ్మ తెలిపారు.పాపారావు కుటుంబానికి ప్రభుత్వపరంగా ఆర్థికసాయం అందాలంటే తప్పనిసరిగా మరణ ధ్రువపత్రం అవసరం. అయితే ఇప్పటివరకూ మృతదేహం లభ్యం కాకపోవడంతో ఆర్డీవో, డీఎస్పీ, మత్స్యకార ఎఫ్‌డీవోలను త్రిసభ్యకమిటీగా నియమించిన విషయం విదితమే. ఈ మేరకు శుక్రవారం ఆర్డీవో వెంకటేశ్వరరావు మత్స్యకార ఏడీ శ్రీనివాసరావు, వజ్రపుకొత్తూరు ఎస్ఐ సీహెచ్.ప్రసాద్ విచారణ జరిపారు.ఈ సందర్భంగా పాపారావు గల్లంతుకావడంతో గ్రామస్థులతో మాట్లాడారు. పాపారావు భార్య దేవకి నుంచి వాంగ్మూలం తీసుకున్నారు. త్రిసభ్య కమిటీ నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు అందించనున్నామని ఆర్డీవో తెలిపారు. దీనిపై కలెక్టర్ నిర్ణయం తీసుకున్న తర్వాతే పాపారావు కుటుంబానికి ప్రభుత్వపరంగా సహాయం అందుతుందని ఆర్డీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ సొసైటీ అధ్యక్షుడు తిర్రి లక్ష్మీనారాయణ, డీలరు చొక్కర మోహనరావు, పిన్నాసి కృష్ణారావు పాల్గొన్నారు.



గుణుపల్లిలో విచారణ చేస్తున్న ఆర్డీవో వెంకటేశ్వరరావు తదితరులు

స్కూల్ బస్సులో పొగలు

పలాస: కాశీబుగ్గ నారాయణ స్కూల్‌కు చెందిన బస్సులో సాంకేతిక లోపం వల్ల పొగలు రావడంతో డ్రైవర్ అప్రమత్తం కావడంతో ప్రమాదం తప్పింది. ఎంపీడీవో కార్యాలయం రోడ్డులో కళాశాలకు చెందిన బస్సులు నిలుపుదల చేస్తారు. సాయంత్రం ఐదుగంటల సమయంలో విద్యార్థులు గ్రామాలకు చేరేందుకు బస్సు ఎక్కడంతో ఇంజన్ స్టార్ట్ చేసిన వెంటనే పొగలు వచ్చాయి. వెంటనే ఈ విషయం గుర్తించిన డ్రైవర్ అప్రమత్తమై విద్యార్థులను కిందకు దించారు. వారందరినీ వేరే వాహనంపై తరలించారు. అనంతరం ఇంజన్‌ను సరిచేశారు. డ్రైవర్ అప్రమత్తం కాకపోయి ఉంటే పెద్ద ప్రమాదం జరిగి ఉండేదని ప్రత్యక్షసాక్షులు అభిప్రాయపడ్డారు.

రేపు సర్దార్ లైబ్రరీ ప్రారంభం

పలాస: మున్సిపాల్టీలోని ఎనిమిదో వార్డు పరిధిలో గల చిన్నబ్రాహ్మణవీధిలో ఆదివారం ఉదయం 10గంటలకు సర్దార్ లైబ్రరీని ఎమ్మెల్యే శివాజీ ప్రారంభిస్తారని టీడీపీ నాయకులు చంద్రశేఖర్‌త్యాడి శుక్రవారం తెలిపారు.హాజరయ్యే ప్రతి ఒక్కరూ ఒక పుస్తకంఅందించి గ్రంథాలయ అభివృద్ధికి కృషిచేయాలని కోరారు.

ఎమ్మెల్యే టూర్

పలాస:పలాస ఎమ్మెల్యే గౌతు శివాజీ శనివారం 9.30గంటలకు పలాస, 10.30 గంటలకు ఎన్ఆర్ఈజీఏ కార్యాలయంలో అధికారులతో సమీక్షిస్తారు. మధ్యాహ్నం రెండు గంటలకు నువ్వలరేవులో, మూడు గంటలకు మందస ఎంపీడీవో కార్యాలయంలో వివిధ పనుల్లో పాల్గొంటారు.

ఒడిశా

కొనసాగుతున్న పెన్‌డౌన్ సమ్మె

పర్లాకిమిడి:గజపతి జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం కలెక్టరేట్ ఎదుట నిర్వహిస్తున్న పెన్‌డౌన్ సమ్మె శుక్రవారం మూడోరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జుదిష్టర్ రణసింగ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏడో వేతన కమిషన్ అమలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆరోపించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్‌చేశారు.ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించే వరకూ ఆందోళన చేస్తామని, మరో రెండురోజులపాటు వేచి చూస్తామని, అప్పటికే అమలు కాకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా మినిస్టీరియల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఫోటోగ్రాఫర్ ఆత్మహత్య

పర్లాకిమిడి: పర్లాకిమిడిలోని జంగంవీధికి చెందిన ఫోటోగ్రాఫర్ శేఖర్ శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆర్థిక వ్యవహారాలే ఈ ఆత్మహత్యకు కారణమని తెలుస్తోంది. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం అనంతరం బంధువులకు అప్పగించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

22న సంతాన సాఫల్య పరీక్షలు

పర్లాకిమిడి: పర్లాకిమిడి డాక్టర్ రవినర్సింగ్ హోంలో ఈనెల 22న సంతానం లేని దంపతులకు సంతాన సాఫల్యం కోసం ఉచితంగా పరీక్షలు నిర్వహించనున్నట్లు డాక్టర్ ఆర్‌ఆర్.రవి తెలిపారు. భువనేశ్వర్‌కు చెందిన సంతాన్ సాఫల్యకేంద్రం సౌజన్యంతో నిర్వహించే కార్యక్రమంలో ప్రముఖ వైద్యురాలు దీపికా పాడి పాల్గొంటారని పేర్కొన్నారు. సంతానలేమితో ఉండేవారు వారి పేర్లను పర్లాకిమిడిలోని రాజకోట పక్కన గల ఆర్‌ఆర్ రవినర్సింగ్‌హోం లేదా, 06815222819 ఫోన్ నెంబరుకు తెలియజేసి నమోదుచేసుకోవాలని కోరారు. గజపతిజిల్లాతో పాటు ఆంధ్రా ప్రాంతానికి చెందిన పాతపట్నం, మెళియాపుట్టి, హిరమండలం వాసులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎమ్మార్పీకే మద్యం విక్రయించండి

పర్లాకిమిడి: గజపతి జిల్లామద్యం దుకాణాల్లో మద్యాన్ని ఎమ్మార్పీకే విక్రయించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గద్దె వెంకటరమణరెడ్డి కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధిక ధరకు అమ్ముతున్నా అధికారులు చర్యలు తీసుకోవడంలేదని ఆరోపించారు. ఈ విషయంపై కలెక్టర్‌కు వినతిపత్రం అందించినట్లు తెలిపారు. జిల్లా యంత్రాంగం ఎమ్మార్పీపై చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ఎడతెరపి లేని వర్షం

పర్లాకిమిడి:జిల్లాలో శుక్రవారం ఎడతెరపి లేకుండా వర్షం కురిసింది. గురువారం అర్ధరాత్రి నుంచి కురుస్తున్న వర్షాలకు పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఒకటో తేదీ నుంచి ఇప్పటి వరకూ 234.మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, కాశీనగర్ సమితిలో అత్యధిక శాతం వర్షం కురిసింది.

నేతాజీకి నివాళి

పర్లాకిమిడి:గజపతి జిల్లా గుసాని సమితి కొరసండ పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్థంతి పాతపట్నానికి చెందిన రామరాజు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టు నిర్వాహకులు రామరాజు మాట్లాడుతూ నేటియువత సుభాష్‌బోస్ ధీరత్వాన్ని అనుసరించాలన్నారు. నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమాన్ని హెచ్‌ఎం ఎస్‌ఏ.మంగమ్మ పాల్గొన్నారు.

పిడుగులతో భయం..భయం

ఐదు నెలల్లో 280 మంది మృతి



పర్లాకిమిడి:రాష్ట్రంలో ఈ ఏడాది పిడుగులు భయాందోళనకు గురిచేస్తున్నాయి. పలు జిల్లాల్లో వాతావరణ శాఖ ముందుగానే పిడుగులపై హెచ్చరికలు జారీ చేస్తున్న విషయం విదితమే. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకూ పిడుగుపడి మృతి చెందిన వారి వివరాలు రాష్ట్ర ప్రత్యేక రిలీఫ్ కమిషన్ కార్యాలయం తాజాగా నివేదిక తయారుచేసింది. ఈ మేరకు ఐదు నెలల్లో 280మంది పిడుగుపాటుకు గురై మరణించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. మృతి చెం దిన వారిలో 27 మంది 14ఏళ్లలోపు చిన్నారులు ఉన్నారు. 157 మంది 15-40 ఏళ్లలోపు 72మంది 46-60ఏళ్లలోపు వారు ఉండగా, 61ఏళ్ల పైబడిన వారు 24మంది ఈ పిడుగుపాటుకు దుర్మరణంపాలయ్యారు. మృతిచెందిన వారిలో 70శాతం యువకులే కావడం విశేషం. రాష్ట్రంలో 30 జిల్లాల్లో ఉం డగా 27 జిల్లాల్లో పిడుగుపాటు అధికంగా సంభవించినట్లు భువనేశ్వర్ వాతావరణశాఖ సంచాలకుడు శరత్‌చంద్ర 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో జాగ్రత్తలు పాటిస్తే మరణాలు తగ్గించవచ్చని చెప్పారు.

వర్తకుల సంఘ అధ్యక్షుడి దుర్మరణం

రాయగడలో స్వచ్ఛందంగా దుకాణాల మూత



ఆసుపత్రిలో మాధవరావు మృతదేహం

రాయగడ: ప్రముఖవ్యాపారి, రాయగడ వర్తకుల సంఘ అధ్యక్షుడు కొత్తకోట మాధవరావు కుముందాన్ శుక్రవారం లారీ ఢీ కొన్న ఘటనలో దుర్మరణం పాలయ్యాడు. పోలీసుల కథనం మేరకు... ఎప్పటిలా వ్యాపారం నిమిత్తం మాధవరావు రైసు మిల్లుకు స్కూటీపై వెళ్తుండగా మిల్లు సమీపంలో లారీ ఢీకొంది. దీంతో తలకు తీవ్ర గాయం కావడంతో మాధవరావును హుటాహుటిన జిల్లా కేంద్రాసుపత్రికి తరలించగా అక్కడ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న రాయగడలోని వ్యాపారులంతా స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి బంద్‌పాటించి సంతాపం తెలిపారు. రాయగడ లారీ యజమానుల సంఘం నాయకులు సరుకుల రవాణా ఎగుమతులు, దిగుమతులు నిలిపివేశారు.మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం బంధువులకు అప్పగించారు.వ్యాపారుల సంఘం కార్యదర్శి శిల్లా జగన్నాథం తదితరులు సంతాపం తెలిపారు. స్నేహశీలి, మృదుభాషి, వ్యాపారమెలకువలు తెలియజేసి, పదిమంది పురోభివృద్ధికి తోడ్పడిన మాధవరావుతో విషాదంనెలకొంది.

రాయగడలో డీఎస్‌వో ఆకస్మిక పర్యటన

రైలు పట్టాలు, ట్రాక్ పరిశీలన



జాయింట్లను పరిశీలిస్తున్న మహరాణా, రైల్వే అధికారులు

రాయగడ: రాయగడలో తూర్పు కోస్తా రైల్వేభద్రతాధికారి(డీఎస్‌వో) ఎ.మహరాణా ఆకస్మికంగా పర్యటించారు. రెండురోజుల కిందట ఇక్కడ గూడ్స్ రైలు పట్టాలు తప్పి ఐదు బోగీలు పాక్షికంగా దెబ్బతిన్న నేపథ్యంలో ఆయన పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఆయన రైల్వేస్టేషన్‌కు ఇరువైపులా అవుటర్‌యార్డు ప్రాంతాల్లో రైలుపట్టాలు, ట్రాక్‌పరిశీలించారు.ఈమార్గంలో గూడ్స్ రైలు పట్టాలు తప్పడంతో రైల్వేశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ఈ సందర్భంగా రైలుపట్టాల క్రాష్‌ఓవర్‌లైన్లు, గూడ్స్ జాయింట్లను పరిశీలించినట్లు అధికారులు తెలిపారు.గతంలో కూడా అవుటర్‌లో పలుసార్లు గూడ్స్‌రైళ్ల పట్టాలు తప్పిన విషయం తెలిసిందే.క్రాష్‌ఓవర్‌పాయింట్లు, గ్లూజాయింట్లు సక్రమంగా లేక ప్రమాదాలు జరుగుతున్నట్లు రైల్వే వర్గాలు భావిస్తున్నాయి.

ప్రైవేటు ఇంటర్ పరీక్షకు ఫీజు చెల్లించండి

శ్రీకాకుళం సిటీ:మార్చిలో జరగనున్న ప్రథమ, ద్వితీయ ఇంటర్ పరీక్షలను ప్రైవేటుగా రాయదలచిన విద్యార్థులకు హాజరు మినహాయింపుకోసం రూ. వెయ్యి, దరఖాస్తు రూ.10 చెల్లించి పరీక్షలు రాసేందుకు అర్హత పొందాలని ఇంటర్ విద్యామండలి శ్రీకాకుళం ప్రాంతీయ పర్యవేక్షణాధికారి బి.వరప్రసాదరావు శుక్రవారం తెలిపారు. ఈ మొత్తాన్ని డీడీని ది సెక్రటరీ, బోర్డ్‌ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, ఏపీ విజయవాడ, ఆంధ్రాబ్యాంక్ విజయవాడ, కృష్ణాజిల్లా పేరిట ఈనెల 31లోగా చెల్లించాలని పేర్కొన్నారు. సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లు జతపరిచి నేరుగా విజయవాడలోని నాగార్జునకాలనీలో గల ఇంటర్ బోర్డు కార్యదర్శి కార్యాలయానికి అందజేయాలని తెలిపారు. అపరాధ రుసుం రూ.200తో సెప్టెంబర్ 11 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన దరఖాస్తును ఇంటర్ బోర్డు వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. బీఐఈఏపీ.జీవోవి.ఐన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. కాగా నాలుగో విడత ఇంటర్ అడ్మిషన్ల ప్రక్రియను ఈ నెల 17 నుంచి ప్రారంభించామని, 31 వరకు జరుగుతాయని పేర్కొన్నారు.

22న గురుకులంలో మిగుల సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష

గార : జిల్లాలోని టెక్కలి, అంపోలు(గార), బీసీ గురుకుల పాఠశాలల్లో మిగుల సీట్లు భర్తీ కోసం ఈనెల 22న ప్రవేశపరీక్ష నిర్వహించనున్నట్లు గార బీసీ గురుకుల పాఠశాల ప్రధానాచార్యుడు, కన్వీనర్ యూ.గణపతి తెలిపారు. మహాత్మాజ్యోతిభాపూలే ఏపీ బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల టెక్కలి(బాలికలు)లో ఆంగ్లమాధ్యమంలో 6, 7, 9 తరగతుల్లో ఎనిమిది మిగుల సీట్లు భర్తీకి, అంపోలు(గార) బాలుర గురుకుల పాఠశాలలో ఆంగ్లమాధ్యమంలో 6, 8 తరగతిల్లో మూడు మిగులు సీట్ల భర్తీకి, అంపోలు(గార) బాలుర గురుకులంలో ఐదో తరగతిలో తెలుగు మాధ్యమంలో పది సీట్ల భర్తీకి 2017-18 విద్యాసంవత్సరంలో ఆయా తరగతులు చదువుతున్న విద్యార్థులు స్టడీ సర్టిఫికెట్లతో ఈనెల 22న గార బీసీ గురుకులంలో నిర్వహించనున్న ప్రవేశపరీక్షకు హాజరు కావాలని పేర్కొన్నారు.

అన్ని ఇళ్లకూ జియోట్యాగింగ్ చేయండి: డీపీవో

శ్రీకాకుళం,ఆంధ్రజ్యోతి: జిల్లాలో అన్ని ఇళ్లకు జియోట్యాగింగ్ చేయాలని డీపీవో కోటేశ్వరరావు ఆదేశించారు. స్థానిక డీపీవో కార్యాలయంలో అన్ని మండలాల ఈవోఆర్డీలు, పంచాయతీ కార్యదర్శులతో శుక్రవారం సమీక్షించారు. ఎంతమంది సొంతి ళ్ల కలిగి ఉన్నారో స్పష్టతకావాలని తెలిపారు.ఈ నివేదిక ఆధారంగానే ఇళ్ల లబ్ధిదారులకు భవిష్యత్‌లో ప్రభుత్వ పథకాలకేటాయించనున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలకు ఇక పంచాయతీ నిధుల నుంచే వంట పాత్రలు, ఇతర అవసరాలను సమకూర్చాలని ఆదేశించారు.



మాట్లాడుతున్న కోటేశ్వరరావు

గ్రంథాలయాల పన్ను బకాయిలను సకాలంలో వసూలుచేయాలని, వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులునిర్వహించాలని స్పష్టంచేశారు. సమావేశంలో డీఎల్‌పీవో రామప్రసాద్ పాల్గొన్నారు.

ఎస్‌పీసీఆర్ కమిషన్ సభ్యుడిగా ప్రసాద్

శ్రీకాకుళం,ఆంధ్రజ్యోతి:రాష్ట్ర బాలల హక్కుల రక్షణ కమిషన్(ఎస్‌పీసీఆర్) సభ్యుడిగా జిల్లాకు చెందిన పీవీవీ ప్రసాద్‌ను రాష్ట్రప్రభుత్వం నియమించింది. ఈమేరకు ప్రభుత్వం జీవో 12ను జారీచేసింది. బాలల హక్కుల రక్షణకు సంబంధించి తాజాగా కమిషన్‌ను ఏర్పా టుచేయడమే కాకుండా చైర్‌పర్సన్‌ను, ఆరుగురు కమిషన్ సభ్యులను ప్రభుత్వం నియమించింది.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు

శ్రీకాకుళం సిటీ:పాఠశాలల్లో పనిచేస్తున్న 20 సంవత్సరాలు సర్వీస్ పూర్తిచేసుకొని ఆసక్తి ఉన్న ఉపాధ్యాయులు సెప్టెంబర్ ఐదో తేదీన గురుపూజోత్సవం పురస్కరించుకొని జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలని డీఈవో ఆబోతుల ప్రభాకరరావు శుక్రవారం తెలిపారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు సంబంధిత మండల విద్యాశాఖాధికారి ద్వారా, ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఉపవిద్యాశాఖాధికారి ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. సంబంధిత ప్రతిపాదనలు 20పేజీలు మించకుండా ఉండాలని తెలిపారు. ఈ నెల 25వతేదీలోగా దరఖాస్తులను సమర్పించాలని కోరారు. దరఖాస్తులకోసం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలోగానీ, వెబ్‌సైట్ హెచ్‌టీటీపీఎస్://సైట్స్.గూగుల్.కామ్/సైట్స్/డీఈవోఎస్‌కెఎల్‌ఓఆర్‌జీ/ ద్వారాగానీ పొందవచ్చునని తెలిపారు.

రూ.50కే వినాయకచవితి ప్రసాదం

శ్రీకాకుళం సిటీ: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం చోడవరం స్వయంభు శ్రీ విఘ్నేశ్వరస్వామి ఆలయంలో వినాయక చవితి పురస్కరించుకొని పూజలు, ప్రసాదం కోసం దగ్గరలో గల తపాలా శాఖ కార్యాలయంలో రూ. 50 చెల్లించాలని శ్రీకాకుళం పోస్టల్ సూపరింటెండెంట్ డబ్ల్యూ నాగాదిత్య కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ హోమం ఈనెల 25 నుంచి సెప్టెంబర్ రెండో తేదీ వరకు జరుగుతుందని పేర్కొన్నారు. టిక్కెట్ తీసుకున్న వారిపేరుతో గోత్రాలతో హోమం, ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు.

నిరీక్షణ

● విడుదల కాని డైట్‌సెట్ ఫలితాలు ● రెండు నెలలుగా విద్యార్థుల ఎదురుచూపు ● డిగ్రీలో చేరని వైనం ● ఒక ఏడాది నష్టపోయే ప్రమాదం ● ప్రభుత్వం స్పందించాలని వేడుకోలు

(శ్రీకాకుళం సిటీ)

డీఈడీ (డైట్‌సెట్) ప్రవేశ పరీక్ష నిర్వహించి రెండు నెలలు పూర్తయినా ఇంకా ఫలితాలు విడుదల కాలేదు. ఎప్పుడు ప్రకటిస్తారో కూడా తెలియదు. దీంతో ఈ పరీక్ష రాసిన అభ్యర్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. డీఈడీ కోర్సులో ప్రవేశం పొందుదామనే ఆశతో డిగ్రీలో చేరకుండా 2 నెలలుగా ఫలితాల కోసం నిరీక్షిస్తోన్నారు. నేటికి విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలవుతోంది. అయినా ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటనా రాలేదు. జిల్లాలో వమరవల్లిలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఉపాధ్యాయ శిక్షణా కేంద్రం(డైట్)తో పాటు మరో తొమ్మిది ప్రైవేటు కళాశాలల్లో మొత్తం 700 డీఈడీ సీట్లు ఉన్నాయి. వీటిని డైట్‌సెట్ ర్యాంకుల ఆధారంగా కౌన్సెలింగ్ నిర్వహించి భర్తీ చేయాల్సి ఉంటుంది.



అయోమయంలో విద్యార్థులు

ఈ ఏడాది జూన్ 6 నుంచి 9వ తేదీ వరకు డైట్‌సెట్ ప్రవేశ పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహించారు. శ్రీకాకుళం సమీపంలోని శివానీ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన ఈ పరీక్షలకు జిల్లా నలుమూలల నుంచి 702 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఆన్‌లైన్ పరీక్ష కావడంతో మూల్యాంకనం సత్వరమే పూర్తి చేసి జూన్ నెలాఖరుకు ఫలితాలు రావాల్సి ఉంది. కాని నేటికీ ప్రకటించలేదు. జూలై ముగిసి ఆగస్టులో సగం రోజులు గడిచిపోయినా ఫలితాలు వెలువడలేదు. ఆ సీట్లపై ఆశలు పెట్టుకున్న వారు డిగ్రీలో చేరకుండా అయోమయంలో ఉండిపోయారు. డైట్‌సెట్‌లో సీటు రాని పక్షంలో ఒక ఏడాది విద్యాసంవత్సరం నష్టపోయే పరిస్థితి ఉంది. ప్రభుత్వం స్పందించి తక్షణమే ఫలితాలు ప్రకటించాలని అభ్యర్థులు వేడుకుంటున్నారు. మరొపక్క డిగ్రీలో చేరుదామంటే ప్రభుత్వ కళాశాలల్లో సీట్లు అయిపోయాయి. వేల రూపాయల ఫీజు చెల్లించి ప్రైవేట్ కళాశాలల్లో చేరేందుకు అభ్యర్థులు వెనుకడుగు వేస్తోన్నారు. ఒకవేళ డీఈడీ సీటు వస్తే కట్టిన ఫీజు తిరిగి ఇస్తారో లేదో తెలియని అయోమయ పరిస్థితిలో వారు ఉన్నారు. ఈ సమస్య వేలాది మంది విద్యార్థులతో ముడిపడి ఉంది. ప్రభుత్వం సత్వరమే స్పందించాలని అభ్యర్థులు కోరుతున్నారు.

ఫలితాలు ప్రకటించాలి

టీచర్ ట్రైనింగ్ కోర్సు పక్కాగా నిర్వహించేందుకు ఇంటర్, పదో తరగతి మాదిరిగా ప్రత్యేకంగా బోర్డు ఏర్పాటుచేసి నియామకాలు చేపట్టాలి. డైట్‌సెట్‌ను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. అకడమిక్ టైం టేబుల్ సరిగా అమలుకావడం లేదు.ప్రాథమిక పాఠశాలలకు ఉపాధ్యాయులను అందించే ఈ కోర్సుకు ప్రాధాన్యత ఇవ్వాలి. వెంటనే ఫలితాలు ప్రకటించి ఆ పై కౌన్సెలింగ్ నిర్వహించాలి.

- సన్నశెట్టి రాజశేఖర్,
ఏపీటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు

22న క్యాంపస్ ఇంటర్వ్యూలు

కుశాలపురం(ఎచ్చెర్ల): కుశాలపురం పంచాయతీలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 22న క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ టీవీ రాజశేఖర్ తెలిపారు. ఫైజర్ ఇండియా, మల్టీనేషనల్ కంపెనీ ఆధ్వర్యంలో ఈ ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. 2016-17 సంవత్సరాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులని చెప్పారు. డీఈఈఈ, డీఈసీఈ, డీఎంఈ, డీసీహెచ్ఈ, డీ ఫార్మసీ కోర్సుల్లో ఉత్తీర్ణులైనవారు ఈ నెల 21లోగా ట్రెనింగ్ అండ్ ప్లేస్‌మెంటు అధికారి డిమురళీ కృష్ణకు దరఖాస్తులు అందజేయాలన్నారు. 60 శాతం మార్కులు పొందిన వారు మాత్రమే అర్హులని తెలిపారు.

22, 23 తేదీల్లో

బీ ఫార్మసీ తుది విడత కౌన్సెలింగ్

ఎంసెట్ బైపీసీ స్ట్రీమ్‌లో బీ పార్మసీలో చేరేందుకు తుది విడత కౌన్సెలింగ్ ఈ నెల 22, 23 తేదీల్లో నిర్వహించనున్నట్టు కౌన్సెలింగ్ కోఆర్డినేటర్ టీవీ రాజశేఖర్ తెలిపారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల హెల్ప్ లైన్ సెంటర్‌లో కౌన్సెలింగ్ ఉంటుంద న్నారు. ఇప్పటికే హాజరైన అభ్యర్థులు ఈ కౌన్సెలింగ్‌కు రావద్దని సూచించారు.

7న ప్రపంచ పర్యాటక దినోత్సవ పోటీలు



పోస్టర్ ఆవిష్కరణలో వర్సిటీ అధికారులు

ఎచ్చెర్ల: డిగ్రీ, పీజీ స్థాయి విద్యార్థులకు సెప్టెంబరు 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా వివిధ పోటీలు నిర్వహించనున్నట్టు బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ జి.నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, చిత్రలేఖనం, క్విజ్, వ్యాసరచన, తదితర పోటీలను విద్యార్థులకు నిర్వహించనున్నామని, ఈ నెల 30లోగా దరఖాస్తులు సమర్పించాలని కోరారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలను రీజియన్‌గా గుర్తించామన్నారు. సెప్టెంబరు 7న శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ పోటీలను నిర్వహించనున్నారు. జిల్లాలోని అన్ని డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ కళాశాలలకు బ్రోచర్లను పంపిస్తున్నట్టు పోటీలకు జిల్లా కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్న డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ టి.కామరాజు తెలిపారు. వెబ్‌సైట్‌లో దరఖాస్తు నమూనా లభ్యమవుతుందన్నారు. విజేతలకు వచ్చే నెల 27న అమరావతిలో సీఎం చంద్రబాబు బహుమతులను అందజేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.తులసీరావు, పాలకమండలి సభ్యులు బాబూరావు, జయరాం, రీజియన్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్.సాంబశివరావు పాల్గొన్నారు.

జిల్లాలో 42 శాతం వరినాట్లు

రాజాంరూరల్: వర్షాభావ పరిస్థితుల కారణంగా జిల్లాలో 42 శాతం మాత్రమే వరినాట్లు పడినట్టు వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జి.రామారావు తెలిపారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో రైతులకు జింకు పంపిణీ చేశారు. అనంతరం విలేఖరులతో మాట్లాడారు. జిల్లాలో 2 లక్షల హెక్టార్లలో వరినాట్లు వేసేందుకు లక్ష్యంగా నిర్ణయించామని, అయితే వర్షాలు అనుకూలించకపోవడంతో ఇంతవరకు 42 శాతం మాత్రమే నాట్లు పూర్తయినట్టు చెప్పారు. ఈ నెలాఖరుకు లక్ష్యం చేరుకునే అవకాశం ఉందన్నారు. ఇచ్ఛాపురం, కోటబొమ్మాళి, టెక్కలి, నందిగాం మండలాల్లో పంట నష్టం కింద రెండో విడత రూ. 13కోట్లు మంజూరైందని త్వరలో రైతులకు పంపిణీ చేస్తామన్నారు. జిల్లాలో యూరియా, డీఏపీ, పొటాష్, ఎరువులు 29572 మెట్రిక్ టన్నులు పంపిణీ చేసేందుకు సిద్ధం చేశామని తెలిపారు. ఈ క్రాప్ బుకింగ్ జిల్లాలో 70 శాతం పూర్తయిందని, మిగిలిన లక్ష్యాన్ని పూర్తిచేస్తామన్నారు. ఆయనతో పాటు వ్యవసాయ శాఖ ఏడీ సీహెచ్ వెంకటరావు, ఏవో బొడ్డేపల్లి రవికుమార్, ఏఈవోలు అప్పారావు, వరలక్ష్మి, ఎంపీఈవోలు, తదితరులు పాల్గొన్నారు.



రైతులకు జింకు పంపిణీ చేస్తున్న వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ రామారావు

పోలీసు వ్యవస్థలో కానిస్టేబుళ్లే కీలకం

● క్రమశిక్షణతో పాటు ఫిటెనెస్‌పై శ్రద్ధపెట్టండి ● ఎస్పీ త్రివిక్రమవర్మ ● కానిస్టేబుల్ శిక్షణ ప్రారంభం



మాట్లాడుతున్న ఎస్పీ త్రివిక్రమవర్మ, ప్రమాణం చేస్తున్న ట్రైనింగ్ కానిస్టేబుళ్లు

శ్రీకాకుళం రూరల్ : పోలీసు వ్యవస్థలో కానిస్టేబుళ్ల పాత్ర చాలా కీలకమని ఎస్పీ త్రివిక్రమవర్మ అన్నారు. శుక్రవారం తండేంవలస జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో కొత్తగా ఎంపికైన కానిస్టేబుళ్ల ట్రైనింగ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, 'మీరంతా ఎంతో కష్టపడి ఈ ఉద్యోగానికి వచ్చారని.. కానిస్టేబుళ్లమే కథా మేమేం చేయగలం' అని అనుకోవద్దని తెలిపారు. ఈ స్థాయి నుంచే పోలీసులకు సమాచారం వస్తుందన్నారు. 35 ఏళ్లపాటు మీరంతా డిపార్ట్‌మెంట్‌కి వెన్నెముఖగా ఉంటారని ఎస్పీ తెలిపారు. విధుల్లో చేరిన తరువాత దత్తత గ్రామాలు ఇస్తామని, అక్కడ జవాబుదారీగా ఉండాలని సూచించారు. క్రమశిక్షణ లోపిస్తే క్షమించేది లేదని హెచ్చరించారు. ఫిట్‌నెస్ విషయంలో శ్రద్ధ వహించి ట్రైనింగ్‌ను సక్రమంగా పూర్తి చేయాలన్నారు. అనంతరం ట్రైనింగ్ సెంటరులోని వసతులను పరిశీలించారు. డీజీపీ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ట్రైనింగ్ సెంటర్ల అన్నింటిలో ఒకే సిలబస్ నడుస్తుందన్నారు. అనంతరం శిక్షణ కానిస్టేబుళ్లతో 500 మొక్కలను నాటించారు. ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్, అడిషనల్ ఎస్పీ ఎస్కే షరీనాబేగం మాట్లాడుతూ, ఈసెంటర్ నుంచి నాలుగు బ్యాచ్‌లు శిక్షణ పూర్తి చేసుకున్నాయని, ఇది ఐదో బ్యాచ్ అని తెలిపారు. ఈ బ్యాచ్‌లో గుంటూరు రూరల్ నుంయి 33 మంది, ఈస్టుగోదావరి నుంచి 80 మంది, విశాఖపట్నం రూరల్ నుంచి 102 మంది ఉన్నారన్నారు. వీరికి 9నెలలు శిక్షణ అంది స్తామని ఆమె చెప్పారు. అనంతరం వారితో కర్తవ్య నిర్వహణలో రాజీ పడమని, క్రమశిక్షణగా ఉంటామని, కర్తవ్య వ్యతిరేఖ కార్యక్రమాలు చేయమని, నిజాయితీగా ఉంటామని ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో డీఎస్పీలు భార్గవరావునాయుడు, చంద్రబాబు, కృష్ణమూర్తి, సీఐలు దేవుళ్ళ, రఘువీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి



మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో

సీతంపేట: ఆశ్రమపాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి అని ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్ తెలిపారు. శుక్రవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో హెచ్ఎంలు, పోస్టుమెట్రిక్ వసతిగృహాల డైరెక్టర్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆశ్రమపాఠశాలల్లో చాలా మంది ఉపాధ్యాయులు బయోమెట్రిక్ పద్ధతిలో హాజరు వేసుకోవడం లేదన్నారు. తప్పనిసరిగా బయోమెట్రిక్ పాటించాలని ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న మైదానాల్లో కిచెన్ గార్డెన్‌లు పెంచాలని సూచించారు. మైదానాలను చదును చేసేందుకు ఉపాధి హామీపథకం నిధులు అనుసంధానం చేయిస్తామన్నారు. 1,2తరగతుల విద్యార్థులను చేర్పించుకున్న ఆశ్రమపాఠశాలల్లో ఆయాలను నియమించుకోవచ్చన్నారు. ఆయాకు ఐటీడీఏ నుంచి రూ.3వేలు గౌరవవేతనం అందజేస్తామన్నారు. ఇప్పటి వరకు సమీప ప్రాథమిక పాఠశాలల నుంచి వివిధ ఆశ్రమ పాఠశాలల్లో 230 మంది విద్యార్థులను చేర్పించినట్టు ఆయన చెప్పారు. ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ విధానం సఫలీకృతం అయితే అన్ని ఆశ్రమ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి చేరే అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. చాలా ఆశ్రమ పాఠశాలల్లో మరమ్మతుల పనులకు ఉపక్రమించకపోవడంతో గిరిజన సంక్షేమశాఖ ఈఈ కె.అశోక్‌కు మెమో జారీ చేయనున్నామన్నారు. సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమశాఖ డీడీ ఎం.రోజారాణి, డిప్యూటీ డీఈవో వి.మల్లయ్య, పీఏవో భవానీశంకర్, ఏటీడబ్ల్యూవోలు పాల్గొన్నారు.



భావనపాడు మత్స్యకార గ్రామం

ఖాళీ చేయాల్సిందేనా?

● భావనపాడు గ్రామానికి స్థానభ్రంశం తప్పదా?
● ఆర్అండ్ఆర్ ప్యాకేజీకి 700 ఎకరాల స్థల పరిశీలన
● ఎటూ తేల్చని అధికారులు
● అయోమయంలో మత్స్యకారులు

టెక్కలి : భావనపాడు పోర్టు నిర్మాణం జరిగితే ఆ గ్రామం అక్కడ ఉండే పరిస్థితి కనిపించడం లేదు. అయితే అధికారులు ఏమీ చెప్పకపోవడంతో మత్స్యకారుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే పోర్టుకు సంబంధించి 2,050 ఎకరాలు రెవెన్యూ యంత్రాంగం నోటిఫికేషన్ విడుదల చేసింది. మరోవైపు అదానీ కంపెనీ టెండర్లు కైవసం చేసుకుంది. త్వరలో క్యాబినెట్ దీనికి ఆమోదముద్ర వేసేందుకు రంగం సిద్ధమవుతున్న తరుణంలో పోర్టు నిర్మాణం సర్వత్రా చర్చనీయాంశమైంది.

భావనపాడుతో పాటు వాడపేట, కొత్తపేట, చిన్నభావనపాడు కలిపి మొత్తం సుమారు 950 కుటుంబాలు ఉన్నాయి. అయితే అధికారులు హార్బర్ నిర్మాణానికి రూ.180కోట్లతో ప్రతిపాదనలు చేయగా, ఆర్ఆర్ ప్యాకేజీ వ్యవహారం ఇప్పటివరకు ప్రకటించలేదు. ఇక హార్బర్ నుంచి మూలపేటకు మధ్యలో సుమారు 700 ఎకరాల స్థలంలో రీకనస్ట్రక్షన్ అండ్ రీహేబిటేషన్ కింద స్థల పరిశీలన చేశారు. భావనపాడు హార్బర్‌కు సంబంధించి 1983లో రెవెన్యూ యంత్రాంగం 263 ఎకరాల స్థలాన్ని ల్యాండ్ఎక్విజేషన్ చేశారు. మిగిలిన స్థలంతో పాటు భావనపాడు గ్రామాన్ని ఎలాగైనా తీసుకోవాలని రెవెన్యూ యంత్రాంగం కసరత్తు ప్రారంభించింది. ఫలితంగా ప్రస్తుతం ఉన్న భావనపాడు గ్రామం కనుమరుగయ్యే పరిస్థితులే ఎక్కువగా కనిపిస్తున్నాయి. మత్స్యకారుల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడిస్తున్నప్పటికీ గంగపుత్రులు మాత్రం తమ డిమాండ్లు పరిష్కారం కాకుండా కదిలేది లేదని చెబుతున్నారు. ఫిషింగ్ హార్బర్ కావాలని, ప్రతి ఇంటికి రీహేబిటేషన్ కార్డు, గ్రామానికి మౌలిక సదుపాయాలు అందజేయాలని వారు కోరుతున్నారు. అమరావతి రైతులకు ఇచ్చిన ప్యాకేజీలు మత్స్యకారులకు అందించాలని, గ్రామం ఖాళీ చేయకుండా ఇక్కడే ఉండేటట్లు చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. యువతకు ఉద్యోగావకాశాలు, యూత్ ప్యాకేజ్ అందించాలని, ప్రస్తుతం భావనపాడు పోర్టుకు సంబంధించి రెండు వేల ఎకరాలకు నోటిఫికేషన్ కుదింపు చేయాలని మత్స్యకారులు కోరుతున్నారు.

పర్యటించని కలెక్టర్

కలెక్టర్ ధనుంజయరెడ్డి మాత్రం బాధ్యతలు చేపట్టిన తరువాత ఇప్పటివరకు భావనపాడు ప్రాంతాన్ని పర్యటించలేదు. ఈనెల 8న పోర్టు డైరెక్టర్ కొయ్యి ప్రవీణ్, ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు భావనపాడు ప్రాంతంలో పర్యటించి మత్స్యకారులతో మాట్లాడారు.



భావనపాడు తీరంలో మత్స్యకారులు ఇలా..



● కొత్త ధరలతో ఎరువులొచ్చాయ్
● జీఎస్టీతో తగ్గిన భారం
● నూతన ఎమ్మార్పీతో విక్రయాలు

రైతులకు ఊరట



(శ్రీకాకుళం సిటీ)

వస్తు సేవల పన్ను(జీఎస్టీ) ప్రభావంతో ఎరువుల ధరలు కొంతమేర తగ్గుముఖం పట్టాయి. దీంతో అన్నదాతలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎరువులపై ఐదు శాతం వ్యాట్, ఒక శాతం ఎక్సైజ్ డ్యూటీ మొత్తం ఆరు శాతం పన్ను చెల్లించాల్సి వచ్చేది. జీఎస్టీ అమల్లోకి వచ్చిన మొదట్లో ఎరువులపై పన్నును 12 శాతంగా నిర్ణయించారు. ఈ నేపథ్యంలో రైతులు ఆందోళన చెందడం, ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రానికి లేఖరాయడం తదితర పరిణామాలతో దానిని ఐదు శాతానికి జీఎస్టీ మండలి తగ్గించింది. దీంతో గతంతో పోల్చినప్పుడు ఒక శాతం ధరలు తగ్గినట్టయింది. వాస్తవంగా నిన్నమొన్నటివరకూ పాత స్టాకును వ్యాపారులు విక్రయించారు. ఇటీవల నూతన ఎమ్మార్పీలతో ఎరువులను కొన్ని కంపెనీలు సరఫరా చేశాయి. ఫలితంగా ఒక్కో బస్తాపై రూ.3 నుంచి గరిష్టంగా రూ.12 వరకూ ధరలు తగ్గినట్టు స్పష్టమైంది. మొత్తం మీద జీఎస్టీ ప్రభావంతో జిల్లాలో వరితో పాటు వివిధ పంటలు సాగుచేసే రైతులకు ఈ తగ్గింపుతో పెద్ద ఎత్తున ఆర్థిక లబ్ధి చేకూరనుంది.

2 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల వినియోగం

జిల్లాలో సుమారు 2 లక్షల మంది రైతులు వ్యవసాయ, ఉద్యాన పంటలు సాగుచేస్తున్నారు. ఇందుకోసం ఏడాదికి యూరియా, కాంప్లెక్స్ ఎరువులు, మ్యూరేట్ ఆఫ్ పొటాష్ (ఎంవోపీ), సింగిల్ సూపర్ ఫాస్పేట్ (ఎస్ఎస్‌పీ) మొత్తం మీద 2 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగిస్తారని అంచనా.

తగ్గించి విక్రయాలు

జీఎస్టీ ప్రభావంతో ఎరువుల ధరలు కొంత మేర తగ్గినా ప్రస్తుతం కంపెనీలు ఎమ్మార్పీ కంటే తక్కువ ధరకే డీలర్లకు సరఫరా చేస్తున్నాయి. వాస్తవంగా మూడేళ్లుగా వర్షాభావ ప్రభావంతో చాలా మండలాల్లో సాగు విస్తీర్ణం తగ్గింది. అయితే కంపెనీలు మాత్రం ఎప్పటిలా విస్తీర్ణానికి తగ్గట్టుగా ఎరువులు ఉత్పత్తి చేయడంతో భారీగా నిల్వలు పెరిగిపోయాయి. గతేడాది ఇదే పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా జిల్లా మార్కెటింగ్ శాఖ(డీసీఎంఎస్)కు సరఫరా చేసిన రూ. 90 లక్షల ఎరువులు మిగిలిపోయాయి. అయితే వాటిని ఈ ఏడాది విక్రయిస్తున్నామని డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి 'ఆంధ్రజ్యోతి'కి చెప్పారు. గతేడాది ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు(పీఏసీఎస్‌లు) ద్వారా విక్రయాలు జరపగా జిల్లాలోని వివిధ పీఏసీఎస్‌లలో ఎరువుల నిల్వలు పేరుకుపోయాయి. వాటిని సైతం ఈ సీజన్‌లో విక్రయిస్తున్నారు. వాస్తవానికి గతంలో మిగిలిపోయిన పాత స్టాక్ మన జిల్లా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్(డీబీటీ) జాబితాలో ఉండ డంతో డీలర్లు వేరే జిల్లాకు ఎరువులు విక్రయించే అవకాశం లేదు. ఈ నేపథ్యంలో వీటిని జిల్లాలో ఎమ్మార్పీ కంటే బస్తాకు రూ.20 నుంచి రూ.25కు తగ్గించి అమ్ముతున్నారు. అయితే జీఎస్టీ వల్ల ఈ తగ్గింపు భారం ఆయా కంపెనీలపై ఎక్కువ పడుతుంది. డీసీఎంఎస్‌కు, పీఏసీఎస్‌లకు పడే భారం కేవలం మూడు శాతం లోపే. దీంతో అంతిమంగా రైతులకు ఎరువుల ధరలు గణనీయంగా తగ్గుతున్నాయి.

జిల్లాలో ఖరీఫ్ సాగు వివరాలు

పంట	విస్తీర్ణం హెక్టార్లలో
వరి	2.05 లక్షలు
చెరకు	7 వేలు
పత్తి	7 వందలు
మొక్కజొన్న	2 వేలు







పంటపొలాలకు ఆటోలో తరలుతున్న ఎరువులు

ఎరువుల ధరలు తగ్గుదల(రూపాయల్లో)....

ఎరువు	పాతధర	కొత్తధర	వ్యత్యాసం
యూరియా	298	295	3
డీఏపీ	1092	1081	11
28-28-0	1134	1122	12
14-35-14	1134	1122	12
ఎంవోపీ	577	575	2
సింగిల్ సూపర్ పాస్పేట్	358	361	3



ఆటపాటలు, కేరింతల్లో విద్యార్థినీవిద్యార్థులు

అదరగొట్టారు

● వేడుకగా ఎస్‌వీఎస్ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే ● ఆటపాటలతో సందడి చేసిన విద్యార్థులు

(శ్రీకాకుళం సిటీ)

శ్రీకాకుళం విశాఖ-బీ కాలనీలో ఉన్న ఎస్‌వీఎస్ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్‌డే వేడుకలను శుక్రవారం పద్మావతి కల్యాణ మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ద్వితీయ, తృతీయ, సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సరం వారికి ఆహ్వానం పలికారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందర్నీ ఆకట్టుకున్నారు.

కొందరు నృత్యాలు, కేరింతలతో సందడి చేశారు. సెల్ఫీలు తీసుకుని ఆట పాటల తో ఆనందంగా గడిపారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరావు, కరస్పాండెంట్ వెంకట్, డైరెక్టర్ శ్రీనివాసరావు, కళాశాల అధ్యాపకులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





సెల్ఫీ సరదా, హాజరైన విద్యార్థులు

విద్యాహక్కు చట్టం

అమలుకు దూరం

● ఊసులేని 25 శాతం సీట్ల కేటాయింపు
● పేద విద్యార్థులకు దక్కని 'ప్రైవేటు' ప్రవేశం

సోంపేట : నిరుపేద విద్యార్థులకు ప్రయివేటు పాఠశాలల్లో ఉన్నత విద్య నందించాలనే ఉద్దేశంతో 2010లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యాహక్కుచట్టం ఎక్కడా అమలు కావడం లేదు. క్షేత్రస్థాయిలో భిన్నపరిస్థితులు నెలకొనడంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతోంది. వాస్తవంగా ఈ చట్టం ప్రకారం ప్రైవేటు విద్యాసంస్థల్లో నిరుపేద విద్యార్థులకు 25శాతం సీట్లు కేటాయించాలి. అయితే దీన్నెవరూ పాటించడం లేదు. ఈవిషయమై కోర్టులు పలుమార్లు మొట్టికాయలు వేసినా.. పరిస్థితిలో మార్పు రావ డం లేదు. 2017-18 విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడిచిపోయాయి. ముందుగా ప్రైవేటు విద్యాసంస్థలు ఫీజులతో భర్తీ చేసుకున్నాయి. కొన్ని విద్యాసంస్థలు నిబంధనలకు మించి ఫీజులు వసూలు చేసుకున్నాయి. కానీ ఎక్కడా ఉచితంగా పేద విద్యార్థులకు సీట్లు ఇచ్చిన దాఖలాలు కనిపించలేదు. జిల్లాలో సుమారు 800 ప్రైవేట్ పాఠశాలలు ఉండగా అందులో 5లక్షలమంది విద్యార్థులు చదువుకుంటున్నారు. విద్యాహక్కు చట్టం అమలైతే సుమారు 1.25లక్షల మందికి లబ్ధి చేకూరేది.

చట్టం.. పేద విద్యార్థులకు వరం

విద్యాహక్కు-చట్టం ప్రకారం 25శాతం సీట్లు పేద విద్యార్థులకే గాకుండా, అనాథలు, ఎయిడ్స్ బాధితులకు 5శాతం, గిరిజనులకు 4శాతం, ఎస్సీలకు 10శాతం సీట్లను కేటాయించాల్సి ఉంది. విద్యాశాఖాధికారులు, పాఠశాల యాజమాన్య నిర్వహణ కమిటీ సమక్షంలో విద్యార్థులను ఎంపిక చేయాల్సి ఉంటుంది. ఇందులో కూడా రిజర్వేషన్ల ప్రకారం ఎంపిక చేయాలని ప్రభుత్వం సూచించింది. తోటి విద్యార్థులతో సమానంగా ఎంపికైన వారిని కూర్చోబెట్టాలి. అయితే ఈ నిబంధనలేవీ ఎక్కడా అమలు కావడం లేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాల్సి ఉంది.




ప్రతి జ్ఞాపకం... చిత్రంగా పదిలం

- నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

ఆకు కదిలితే చిత్రం..చినుకు నవ్వితే చిత్రం...ప్రకృతి పరవశింపజేస్తే చిత్రం. వంద మాటలు చెప్పలేని భావాన్ని ఒక్క చిత్రం చెబుతుందంటారు. కళ్లకే కాదు...మనసుకూ ఆనందాన్నివ్వగలిగేది... ఎలాంటి హృదయాన్నైనా కదిలింపజేసేది ఫొటో మాత్రమే. కాలంతో పాటు ఫొటోగ్రఫీలోనూ ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయి. సాంకేతికత కొత్త బాటలు పరిచింది. రీళ్ల స్థానంలో చిప్‌లు వచ్చాయి. సెల్‌ఫోన్లు వచ్చాక ఫొటోగ్రఫీ స్వరూపమే మారిపోయింది. అయినా ఫొటోల స్థానం మాత్రం చెక్కుచెదరనిది. ఇప్పుడు ప్రతి జ్ఞాపకమూ చిత్రంగా మిగులుతోంది.





శ్రమైక జీవనం



తాగునీటికి.. మేము సైతం



జలకాలాటలలో...


సూర్యుడిని కెమెరాలో బంధిస్తూ..



మేఘాల 'పొగ'



పడవ బోల్తా పడిన వేళ...



సాగర తీరాన.. ఎడారిని తలపిస్తూ..



బాల్యం.. దయనీయం





సూర్యుడి నీడలో..

అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?

మెంటల్ ఎబిలిటి

(1 - 5): ఒక కోడ్ భాషలో NATIONALను 86523867 గాను, VOLUME ను 937401 గాను రాశారు. ఈ కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

1. 'LIMIT' కు సరైన కోడ్?
ఎ) 27052 బి) 72025 సి) 52702 డి) ఏదీకాదు

2. 'ATTENTION' కు సరైన కోడ్?
ఎ) 655185238 బి) 618555832
సి) 688532551 డి) ఏదీకాదు

3. 'LOVE' కు సరైన కోడ్?
ఎ) 1379 బి) 3179 సి) 7391 డి) ఏదీకాదు

4. 'UNIT' కు సరైన కోడ్?
ఎ) 4825 బి) 2458 సి) 8542 డి) ఏదీకాదు

5. MOVE కు సరైన కోడ్?
ఎ) 0391 బి) 3190 సి) 1903 డి) ఏదీకాదు

6. 4, 22, 108, 430, 1288, -----------
ఎ) 2579 బి) 2574 సి) 2457 డి) 2547


7. 8, 3, 2, 3, 10, -------
ఎ) 56 బి) 64 సి) 49 డి) 96

8. 10, 9, 20, 57, 232, ---------
ఎ) 1155 బి) 1165 సి) 1175 డి) 1150

9. 85, 40, 69, 54, 72, 14, 56, ---------
ఎ) 40 బి) 48 సి) 86 డి) 30

10. 13, 18, 31, 49, 80, -------
ఎ) 192 బి) 129 సి) 921 డి) 219

11. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



ఎ) 12 బి) 13 సి) 15 డి) 10

12. a - c - cb - ab - cab - ba - ca -
ఎ) bacacbc బి) aabbccc
సి) caabbcc డి) ఏదీకాదు

13. a - c - bc - acda - da - ca - cd
ఎ) dbbdbb బి) bddbbb
సి) bbdbbd డి) ఏదీకాదు

14. UZ, OR, IL, EH, -------
ఎ) AF బి) FA సి) EB డి) BE

15. AAZ, BDX, DIT, HPN, -----------
ఎ) PFY బి) YPF సి) PYF డి) FYP

16. క్యాలెండర్: తేదీలు :: నిఘంటువు: --------
ఎ) అర్థాలు బి) పదాలు సి) వాక్యాలు డి) ఏదీకాదు

17. రెస్టారెంట్ : మెను :: లైబ్రరి : ---------
ఎ) పుస్తకాలు బి) చదువు సి) కేటలాగ్ డి) ఏదీకాదు

(18 - 20) - భిన్నమైనదాన్ని తెలపండి

18. ఎ) తేయాకు బి) పొగాకు సి) చెరకు డి) జొన్న

19. ఎ) 196 బి) 144 సి) 64 డి) 36

20. ఎ) KBPY బి) NRMJ సి) JDQW డి) HTSG

21. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అరవింద్ ఇలా అంటున్నాడు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కూతురి భర్త భార్యకు ఏకైక సోదరుడి భార్య భర్త' అయితే అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) మేనమామ
సి) తండ్రి డి) కుమారుడు

22. పార్కుకి వెళుతున్న వ్యక్తిని చూపిస్తూ అమృత్ ఇలా అంటున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక అల్లుడి భార్య సోదరుని తల్లికి భర్త' అయితే పార్కుకి వెళుతున్న వ్యక్తికి అమృత్ ఏమవుతాడు?
ఎ) మనవడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు

(23 - 25): A, B లు సోదరులు. A, C లు వివాహిత జంట. B తల్లి M. C కుమారుడు K. A, B ల సోదరి Q. Z భార్య Q. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

23. A కి Z ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) కుమారుడు
సి) బావ డి) మేనమామ

24. Q కి K ఏమవుతారు?
ఎ) కుమారుడు బి) అల్లుడు
సి) సోదరుడు డి) మేనల్లుడు

25. M కి C ఏమవుతారు?
ఎ) కుమార్తె బి) కోడలు సి) మేనకోడలు డి) వదిన

26. సూర్యోదయం తరవాత వివేక్ ఒక స్తంభాన్ని చూస్తూ నిలబడ్డాడు. స్తంభం నీడ వివేక్‌కు ఎడమవైపున ఉంది. అయితే వివేక్ ఏ దిశను చూస్తూ నిలబడ్డాడు?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) ఏదీకాదు

27. ఉదయం సూర్యునివైపుగా అచ్యుత్ నడకకు బయలుదేరాడు. కొంత దూరం తరవాత ఎడమవైపునకు తిరిగి నడిచాడు. మరల ఎడమవైపునకు తిరిగి నడుస్తున్నాడు. అయితే అచ్యుత్ చివరగా ఏ దిశలో నడుస్తున్నాడు?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) తూర్పు


28. వినోద్, వివేక్, విక్రమ్, విశాల్ క్యారమ్స్ ఆడుతున్నారు. వినోద్, విక్రమ్‌లు భాగస్వాములు. విక్రమ్ తూర్పునకు ముఖంతో ఉన్నాడు. విశాల్ దక్షిణానికి ముఖంతో ఉన్నాడనుకొంటే పడమరకు ముఖంతో ఉన్న వ్యక్తి?
ఎ) వినోద్ బి) వివేక్ సి) విశాల్ డి) ఎవరూకాదు

29. ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?

5	9	17
32	63	125
86	171	?


ఎ) 346 బి) 348 సి) 341 డి) 382

30. ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి



ఎ) 61 బి) 84 సి) 38 డి) 64

(31-35)



పై రేఖాచిత్రాన్ని ఆధారంగా చేసుకొని కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. గాయకులు, క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) K బి) I సి) E డి) B

32. గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) F డి) E

33. క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) L బి) H సి) D డి) K


34. గాయకులైన విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) C బి) A సి) K డి) J

35. కేవలం గాయకులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) I డి) A

36. P అంటే x. Q అంటే ÷. R అంటే - . S అంటే +. అయితే 4P36Q3R752 విలువను తెలపండి?
ఎ) 48 బి) 43 సి) 52 డి) 54

37. A అంటే +. B అంటే x. C అంటే -. D అంటే ÷ అయితే 40D8A3B7C5 విలువను తెలపండి
ఎ) 21 బి) 26 సి) 24 డి) 23

38.



పై డయాగ్రం ఆధారంగా ఎడమవైపున ఉన్న పాచికకు అడుగు ముఖభాగంలో ఉండే అక్షరం?
ఎ) C బి) A సి) E డి) F

39. FRIENDSHIP పదంలో మొదటి అక్షరం ఆరో స్థానంలోకి, ఆరో అక్షరం మొదటి స్థానంలోకి, రెండో అక్షరం ఏడో స్థానంలోకి, ఏడో అక్షరం రెండో స్థానంలోకి, ఇలా పదంలోని అక్షరాలన్నీ మారాయి. మారిన తరవాత ఏర్పడిన నూతన పదంలో కుడి నుంచి అయిదో అక్షరానికి గల మూడో ఎడమ అక్షరం?
ఎ) H బి) N సి) R డి) F

40. ప్రస్తుతం అనుపమ్ వయసు కంటే అతని తండ్రి వయసు నాలుగు రెట్లు. అయిదేళ్ల తరవాత అతని తండ్రి వయసు అనుపమ్ వయసు కంటే మూడు రెట్లు అయితే ప్రస్తుతం అనుపమ్ తండ్రి వయసు?
ఎ) 40 బి) 30 సి) 35 డి) 45

41. లీపు సంవత్సరంలో జనవరి నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల?
ఎ) మార్చి బి) జూన్ సి) ఏప్రిల్ డి) జూలై

42. పాట్నాకు ప్రతి 80 నిలకు ఒక రైలు ఉంది. విచారణాధికారి తనను కలసిన ప్రయాణికుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాత రైలు గం.10.15లకు అని చెప్పారు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పారు?
ఎ) గం.9.10ని బి) గం.10.20ని
సి) గం.9.30ని డి) ఏదీకాదు

43. కింది సిరీస్‌లో ముందు సరి సంఖ్య ఉండి తరవాత బేసి సంఖ్య గల సరిసంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏదీకాదు

44. ఈ రోజు ఆగస్టు 15 గురువారం. కిందటి ఏడాది లీపు సంవత్సరం అయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) సోమవారం బి) ఆదివారం
సి) శనివారం డి) ఏదీకాదు

సమాధానాలు

1) బి	7) సి	13) బి	21) సి	29) సి	37) ఎ
2) ఎ	8) ఎ	14) ఎ	22) ఎ	30) ఎ	38) డి
3) సి	9) డి	15) సి	23) సి	31) బి	39) ఎ
4) ఎ	10) బి	16) బి	24) డి	32) డి	40) ఎ
5) ఎ	11) బి	17) సి	25) బి	33) ఎ	41) సి
6) బి	12) ఎ	18) డి	26) ఎ	34) సి	42) ఎ
		19) సి	27) సి	35) డి	43) సి
		20) బి	28) ఎ	36) బి	44) బి

ఉద్యోగాలు

ఐఆర్‌డిఏఐ

హైదరాబాద్‌లోని ఇన్స్యూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఐఆర్‌డిఏఐ)- **అసిస్టెంట్ మేనేజర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 30
విభాగాలవారీ ఖాళీలు: ఆక్చూరియల్ 4, అకౌంట్స్ 4, లీగల్ 2, జనరల్ 20
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు విభాగాన్ని అనుసరించి ఐఎఐ/ ఎసిఏ/ ఐసిడబ్ల్యుఏఐ/ ఎసిఎంఏ/ ఎసిఎస్/ సిఎఫ్ఏ/ ఎల్ఎల్‌బి పూర్తిచేసి ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించకూడదు
ఎంపిక: ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్, ఫేజ్ 2 - డిస్క్రిప్టివ్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ ద్వారా
ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్: అక్టోబరు 4న
ఫేజ్ 1 ఎగ్జామ్ సెంటర్లు: విజయవాడ, హైదరాబాద్
ఫేజ్ 2 ఎగ్జామ్ సెంటర్లు: హైదరాబాద్, కోల్‌కతా, ముంబై, న్యూఢిల్లీ
దరఖాస్తు ఫీజు: రూ.650(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.100)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
వెబ్‌సైట్: www.irdai.gov.in

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్‌**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 80
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అభ్యర్థులు పదోతరగతితో పాటు సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అకడమిక్ మెరిట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 24
చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited, Kaiga site, Via Karwar, PO Kaiga ,Dt. Uttara Khand - 581400, Karnataka
వెబ్‌సైట్: www.npcil.nic.in

అడ్మిషన్స్

యుసిఇఓయు

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (యుసిఇఓయు)- స్పాన్సర్డ్ కేటగిరీ కింద **ఎంఇ/ ఎంటెక్** ప్రోగ్రామ్స్‌లో ప్రవేశ ప్రక్రియను నిర్వహిస్తోంది.
ప్రవేశ ప్రక్రియ జరిగే తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.uceou.edu

ఇఫ్లూ

హైదరాబాద్‌లోని ద ఇంగ్లీష్ & ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ వారి స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ - **ఎమ్మే (ఇంగ్లీష్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: డిగ్రీ(ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా) పూర్తిచేసి ఉండాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 31
వెబ్‌సైట్: www.efluniversity.ac.in

చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

1. తేలు జంతు రాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) కార్డేట బి) అనెలిడా
సి) ఆర్థ్రోపోడా డి) మొలస్కా

2. ఈల్ అనేది ఒక ....
ఎ) చేప బి) క్షీరదం సి) పక్షి డి) అకశేరుకం

3. కర్పరాన్ని కలిగి ఉన్న ప్రోటోజోవన్ ఏది?
ఎ) ఎల్ఫీడియం బి) యూగ్లీనా సి) వర్టిసెల్లా డి) నత్త

4. కింది వాటిలో నిజమైన సర్పం కానిది ఏది?
ఎ) గాజు పాము బి) బ్లైండ్ స్నేక్
సి) సముద్ర సర్పం డి) ట్రీ స్నేక్

5. వ్యాపనం ద్వారా శ్వాసక్రియను జరుపుకొనే జంతువు?
ఎ) తేలు బి) అమీబా సి) వానపాము డి) బి, సి

6. కింది వాటిలో కర్పరం లేని మొలస్కా వర్గపు జీవి ఏది?
ఎ) నత్త బి) డేవిల్ ఫిష్ సి) జలగ డి) ఏదీకాదు

7. కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.
1. హైడ్రా నిడేరియా వర్గానికి చెందుతుంది
2. హైడ్రాలో నోరు పాయువుగా కూడా పనిచేస్తుంది.
ఎ) 1 బి) 2 సి) 1 & 2 డి) ఏదీకాదు

8. పురుషుల్లో ఉండే ప్రొస్టేట్ గ్రంథి బరువు సుమారుగా?
ఎ) 20 గ్రాములు బి) 100 గ్రాములు
సి) 85 గ్రాములు డి) 0.5 గ్రాములు

9. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం పుట్టిన శిశువు కనీసం ఎన్ని కిలో గ్రాముల బరువు ఉండాలి?
ఎ) 2 బి) 4.6 సి) 5.2 డి) 3.3

10. 'బ్లూ బేబీ సిండ్రోమ్' ఉన్న శిశువులో ఏ అవయవంలో లోపాలుంటాయి?
ఎ) మెదడు బి) గుండె సి) కన్ను డి) ఊపిరితిత్తులు

11. 'డౌన్స్ సిండ్రోమ్' ఉన్న మానవునిలో ఎన్ని క్రోమోజోములు ఉంటాయి?
ఎ) 46 బి) 45 సి) 23 డి) 47

12. కింది కొన్ని ఎముకలు, అవి ఉండే భాగాల పేర్లు ఉన్నాయి. వాటిలో సరైన జత కానిది?
1. టిబియా - కాలు 2. అట్లాస్ - వెన్నెముక
3. కార్పెల్ - చేయి 4. స్టెపిస్ - ముక్కు
ఎ) 1, 4 బి) 3, 4 సి) 2, 3, 4 డి) కేవలం 4

13. 'కానిబాల్స్' అంటే?
ఎ) రక్తాన్ని పీల్చే జంతువులు
బి) ఫలాలు తినే జంతువులు
సి) మలాన్ని తినే జంతువులు
డి) తమ వంటి జీవులను తినే జంతువులు

14. కింది వాటిలో జలచర క్షీరదం?
ఎ) డుడాంగ్ బి) డాల్ఫిన్
సి) తిమింగలం డి) పైవన్నీ

15. వెంట్రుకల్లో ఉండే ప్రోటీన్?
ఎ) ఎవిడిన్ బి) కెసిన్
సి) కెరాటిన్ డి) కెరోటిన్

16. కింది వాటిలో అవశేష అవయవం?
ఎ) జ్ఞానదంతం బి) రెటీనా
సి) ప్లీహం డి) క్లోమం

17. 'మస్క్యులర్ డిస్ట్రోఫి' దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) మెదడు బి) గుండె
సి) ఎముకలు డి) కండరాలు

18. చేప ప్రధాన విసర్జక పదార్థం?
ఎ) అమ్మోనియ బి) యూరియ
సి) యూరికామ్లం డి) క్రియాటిన్

19. కుల్యా వ్యవస్థను కలిగి ఉండటం ఏ జంతువు లక్షణం?
ఎ) వానపాము బి) స్పంజిక
సి) బద్దెపురుగు డి) అమీబా

20. కింది ఏ జీవిలో ఏక రక్త ప్రసరణ కలదు?
ఎ) కప్ప
బి) పాము
సి) ఏనుగు డి) చేప



21. చేప గుండెలో ఉండే కర్ణికల సంఖ్య?
ఎ) 1 బి) 2 సి) 3 డి) 4

22. ఏ జంతువు గుండెలో మిశ్రమ రక్తం ఉంటుంది?
ఎ) చేప బి) కప్ప సి) మొసలి డి) పైవన్నీ

23. కింది వాటిలో చేపల లక్షణం కానిది?
ఎ) ఉష్ణరక్త జీవులు బి) బంధిత రక్త ప్రసరణ
సి) బ్రాంఖియల్ హృదయం డి) బాహ్య ఫలదీకరణ

24. మలంతో పాటు చీము, రక్తం రావడం ఏ వ్యాధి లక్షణం?
ఎ) ఫైలేరియ బి) మలేరియ
సి) అమీబిక్ డీసెంట్రీ డి) టైఫాయిడ్

25. 'ఎంటరిక్ ఫీవర్' అని ఏ వ్యాధిని పిలుస్తారు?
ఎ) టైఫాయిడ్ బి) మలేరియ
సి) ఫైలేరియ డి) క్షయ

26. ఏ రకానికి చెందిన ట్యూమర్‌ను శస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చు?
ఎ) బినైన్ బి) మాలిగ్నెంట్
సి) బినైన్, మాలిగ్నెంట్ డి) ఏదీకాదు

27. అధిక బరువును కలిగి ఉన్న మానవుని బాడీమాస్ ఇండెక్స్ ఎంత?
ఎ) 18.5 కంటే తక్కు బి) 18.5 నుంచి 24.9
సి) 25 నుంచి 29.9 డి) 15.5 కంటే తక్కువ

28. కీలు చుట్టూ ఉండే ద్రవాన్ని ఏమంటారు?
ఎ) పెరిప్లూరల్ బి) పెరికార్డియల్
సి) సైనోవియల్
డి) మస్తిష్క మేరు ద్రవం

29. చేతి వేలితో ఒక వ్యక్తి కాలుపై నొక్కినప్పుడు గుంతలు ఏర్పడితే అతడు ఏ వ్యాధితో బాధపడుతున్నట్లు?
ఎ) స్కర్వీ బి) గౌట్ సి) ఫ్లోరోసిస్ డి) ఎడిమా

30. కింది వాటిలో ఎగిరే చేప ఏది?
ఎ) టార్పిడో బి) ఎక్సోసీటస్
సి) డాల్ఫిన్ డి) డెవిల్ ఫిష్

31. పుట్టిన పిల్లల్లో శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 16 సి) 25 డి) 70

32. మానవుని శరీరంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) మూత్రపిండం డి) ప్లీహం

33. సీతాకోకచిలుక ఆకారంలో ఉండే వినాళ గ్రంథి?
ఎ) పీయూష బి) అధివృక్క
సి) అవటు డి) పార్శ్వ అవటు(పారా థైరాయిడ్)

34. టిబియా అనే ఎముక ఏ భాగంలో ఉంటుంది?
ఎ) చేయి బి) కాలు సి) చెవి డి) ముక్కు

35. 'వెరికోస్' అనేది దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) ధమనులు బి) ఎర్రరక్త కణాలు
సి) కాలేయం డి) సిరలు

36. చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?
ఎ) బ్రౌన్ ఫ్యాట్ బి) పసుపు ఫ్యాట్
సి) ఎరుపు ఫ్యాట్ డి) బ్లూ ఫ్యాట్

37. పాలలో ఉండే ప్రోటీన్ ఏది?
ఎ) లాక్టోజ్ బి) ఎవిడిన్ సి) కెరాటిన్ డి) కెసిన్

38. కింది వాటిని జతపరచండి.
1. కణ మేధస్సు ఎ. మైటోకాండ్రియ
2. కణ కొలిమి బి. కేంద్రకం
3. కణ భాండాగారం సి. రిక్తిక
4. కణ వంటశాల డి. హరితరేణువు
ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి బి) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
సి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి డి) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ

39. మానవుని రక్త వర్గాలకు సంబంధించి ఎన్ని జన్యు రూపాలు ఉంటాయి?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6

40. 'పెప్సిన్' అనేది ఒక ......
ఎ) హార్మోన్ బి) ఎంజైమ్ సి) విటమిన్ డి) స్టిరాయిడ్

41. కణం ప్రోటీన్ల కర్మాగారం అని దేన్ని పిలుస్తారు?
ఎ) లైసోజోమ్ బి) పెరాక్సిజోమ్
సి) రైబోజోమ్ డి) మైటోకాండ్రియ

42. ఎగిరే క్షీరదం అని దేన్ని పిలుస్తారు?
ఎ) డాల్ఫిన్ బి) తిమింగలం
సి) గబ్బిలం డి) డుడాంగ్

43. పాలలో లభించని పోషక పదార్థం?
ఎ) కాల్షియం బి) ప్రోటీన్లు సి) ఇనుము డి) పైవన్నీ

44. హెర్పిస్ అనే వ్యాధిని కలుగజేసింది?
ఎ) బ్యాక్టీరియా బి) శిలీంధ్రం
సి) ప్రోటోజోవన్ డి) వైరస్

45. వైడాల్ : టైఫాయిడ్ :: బయాప్సి : ....
ఎ) రేబీస్ బి) క్యాన్సర్ సి) ఎయిడ్స్ డి) సిఫిలిస్

46. ఉసిరిలో పుష్కలంగా లభించే విటమిన్?
ఎ) విటమిన్-సి
బి) విటమిన్-ఇ
సి) విటమిన్-డి
డి) విటమిన్-ఎ



47. మూత్రంలో విసర్జితమయ్యే విటమిన్?
ఎ) విటమిన్-డి బి) విటమిన్-సి
సి) విటమిన్-కె డి) విటమిన్-ఎ

48. బటన్, మిల్కి, పాడిస్ట్రా అనేవి?
ఎ) పుట్టగొడుగు రకాలు బి) వరి రకాలు
సి) మామిడి రకాలు డి) అరటి రకాలు

49. కింది వాటిలో రక్తనాళాలు లేని జంతువు ఏది?
ఎ) వానపాము బి) బొద్దింక సి) కప్ప డి) పైవన్నీ

50. పట్టుపురుగుల పెంపకాన్ని ఏమంటారు?
ఎ) ఎపికల్చర్ బి) మోరికల్చర్
సి) ఒలేరికల్చర్ డి) సెరికల్చర్

సమాధానాలు

1) సి	9) డి	17) డి	25) ఎ	34) బి	43) సి
2) ఎ	10) బి	18) ఎ	26) ఎ	35) డి	44) డి
3) ఎ	11) డి	19) బి	27) సి	36) ఎ	45) బి
4) ఎ	12) డి	20) డి	28) సి	37) డి	46) ఎ
5) డి	13) డి	21) ఎ	29) డి	38) బి	47) బి
6) బి	14) డి	22) బి	30) బి	39) డి	48) ఎ
7) సి	15) సి	23) ఎ	31) ఎ	40) బి	49) బి
8) ఎ	16) ఎ	24) సి	32) ఎ	41) సి	50) డి
			33) సి	42) సి	

ఉద్యోగాలు

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - **మెరైన్ ఇంజనీర్స్** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **'జీఎంఇ'(గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్) కోర్స్**‌కు దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సులో 8 నెలల ప్రీ సీ ట్రైనింగ్, 10 నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది.

మొత్తం ఖాళీలు: 40
కోర్సు ఫీజు: రూ.4,50,000
క్యాంపస్: ఎస్‌సిఐ మారిటైం ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, పొవై, ముంబై
కోర్స్ ప్రారంభం: అక్టోబరు 1 నుంచి
అర్హత: ఆగస్టు 31 నాటికి బిఇ/ బిటెక్(మెకానికల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. మహిళలకు రెండేళ్ల సడలింపు వర్తిస్తుంది
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.500)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.shipindia.com

ఇఎస్ఐసి

కోల్‌కతాలోని ఇఎస్ఐసి పీజీఐఎంఎస్ఆర్ & ఎంసి - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.

మొత్తం ఖాళీలు: 23
పోస్టుల వారీ ఖాళీలు: ప్రొఫెసర్ 7, అసోసియేట్ ప్రొఫెసర్ 11, అసిస్టెంట్ ప్రొఫెసర్ 5
విభాగాలు: అనెస్థీషియా, బ్లడ్ బ్యాంక్/హెమటాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, డెంటిస్ట్రీ, డెర్మటాలజీ, ఇఎన్‌టి, జనరల్ మెడిసిన్, మైక్రో బయాలజీ, ఆప్తల్మాలజీ, పీడియాట్రిక్స్, పాథాలజీ, సైకియాట్రి, రేడియాలజీ, టిబి/ చెస్ట్ మెడిసిన్.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 69 ఏళ్లు మించరాదు
ఇంటర్వ్యూలు: సెప్టెంబరు 4 నుంచి 7 వరకు
వేదిక: ESIC - PGIMSR & MC, Joka, Kolkata
వెబ్‌సైట్: www.esic.nic.in

జిటిఆర్ఇ

డిఆర్‌డిఒ ఆధ్వర్యంలోని గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ - **గ్రాడ్యుయేట్/ డిప్లొమా/ ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్**‌ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 152

- **గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 90
అర్హత: బిఇ/ బిటెక్ / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.4,984
- **డిప్లొమా అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 30
అర్హత: డిప్లొమా / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.3542
- **ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్** **ఖాళీలు:** 32
అర్హత: రెండేళ్ల ఒకేషనల్ కోర్స్ / తత్సమాన కోర్సు పూర్తిచేసి ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: ప్రభుత్వ నిబంధనల మేరకు

ఎంపిక: అకడమిక్ మెరిట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును పోస్టు ద్వారా పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
చిరునామా: The Director Gas Turbine Research Establishment, CV Raman Nagar, Bangalore - 560093

ఎంఒఐఎల్

నాగపూర్‌లోని మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (ఎంఒఐఎల్)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు: 13**
పోస్టులు: మేనేజర్ (మెడికల్ సర్వీసెస్) 8, ఎగ్జిక్యూటివ్ ట్రైనీ(జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ) 3, సీనియర్ మేనేజర్(జియాలజీ) 1, మేనేజర్(సెక్యూరిటీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ పీజీ (జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ)/ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఇంటర్వ్యూలు: మేనేజర్ పోస్టులకు ఆగస్టు 20న, ఇతర పోస్టులకు సెప్టెంబరు 4న
వేదిక: Moil Bhawan, 1 - A KATOL Road, Nagpur - 440013
వెబ్‌సైట్: www.moil.nic.in

రుణ లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

ఇచ్ఛాపురం: సానిక మున్సిపాల్టీ పరిధిలో వివిధ కార్పొరేషన్‌ల రుణ ల బ్ధిదారులకు శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ రవిబాబు తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన 191మంది దరఖాస్తు చేసుకోగా, ఒక్కరు మినహా మిగిలిన వారంతా హాజరయ్యారన్నారు. ఎస్సీ-17, కాపు-14, బీసీ-144, నాయీబ్రాహ్మణ-10, మైనార్టీ-5, క్రిస్టియన్-1 అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. ఇంటర్వ్యూల్లో ఎస్‌బీఐ, ఎస్‌బీహెచ్, కెనరా, విశాఖ గ్రామీణ బ్యాంక్, ఆంధ్రా బ్యాంక్, కరూర్ వైశ్యాబ్యాంక్, డీసీసీబీ అధికారులు దరఖాస్తులను పరిశీలించారు.జన్మభూమి కమిటీసభ్యులు ధర్మారావు, జాని, శ్రీనువాసాహు, ఎస్.డిల్లీ, పార్వతీశం, కోటి పాల్గొన్నారు.


సీఐటీయూ భవనాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్

ప్రజా సమస్యలపై పోరాడుతాం

బారువ (సోంపేట): ప్రజాసమస్యలపై ఎల్లప్పుడూ పోరాడేది సీఐటీయూ మాత్రమే అని పలువురు వక్తలు అన్నారు. బారువ గ్రామంలో సీఐటీయూ కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే దోపిడీదారులుగా తయారయ్యాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ యర్ర తారకేశు, మాజీసర్పంచ్ మడే శరత్‌చంద్రుడు, సీఐటీయూ అధ్యక్షుడు కె.శ్రీనివాస్, జిల్లా భవననిర్మాణ కార్మికుల ప్రధాన కార్యదర్శి ఆదినారాయణమూర్తి, జిల్లా సీఐటీయూ కోశాధికారి సత్యనారాయణ పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

కర్తలిపాలెం (సోంపేట) : కర్తలిపాలెం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన బి.ప్రభాకరరావు, చంద్రశేఖర్‌పట్నాయక్, టి.మీనకేతనరావు, కె.వెంకటరమణ, జి.ఈశ్వరరావు, ఎస్.సాయికృష్ణను శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు టి.కృష్ణారావు, సర్పంచ్ టి.పాపారావు, ఉపాధ్యాయులు పి.బాబూరావు, రవికుమార్, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు


భైరిపురంలో సామూహిక కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

భైరిపురం(కవిటి రూరల్): భైరిపురం రామాలయంలో శ్రావణ శుక్రవారం పూజలను ఘనంగా నిర్వహించారు. అర్చకులు అప్పలరాజు, రాజేష్, తాతాజీరావు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం మహిళలతో సామూహిక కుంకుమార్చనలు జరిపించారు. సుమారు 200 మంది మహిళలు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : శ్రావణ శుక్రవారం సందర్భంగా స్థానిక పెద్ద జగన్నాథస్వామి ఆలయంలో లక్ష్మీదేవికి పూజలు నిర్వహించారు. 108 చామంతి పూలతో అమ్మవారికి పూజలు జరిపారు. మహిళలు సా మూహిక కుంకుమ పూజలు చేశారు. సంతోషిమాత ఆలయంలో సంతోషి రూపావతికి, సత్యనారాయణస్వామి ఆలయంలో రమాదేవికి, కాశీవిశ్వనాథ ఆలయంలో పద్మావతికి, కోదండరామ ఆలయంలో లక్ష్మీదేవికి మహిళలు పూజలు నిర్వహించారు.

పాముకాటుతో మహిళకు తీవ్ర అస్వస్థత

కవిటి రూరల్: జమిందారుపుట్టుగ గ్రామానికి చెందిన నిమ్మాన లక్ష్మి పాము కాటుతో తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. శుక్రవారం వేకువజామున తన ఇంట్లో నిద్రిస్తున్న లక్ష్మిని పాము కాటు వేసింది. దీంతో తీవ్ర అస్వస్థతకు గురైన ఆమెను కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించటంతో బరంపురం మెడికల్‌కు తీసుకెళ్లారు. లక్ష్మి కోమాలో ఉన్నట్టు బంధువులు తెలిపారు.

'లోకేష్ దృష్టికి మత్స్యకారుల సమస్యలు'

సంతబొమ్మాళి: రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి మత్స్యకారుల సమస్యలు తీసుకువెళ్లినట్లు వారి సం ఘ నాయకులు పుక్కళ్ల శ్రీనివాసరావు, సూరాడ ధనరాజ్ తెలిపారు.

శుక్రవారం వారు సంతబొమ్మాళిలో విలేఖరులతో మాట్లాడుతూ 50 ఏళ్లు దాటిన మత్స్యకారులకు పింఛను ఇస్తామని గతంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు హామీ ఇచ్చారని, దాన్ని నెరవేర్చాలని కోరినట్లు చెప్పారు.



గోతులతో నిండిపోయిన డీజీపురం రోడ్డు, మడుగును తలపిస్తోన్న ఏఎస్‌పేట రహదారి

రోడ్లపై గోతులు.. ప్రయాణం కుదుపులు

ఆర్అండ్‌బీ రహదారులు ఎంత దారుణంగా ఉన్నాయో ఈ రెండు చిత్రాలను చూస్తే అర్థమవు తుంది. అడుగుకొక గొయ్యి అన్నట్టు ఈ రోడ్లు తయారయ్యాయి. చిన్నపాటి వర్షానికే గోతుల్లో నీరు చేరి మడుగులను తలపిస్తోన్నాయి. కంచిలి మండ లం డోలగోవిందపురం ఆర్అండ్‌బీ రహదారి గోతులతో నిండిపోయింది. దీంతో నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అలాగే ఇచ్ఛాపురంలోని ఏఎస్‌పేట(బోర్డర్) ఆర్అండ్‌బీ రోడ్డు ప్రమాదకరంగా మారింది. వాహనదారులు గోతుల్లో పడి ప్రమాదాలకు గురౌతున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రయాణికులు చెబుతున్నారు.

- కంచిలి, ఇచ్ఛాపురం

ఆంధ్రజ్యోతి ఫోకస్

చెరువుకు గండిపడకుండా అడ్డుకట్ట

తాళ్లభద్ర (సోంపేట) : తాళ్లభద్ర గ్రామంలో వండాయి చెరువు గట్టుకు సంబంధించి గోడ ఇటీవల పడిపోయింది. ఇటీవల కురిసిన వర్షాలకు సునాముది చానల్ ద్వారా భారీగా వరదనీరు చేరుతుండడంతో చెరువు పూర్తిగా నిండిపోయింది, దీంతో గట్టు వద్ద నీరు పొంగి పొలాల్లోకి ప్రవహిస్తుండడంతో రైతులు అప్రమత్తమయ్యారు. స్థానిక నీటి సంఘం అధ్యక్షుడు ఉగ్రపల్లి మాధవరావు, ఎంపీటీసీ సభ్యుడు బిన్నాళ జగన్నాథం ఆధ్వర్యంలో తాత్కాలికంగా సిమ్మెంటు గోనెల్లో మట్టిని నింపి అడ్డుకునే ప్రయత్నం చేశారు. 50 సంవత్సరాల క్రితం నిర్మించిన సిమ్మెంట్ గోడ కొట్టుకుపోయిందని...సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్టు నీటి సంఘం అధ్యక్షుడు మాధవరావు తెలిపారు.


చెరువుగట్టు పూడ్చుతున్న గ్రామస్థులు

విద్యార్థుల వివరాలపై నివేదిక ఇవ్వండి

ఇచ్ఛాపురం: మండలం, మున్సిపాల్టీ పాఠశాలల్లో చదువుతున్న మైగ్రేట్ విద్యార్థు ల వివరాలపై నివేదికను రెండు రోజుల్లో అందజేయాలని సర్వశిక్షాభియాన్ ఏఎల్ఎస్‌సీఓ (ప్రత్యామ్నాయ పాఠశాలల సమన్వయకర్త) కో ఆర్డినేటర్ ఎం. మురళీకృష్ణ ఆదేశించారు. శుక్రవారం స్థానిక మండల విద్యావనరుల కేంద్రానికి ఆయన వచ్చారు. ఏపీజీఈఆర్, ఎన్ఎఎస్ (విద్యార్థి గణన) సర్వే సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల విద్యార్థులకు అందిస్తున్న విద్యపై ఐఈఆర్‌టీ స్పిందిని ఆయన ప్రశ్నించారు. వారికి మంచి విద్యను అందించటంతోపాటు అవసరాలను గుర్తించాలన్నారు. గుర్తించిన మైగ్రేట్ విద్యార్థుల వివరాలను అందజేయాలన్నారు. ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్ చిల్డ్రన్స్ ఐఎన్ఎఫ్‌ఓ వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.


మాట్లాడుతున్న మురళీకృష్ణ

బాహుదాకు జలకళ

ఇచ్ఛాపురం: పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు బాహుదానది జలకళతో కనిపిస్తోంది. ఎగువన ఒడిశాలో భారీ వర్షాలు కురుస్తుండటంతో నదికి వరద ఉధృతి నెలకొంది. దీంతో బెల్లుపడ రైతులతోపాటు ఈదుపురం తదితర ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ వరద నీరు పంట పొలాలలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆనందం వ్యక్తంచేస్తున్నారు. బాహుదానదితోపాటు పద్మపురం గెడ్డ, బీమ సముద్రం గెడ్డకు భారీగా వరద నీరు చేరింది.



వైద్య సమాచారం

● కంచిలి మండలం మఠంసరియా పల్లి పీహెచ్‌సీ పరిధిలోని భైరిపురం, పోలేరు, బెల్లుపడ గ్రామాల్లో శనివారం చందన్న సంచార వైద్య సేవలు అందించను న్నట్టు సంబంధిత అధికారులు తెలిపారు. రోగులను పరీక్షించి మందులు అందజేస్తామని, ఈసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గ్యాస్ సమాచారం

● సోంపేట శ్రీ సాయి ఏజెన్సీలో ఈ నెల 19 న గ్యాస్ బుకింగ్ చేసుకునే పట్టణ వినియోగదారులకు 20న, రూరల్ ప్రాంత వినియోగదారులకు 21న సిలిండర్లు పంపిణీ చేస్తామని ఏజెన్సీ ప్రతినిధులు తెలిపారు.

● ఇచ్ఛాపురం సిద్ధభైరవి గ్యాస్ ఏజెన్సీ ద్వారా కవిటి మండలంలోని రాజపురం, వింజగిరి, భైరిపురం, చండిపుట్టుగ, శిలగాం, కాజూరు, కరపాడు, హైవేలో శనివారం గ్యాస్ సరఫరా చేస్తామని ఏజెన్సీ ప్రతినిధి వెంకటేష్ తెలిపారు.

సినిమాలు

సోంపేట
శ్రీనివాస.. లై
శివ...... నేనే రాజు..నేనే మంత్రి

ఇచ్ఛాపురం
పూర్ణ ... నేనే రాజు నేనే మంత్రి
శ్రీమణికంఠ.. జయ జానకి నాయక

కవిటి
మహాలక్ష్మి.. నేనే రాజు నేనే మంత్రి
అశోక్...... లై

వినాయకుడి ఉత్సవాలకు శుభరాట

సోంపేట : మండలంలోని జింకభద్రలో వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు శుక్రవారం శుభరాట వేశారు. ప్రతి ఏడాదీ వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తుంటారు. ఈ ఏడాది కూడా చవితి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమయ్యారు.



ఉపాధ్యాయులు చేరక.. బోధన సాగక





ఉపాధ్యాయుడు లేక ఖాళీగా ఉన్న విద్యార్థులు

● కవిటి ఒడియా హైస్కూల్‌లో సిబ్బంది కొరత
● విద్యావలంటీర్లే దిక్కు

కవిటి మండల కేంద్రంలోని ఒడియా జిల్లా పరిషత్ హైస్కూల్‌ను సిబ్బంది కొరత వేధిస్తోంది. ఇక్కడ ఆరు నుంచి పదో తరగతి వరకు 111 మంది విద్యార్థులు చదువుతున్నారు. 9 మంది ఉపాధ్యాయులు అవసరం ఉండగా కేవలం ఒకేఒక్క ఉపాధ్యాయినితో బోధన నెట్టుకొస్తోన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ఉత్కళసమ్మె సంస్థతో పాటు గ్రామంలోని ఒడియా సంఘం ముగ్గురు విద్యావలంటీర్లను నియమించాయి. ఈ పాఠశా లకు ఐదు పోస్టులు మంజూరైనా చేరేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. దీంతో బోధన కుంటిపడింది. ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికైనా ఉపాధ్యాయులు చేరేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- కవిటి/రూరల్



విద్యా వలంటీరుతో తరగతి నిర్వహణ



విద్యార్థులకు షూలు అందజేస్తున్న గ్రామస్థులు

ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ బోధన

కవిటి : కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ బోధన అందుతుందని జగతి సర్పంచ్ జి.దాశరథి తెలిపారు. శుక్రవారం గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పెన్నులు, ఐడీ కార్డులు, షూలను ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి అందజేశారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ హాజరై మాట్లాడారు. ప్రైవేట్ విద్యార్థులు షూ, ఐడీ కార్డు, బెల్ట్ వేసుకొని స్కూళ్లకు వెళ్తున్నారని, వారికి తీసిపోని విధంగా ఒకటో తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులకు షూలు, ఐడీ కార్డులను హెచ్ఎం అందజేయడం అభినందనీయమ న్నారు. ప్రతిఒక్కరూ ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ ఛైర్మన్లు బి.కుషరాజు, పి.జగదీష్, ఎంపీటీసీ సభ్యుడు ఎం.వెంకటరావు, గ్రామపెద్దలు పి.వెంకటేశం, పి.నేతాజీ, డి.బాబూరావు, ఎస్.జయప్రకాష్, పి.బాలయ్య, పి.జోగయ్య, బి.గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

టెన్నీకాయిట్ పోటీలకు సోంపేట విద్యార్థులు

సోంపేట: రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ టెన్నీకాయిట్ పోటీలకు సోంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు కె.ఉమా, బి.రుక్మిణి, పి.నరేష్, డి.రాఖేష్ ఎంపికయ్యారు. ఈ నెల 19 నుంచి 21 వరకు అనంతపురం జిల్లా కదిరిలో జరగనున్న టెన్నీకాయిట్ పోటీల్లో ఈ విద్యార్థులు పాల్గొంటారని ప్రధానోపాధ్యాయుడు టి.జోగారావు తెలిపారు. వీరికి శిక్షణ ఇచ్చిన పీడీ తవిటయ్యను అభినందించారు.

చంద్రన్న బీమా పంపిణీ



రమణమూర్తికి నగదు అందిస్తున్న దృశ్యం

భైరిపురం(కవిటి రూరల్): పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం చంద్రన్న బీమా పథకం ప్రవేశపెట్టిందని ఏఎంసీ వైస్‌ఛైర్మన్ ఎస్‌వీ రమణ తెలిపారు. భైరిపురానికి చెందిన గొనప పుష్పలత మృతి చెందడంతో నామినీగా ఉన్న ఆమె భర్త రమణమూర్తికి చంద్రన్న బీమా ద్వారా తక్షణ సాయం రూ.5వేలు శుక్రవారం అందజేశారు. మిగిలిన రూ.25వేలు బ్యాంకు ఖాతాలో జమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో తెలుగు యువత నాయకుడు కడియాల వెంకటరావు, బీమామిత్ర కుమారి, పుల్లట రాజు, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి





రుషికుద్దలో రైతుల దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు, కేశుపురంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సు

కేశుపురం(ఇచ్ఛాపురం రూరల్): రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో నిర్వహిస్తున్న సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి సవరమ్మ తెలిపారు. శుక్రవారం కేశుపురంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీపీ దక్కత ఢిల్లీరావు హాజరయ్యారు. భూ సమస్యలు ఉంటే రైతులు దరఖాస్తులు చేసుకోవాలని, అధికారులు పరిశీలించి తక్షణమే పరిష్కరిస్తారని ఆయన తెలిపారు. అడంగళ్, 1బీ, సర్వే నెంబర్లు తప్పుగా ఉంటే సరి చేస్తారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.సురేష్, సర్పంచ్ ఎన్.చంద్రయ్య, ఎం.వీరాస్వామి డి.కామేష్, వీర్వో యు.రాజు, బి.మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

సోంపేట: మండలంలోని రుషికుద్దలో శుక్రవారం రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం నిర్వహించారు. ఇన్‌చార్జి తహసీల్దార్ ఆర్.శ్రీనివాస్‌రావు పాల్గొని భూ సమస్యలపై రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. భూ సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమం చక్కని వేదిక అని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ కృష్ణమూర్తి, రాజశేఖర్ పాల్గొన్నారు.

అధికారుల ఫోన్‌నెంబర్లు

తహసీల్దార్:
ఆర్.గోపాలరత్నం 9441852965
ఎంపీడీవో:
సీహెచ్ మల్లేశ్వరరావు 8121644667
పంచాయతీరాజ్ ఏఈ
సీహెచ్ సూర్యారావు 9441853963
ఈవోపీఆర్‌డీ
ఎన్.రాజేంద్రప్రసాద్ 8985922599
ఏవో వ్యవసాయశాఖ
పి.శ్రీదేవి 8886612655
సోంపేట సీహెచ్‌సీ సూపరిండెంటెంట్
లక్ష్మీనారాయణ 9652592590
పశు వైద్యాధికారి
కె.నాగశివకుమార్ 9640990506
హౌసింగ్ ఏఈ
కేవీ రమణరావు 7093930231
మండల విద్యాశాఖాధికారి
జోరాడు 8985008903
ఏఈఈ (ఆర్అండ్‌బీ)
ఈ.రవికాంత్ 9440459129
ఏఈ (విద్యుత్‌శాఖ)
కోటేశ్వరరావు 9440812436
హెచ్‌వో(హార్టికల్చర్)
భరణి 8187890299
ఏపీవో (ఎన్ఆర్‌జీఎస్)
నాగరాజు 8790008376
ఎంసీవో(సాక్షరభారత్)
ఎం.శంకరరావు 9000051045
ఏఈ (నీటిపారుదలశాఖ)
జి.సంతోష్‌కుమార్ 9100120643
సీడీపీవో రంగలక్ష్మి 9441178864
ఏసీడీపీవో మాధవిలత 8019613696
ఉద్దానం, ఏఈ రమేష్‌బాబు 8886332106

(సోంపేట)



చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరి

ఇచ్ఛాపురం: మీజిల్స్(తట్టు), రూబెల్లా నివారణకు పిల్లలకు తప్పనిసరిగా ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని కొళిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు నందికి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక శాంతినికేతన్ పాఠశాలలో 487 మంది విద్యార్థులకు, జ్ఞానభానతిలో 1200 మంది విద్యార్థులకు ఎంఆర్ టీకా వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంఆర్ టీకాతో మీజిల్, రూబెల్లా వ్యాధులు దరి చేరవన్నారు. తొమ్మిది నెలల చిన్నారి నుంచి 15 ఏళ్ల పిల్లల వరకూ ఈ వ్యాక్సిన్ వేయించాలన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాలల ఛైర్మన్లు దక్కత కృష్ణమూర్తిరెడ్డి, జోహర్‌ఖాన్, వైద్య సిబ్బంది ఈవో బెన్నుబాబు, శ్యామ్‌సుందర్, సూపర్‌వైజర్లు సుహాసిని, సరోజిని, ఉపాధ్యాయులు కేసీ పూరి, రోజారమణి , ఐబీ పండా, అశోక్‌కుమార్, జోష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు




అదృష్టసంఖ్యలు : 1,8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. ప్రియతముల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. ఇంట్లో వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సోదరీ, సోదరుల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రవాణా, ఏజెన్సీలు, స్టేషనరీ, బోధన రంగాల వారు చేపట్టిన పనులు పూర్తిచేస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.



మిథునరాశి: (మే21-జూన్21): ఆర్థిక విషయాలకు సంబంధించి ఒక సమాచారం కలవరపెడుతుంది. సన్నిహితులకు డబ్బు సర్దుబాటు చేయాల్సి వస్తుంది. రుణాలు, పెట్టుబడుల కోసం చేసే ప్రయాణాలు, చర్చలు ఫలిస్తాయి.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. ఆర్థిక వ్యవహారాల్లో సంకల్పం నెరవేరుతుంది. అనుకున్న నిధులు సకాలంలో చేతికి అందుతాయి. లక్ష్యాలు సాధిస్తారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. గ్రానైట్, ఫొటోగ్రఫీ, టెక్స్‌టైల్స్, బోధన రంగాల వారికి సంకల్పం నెరవేరుతుంది. ఏదో తెలియని వెలితి మనసును బాధిస్తుంది.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఆర్థిక వ్యవహారాలు అశాంతికి కారణం అవుతాయి. సన్నిహితులకు సంబంధించి రహస్య సమాచారం తెలుసుకుంటారు. ప్రదర్శనలు, ఉత్సవాల్లో పాల్గొంటారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. ఉద్యోగ, వ్యాపారాల్లో సన్నిహితుల సహకారం లోపిస్తుంది. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. భవిష్యత్ గురించి వ్యూహరచన చేస్తారు. వృత్తికి సంబంధించిన సమావేశాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. పన్నుల వ్యవహారాలు ఇబ్బంది పెడతాయి. పాత వస్తువుల రవాణాకు అనుకూలం. గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పెట్టుబడులు, పందాలు, పోటీల్లో నష్టం సంభవం. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. సన్నిహితుల సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో అనుకున్న పనులు పూర్తి చేస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. వృత్తిపరమైన శిక్షణలో పాల్గొనేందుకు అనుకూలం. కృషి రంగంలో కొత్త అనుబంధాలు ఏర్పడతాయి. విద్య, సృజనాత్మకరంగాల వారికి అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

హై హై.. వైఫై

(మొదటి పేజీ తరువాయి)

ఇంజనీరింగ్ కాలేజీల్లో వైఫై బిగింపు పనులు ఎల్‌ఎండ్‌టీ కంపెనీ ద్వారా చేస్తోంది. విద్యార్థుల అవసరాల దృష్ట్యా తొలివిడతగా కాలేజీలను బీఎస్ఎన్ఎల్ ఎంచుకుంది. వీరికి అరగంట పాటు ఉచిత సేవలు అందిస్తే ఆ తర్వాత పడే ఛార్జీల ద్వారా లాభాలు కూడా వస్తాయనే ఉద్దేశంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా సేవలు విస్తృతం చేయాలని సంకల్పించింది. అందులో భాగంగా దూసి, కళ్లేపల్లి, గుళ్లసీతారాంపురం, జి.సిగడాం గ్రామాల్లో వైఫై సేవలను అందుబాటులో కి తీసుకురానుంది. ప్రజల నుంచి 3జీ, 4జీ సేవల కోసం డిమాండ్ వస్తుండడంతో ఇక్కడ ఉచిత వైఫై సేవలు అందించాలని అధికారులు నిర్ణయించారు. ప్రస్తుతం ఉచిత వైఫై కోసం ఎల్‌అండ్‌టీ కంపెనీ భూగర్భ కేబుల్స్‌తో పాటు ఇతరత్రా సాంకేతిక యంత్రాల ఏర్పాటులో నిమగ్నమై ఉంది. వచ్చేనెల ఒకటి నుంచి వైఫై సేవలు అందించనుంది. అరగంటపాటు వైఫై సేవలను ఎవరైనా ఉచితంగా వాడుకోవచ్చు. ఆ తర్వాత డేటాకు ఛార్జీలు వర్తిస్తాయి. ఈఛార్జీల టారిఫ్‌ను త్వరలో బీఎస్ఎన్ఎల్ అధికారులు ప్రకటించనున్నారు. ఆయా కేంద్రాల వైఫై పాస్‌వర్డ్‌లను కూడా వెల్లడించనున్నట్టు అధికారవర్గాలు తెలిపాయి. ఒక్కో కేంద్రంలో వైఫై పరికరాల ఏర్పాటుకు బీఎస్ఎన్ఎల్ రూ.6 లక్షలు వెచ్చిస్తోంది. ఈ లెక్కన జిల్లావ్యాప్తంగా రూ.42 లక్షలు ఖర్చుచేస్తోంది. వైఫై అమల్లోకి వచ్చిన తర్వాత ఎంతమంది వినియోగించుకుంటున్నారనే లెక్కలను పరిశీలించి ఆతర్వాత మరింత డేటా వేగంగా వచ్చేలా యాక్టివ్ పాయింట్లు పెంచనున్నారు.

● ఆలయాలు.. బస్టాండ్‌లలోనూ...

మలిదశలో డిసెంబర్‌లో శ్రీకాకుళం పట్టణంలోని రిమ్స్ ఆస్పత్రి, ఆర్ట్స్‌కాలేజీ, ఆర్టీసీ బస్టాండ్, ఎచ్చెర్లలోని అంబేద్కర్ యూనివర్సిటీ, రాజాం బస్టాండ్, నరసన్నపేట ఆర్టీసీ కాంప్లెక్స్, నరసన్నపేట మార్కెట్ ఏరియా, పలాస బస్టాండ్, సోంపేట పట్టణం, పాతపట్నం తదితర పది ప్రదేశాల్లో వైఫైను అందుబాటులోకి తీసుకురానుంది. ప్రముఖ ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతాలైన అరసవల్లి ఆలయం, బారువ బీచ్ వద్ద కూడా వైఫైని ప్రవేశపెట్టనున్నారు. ఈ ప్రతిపాదనలను జిల్లా బీఎస్ఎన్ఎల్ కార్యాలయ అధికారులు విజయవాడలోని సంస్థ ఛీఫ్‌జనరల్ మేనేజర్‌కు పంపించారు. ఈప్రక్రియ పూర్తయిన తర్వాత దశలో ప్రభుత్వ కార్యాలయాలు, ఆస్పత్రులు, కాలేజీలు, ఇతర ప్రాంతాల్లో వైఫై సేవలను అందించడానికి బీఎస్ఎన్ఎల్ ప్రయత్నాలు చేస్తోంది.



శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్

పరిశ్రమల శాఖ అధికారులకు తీపికబురు

● ఇతర శాఖల విధుల నుంచి మినహాయింపు

● ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం



శ్రీకాకుళం సిటీ: పరిశ్రమలశాఖలో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులకు ప్రయోజనం చేకూర్చే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుంది. ఈ శాఖకు చెందిన అధికారులు ఇతరశాఖలకు చెందిన విధులను కేటాయించకూడదని ఆదేశిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈమేరకు ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి సాల్మన్ ఆరోఖ్యరాజ్ ఉత్తర్వులు జారీచేశారు. పరిశ్రమలశాఖ అధికారులు తమ మాతృశాఖకు చెందిన విధులు తప్ప వేరే పనులు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. నిరుద్యోగ యువత, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు ఆకర్షించేవిధంగా చూడడం మినహా మిగతా విధుల జోలికి పోవద్దని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈమేరకు కలెక్టర్ చర్యలు తీసుకోవాలని, వారికి ఇతర విధులు కేటాయించకుండా చూడాలని సూచించారు. ప్రస్తుతం పరిశ్రమల శాఖ అధికారులకు ఇతర ప్రభుత్వ శాఖల విధులను కేటాయించడంతో పాటు కొన్ని మండలాలకు ఈ శాఖకు చెందిన అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమిస్తున్నారు. దీనివల్ల పరిశ్రమలశాఖ పనితీరు క్షీణిస్తోందని అభిప్రాయపడ్డారు. ప్రధానంగా పారిశ్రామికరంగంలో వెనుకబడిన శ్రీకాకుళం జిల్లాలో ఈ పరిస్థితి ఎక్కువగా కనిపిస్తోందన్నారు. ఇప్పుడిప్పుడే పరిశ్రమలు జిల్లాలో నెలకొల్పుతున్నందున ఆ శాఖకు చెందిన అధికారులు పూరిస్థాయిలో వాటి వ్యవహారాలను పర్యవేక్షించే వెసులుబాటు కల్పిచారు. పరిశ్రమలశాఖ అధికారులకు ఇతర విధులను నిషేధిస్తూ తీసుకున్న ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఆ శాఖలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

వర్షం... హర్షం



(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతాల్లో వర్షతీవ్రత అధికంగా ఉంది. కాలువలు పొంగి ప్రవహించాయి. పలుచోట్ల రోడ్లు కోతకు గురయ్యాయి. శ్రీకాకుళం నగరంలో కాలువలు పొంగి ప్రవహించాయి. అన్నివర్గాల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. హడ్కోకాలనీ, బావాజీనగర్, పెట్రోమాక్స్ వీధి, ఆర్టీసీ కాంప్లెక్స్, పశుసంవర్థక కార్యాలయ ప్రాంగణం, దమ్మలవీధి, బలగ, ఇలిసిపురం తదితర ప్రాంతాలు జలమయమయ్యాయి. అల్పపీడనం నేపథ్యంలో అధికారుల ముందస్తు హెచ్చరికలతో మత్స్యకారులు వేటకు దూరంగా ఉన్నారు. శనివారం భారీ వర్షాలు కురుస్తాయనే వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో యంత్రాంగం అప్రమత్తంగా ...ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ధనుంజయరెడ్డి ఆదేశించారు. గత మూడునాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నదులు, కాలువలు పొంగిప్రవహిస్తున్నాయి. చెరువులు నిండుకుండలను తలపిస్తున్నాయి. దీంతో అన్నదాతల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. వరినాట్లకు వర్షాలు ఎంతగానో ఉపకరిస్తాయని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



నగరంలో వర్షపునీటితో కలిసి ప్రవహిస్తోన్న మిర్తిబట్టి కాలువ

ఇదీ వర్షపాతం

మండలం...	మిల్లీమీటర్లలో
వంగర :	15.2
రేగిడి ఆమదాలవలస:	7.4
రాజాం :	14.2
జి.సిగడాం :	12.4
లావేరు :	10.2
రణస్థలం :	26.2
ఎచ్చెర్ల :	10.4
పొందూరు :	3.6
సంతకవిటి :	5.4
బూర్జ :	4.0
పాలకొండ :	11.2
సీతంపేట :	15.2
భామిని :	31.6
కొత్తూరు :	14.4
హిరమండలం :	17.0
సరుబుజ్జిలి :	4.2
ఆమదాలవలస :	13.8
శ్రీకాకుళం :	24.2
గార :	5.2
పోలాకి :	28.6
నరసన్నపేట :	14.2
జలుమూరు :	4.2
సారవకోట :	9.6
పాతపట్నం :	11.6
మెళియాపుట్టి :	10.8
టెక్కలి :	8.4
కోటబొమ్మాళి :	10.2
సంతబొమ్మాళి :	4.8
నందిగాం :	10.6
వజ్రపుకొత్తూరు :	24.6
పలాస :	17.4
మందస :	22.2
సోంపేట :	22.2
కంచిలి :	20.2
కవిటి :	19.4
ఇచ్ఛాపురం :	12.2
ఎల్ఎన్‌పేట :	19.6

పంతులపేట పాఠశాలకు అవార్డు

● త్వరలో అందజేయనున్న ప్రధాని

ఆమదాలవలస: శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మున్సిపాల్టీలోని పంతులపేట పురపాలక సంఘం ప్రాథమిక పాఠశాల స్వచ్ఛభారత్ అవార్డుకు ఎంపికైంది. దేశంలో 175 పాఠశాలలను ఎంపిక చేయగా...జిల్లా నుంచి ఎంపికైన ఏకైక పాఠశాల ఇదే కావడం గమనార్హం. గతంలో ఇక్కడ హెచ్‌ఎంగా పనిచేసిన సీపాన కృష్ణమూర్తి కృషిఫలితంగానే ఇది సాధ్యమైంది. జూన్‌లో జిల్లావ్యాప్తంగా పర్యటించిన విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యులు ఇక్కడి పరిస్థితులను అధ్యయనం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదించారు. పురస్కారంతో పాటు రూ.50 వేల నగదును ఢిల్లీలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ అందించనున్నారు. పురస్కారానికి ఎంపిక కావడంపై మున్సిపల్ ఛైర్‌పర్సన్ తమ్మినేని గీత, కౌన్సెలర్ భారతి, డీవీ రమణమూర్తి తదితరులు ఆనందం వ్యక్తం చేశారు.

అధికారుల పేరుతో భారీగా వసూళ్లు

కొత్తూరు: వైఆర్‌పేట నిర్వాసిత గ్రామంలో అధికారుల పేరుతో కొంతమంది భారీగా వసూళ్లకు పాల్పడుతున్న విషయం చర్చనీయాంశమైంది. నిర్వాసిత గ్రామంగా గుర్తించినప్పటికి ఇంతవరకూ ఇళ్ల నష్టపరిహారం, యూత్ ప్యాకేజీలు చెల్లించలేదు.. జాబితాల్లో పేర్లు చేర్పిస్తామంటూ గ్రామానికి చెందిన కొంతమంది నిర్వాసితుల నుంచి వసూళ్లు చేస్తున్నట్టు తెలుస్తోంది. శ్రీకాకుళంలో ఉన్న యూనిట్ -3 అధికారులకు అధిక మొత్తంలో అందించాలని...డబ్బులు ముట్టజెప్పిన వారికే ప్యాకేజీ వర్తిస్తుందని నమ్మబలుకుతూ ఈ వసూళ్లు చేస్తున్నట్టు తెలుస్తోంది. అధికారుల పేరుతో కలెక్షన్లు చేయడం..ఇవ్వనివారిపై దురుసుగా ప్రవర్తించడం వంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. దీనిపై ఉన్నతాధికారులు దృష్టిసారించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

జంబ్లింగ్ వర్డ్స్

1. LBOD ▸..........
2. SGNI ▸..........
3. FTLI ▸..........
4. CPYO ▸..........

జంతర్‌మంతర్

1. విలయంద్యా ▸..........
2. వేశంమాస ▸..........
3. కాగారారం ▸..........
4. వాదేయంల ▸..........


చెప్పగలరా?

ఆదిలో ఉన్నా
కానీ మదిలో లేను
యుగంలో ఉన్నా
కానీ సగంలో లేను
నీవులో ఉన్నా కానీ నీరులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

సూక్తి

తెలియని విషయం గురించి మాట్లాడటం అంటే - నీ అవివేకాన్ని బయటపెట్టుకోవడమే!

చుక్కలు కలపండి







ఇంటి పండుగైనా.. బంధువుల ఇంట వేడుకైనా.. నలుగురు కలిసిన ఏ వేళైనా.. ఫొటో క్లిక్‌మంటుంది. అందమైన జ్ఞాపకం కెమెరా కన్నుల్లో మరింత అందంగా ముస్తాబవుతుంది. ఎన్నో భావాలకు, మరెన్నో మధురానుభూతులకు సాక్ష్యంగా నిలిచేది ఫొటో. ప్రకృతి అందాలు, పక్షుల సోయగాలు, సెలయేళ్ల హొయలు, నదీనదాల పరవళ్లు, ఆకాశ అద్భుతాలు, నేలమ్మ ఆనందాలు.. అన్నింటినీ ఇట్టే బంధించేస్తుంది కెమెరా. ఇప్పుడెందుకు ఫొటో ముచ్చట్లు అంటే.. ఈ రోజు 'ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం'!

సెల్ఫీ.. సెన్సేషన్ సృష్టించినా.. గ్రూపీ.. గ్రూపులు కట్టినా.. ఫొటోకు సాటి రావు. మానవ జీవితంలో ఫొటోగ్రఫీకి విడదీయలేని అనుబంధం ఉంది. దానికి శతాబ్దాల చరిత్ర ఉంది. 18వ శతాబ్దంలో పారిస్‌లో నలుపు, తెలుపులతో ప్రారంభమైన ఫొటోగ్రఫీ కాలక్రమంలో రంగులు అద్దుకుంటూ కొత్తపుంతలు తొక్కుతోంది.

రెండు గ్రీకు పదాల కలయికే 'ఫొటోగ్రఫీ'. ఫొటో అంటే కాంతి, గ్రఫీ అంటే గీయడం అని అర్థాలు. 'ఫొటోగ్రఫీ' అంటే.. కాంతితో చిత్రాన్ని గీయడం.

ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జె.ఎమ్. డాగ్యూరే, జోసెఫ్ నైస్‌ఫోరెలు 1837లో 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను ప్రపంచానికి పరిచయం చేశారు. 'ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్' డాగ్యూరే రూపొందించిన 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను అధికారికంగా గుర్తించింది. ఆ తర్వాత 1839, ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం 'ఫొటోగ్రఫీ ప్రాసెస్' పేటెంట్ హక్కులను సొంతం చేసుకుని, ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందించింది. అందుకే ప్రతి ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం జరుపుతున్నారు.

మనదేశంలో 1857 వరకు ఫొటోగ్రఫీ అందుబాటులోకి రాలేదు. 1977 ముందు వరకు బ్రిటీష్ వాళ్లు, జమీందారులు, సిపాయిలు మాత్రమే ఫొటోలు తీసుకునేవారు. ఆ తర్వాత ఇది సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. లాలా దీనదయాళ్ భారత్‌లో తొలిసారిగా 'ఫొటోగ్రఫీ'కి శ్రీకారం చుట్టారు.

1860లో నలుపు, తెలుపు రంగుల ఫొటోలు కాస్త రంగుల్లోకి మారిపోయాయి. జేమ్స్ క్లార్క్ మ్యాక్స్‌వెల్ 'కలర్ ఫొటో'లకు ప్రాచుర్యం తెచ్చాడు.

- 1988లో మొదటి డిజిటల్ కెమెరా (ఫ్యుజీ డీఎస్-1పీ) అందుబాటులోకి వచ్చింది. ఫొటోను కంప్యూటరైజ్డ్ ఫైల్‌లో నిక్షిప్తం చేసుకునే సౌకర్యం వచ్చింది.
- మొదటి డిజిటల్ కెమెరాలో 1.4 మెగా పిక్సల్స్ మాత్రమే ఉండేది. ఆ కెమెరా ధర 10 వేల డాలర్లు.

స్మార్ట్ ఫోన్ రాక ముందు... ఎంతోమంది మెడలో కెమెరా వేసుకుని, లెన్స్ జూమ్ చేస్తూ.. తమకు ఇష్టమైన వాటిని ఫొటోలు తీస్తుండేవారు. అదో గొప్ప కళగా భావించేవారు. రాను రాను జనాలు కెమెరాలు కొనడం మానేశారు. కానీ ఆనాటి తరం కెమెరాల నుంచి ఈ నాటి అత్యాధునిక కెమెరాల వరకు అన్నింటికి చోటు కల్పిస్తూ హర్యానాలోని చక్కర్‌పూర్‌లో 'వింటేజ్ కెమెరా మ్యూజియం' ఇటీవలే ప్రారంభమంది. మనదేశంలోనే ఇది అతి పెద్దది కావడం విశేషం. దాదాపు ఇందులో 700 కెమెరాలు ప్రదర్శనకు ఉంచారు. 100 ఏళ్ల నాటి కెమెరాలను కూడా ఇక్కడ చూడొచ్చు. ఆదిత్యా ఆర్య అనే ఫొటోగ్రాఫర్ వీటిని సేకరించారు.




ప్రపంచంలోనే అతి ఎక్కువ ధర పలికిన కెమెరా 'డాగ్యురే టైప్'. ఇది 168 సంవత్సరాల క్రితం నాటిది. దీని ధర దాదాపు లక్షా ముప్పై రెండు వేల డాలర్లు కావడం విశేషం.

ఔనా!



కాకుల గుంపును 'మర్డర్' అంటారు.

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



ఉరుములకు ఆడవారి కన్నా మగవారే 5 రెట్లు ఎక్కువ ఉలిక్కిపడతారు.

టంగ్ ట్విస్టర్స్

1. How many yaks could a yak pack pack if a yak pack could pack yaks?
2. There's a sandwich on the sand which was sent by a sane witch.
3. There was a little witch which switched from Chichester to Ipswich.


నవ్వుల్ నవ్వుల్

టీచర్ : ఏమ్మా! రాణీ! స్కూలుకు ఇంత ఆలస్యంగా వచ్చావేమిటి?
రాణి : మా నాన్నగారు రోడ్డు చూసుకుంటూ వెళ్లమన్నారు టీచర్! రోడ్డంతా చూస్తూ వచ్చేసరికి ఈ సమయమైంది.
టీచర్ : !!!!!!!!!



music sound voice sports
editing reports weather announce

క్రాస్ వర్డ్



జవాబులు

చెప్పగలరా? : ఆయువు
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BOLD 2. SIGN 3. LIFT 4. COPY
జంతర్‌మంతర్ : 1. విద్యాలయం 2. సమావేశం 3. కారాగారం 4. దేవాలయం

అక్టోబరులో బీచ్ ఫెస్టివల్

● కె-మత్స్యలేశం బీచ్‌లో కనీస సౌకర్యాల కల్పన
● కలెక్టర్ ధనుంజయరెడ్డి

కె-మత్స్యలేశం(గార) : కె-మత్స్యలేశం(కళింగపట్నం పోర్టు) పరిధిలోని బీచ్‌ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ కె.ధనుంజయరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన రెవెన్యూ, పర్యాటక శాఖల అధికారులతో కలిసి ఈ బీచ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విశాలమైన, ప్రకృతి సిద్ధమైన ఈ బీచ్ పర్యాటక అభివృద్ధికి అనువుగా ఉందన్నారు. పర్యాటకుల సౌకర్యార్థం బీచ్‌లో ఎల్ఈడీ బల్బులు, బెంచీలు, చెత్తబుట్టలు ఏర్పాటు చేయించాలని జిల్లా పర్యాటకాధికారి నారాయణరావును కలెక్టర్ ఆదేశించారు. అనంతరం బీచ్‌లో పర్యాటక శాఖ నిర్మించిన కాటేజీని కూడా కలెక్టర్ పరిశీలించి యాత్రికులకు అందిస్తున్న సౌకర్యాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

● స్వచ్ఛభారత్ నిర్వహించండి..

బీచ్‌ను సందర్శించే పర్యాటకులను ఆకర్షించేందుకు స్వచ్ఛభారత్ నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. అక్టోబర్‌లో ఇక్కడ బీచ్ ఫెస్టివల్ నిర్వహించనున్నామని, అప్పటికి అందంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. చెత్తా, చెదారాలను తొలగించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని సూచించారు. టెక్ మహీంద్ర రూ.300 కోట్లతో చేపట్టనున్న రిసార్ట్‌కు కేటాయించిన స్థలాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు.

● కేజీజే కాలేజీ పరిశీలన..

అనంతరం కలెక్టర్ కేజీజే కాలేజీని పరిశీలించారు. దశాబ్దాల కిందట నిర్మించిన ఈ కళాశాల, లేబరేటరీ భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయని, తరగతుల నిర్వహణకు ఇబ్బందిగా ఉన్నందున వీటిని పడగొట్టించాలని పంచాయతీ దత్తతదారులు కెప్టెన్ మైలిపిల్లి జనార్దనరావు, సర్పంచ్ లక్ష్మీ జనార్దనరావు, గ్రామ పెద్దలు కలెక్టర్‌ను కోరారు. కళాశాల తరగతుల నిర్వహణ, విద్యార్థుల సంఖ్య, తరగతి గదులు, ఇతర మౌలిక సదుపాయాలను ప్రిన్సిపాల్ దుప్పల జగన్నాథరావును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఆయన వెంట తహసీల్దార్ ఎ.సింహాచలం, ఆర్‌వీఎం ఈఈ పి.సుగుణాకరరావు, ఆర్ఐ రామకృష్ణ, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

అభివృద్ధి పనులు పూర్తిచేయండి

● ఎస్‌డీపీ నిధుల సమీక్షలో కలెక్టర్ ధనుంజయరెడ్డి
● మందగమనంపై తీవ్ర అసంతృప్తి

శ్రీకాకుళం సిటీ : ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ (ఎస్‌డీపీ) నిధులతో చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేయాలని కలెక్టర్ కె.ధనుంజయరెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఆయన.. తన చాంబర్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర నిధులు నిర్ణీత గడువులోగా ఖర్చు చేయాలన్నారు. లేనిపక్షంలో ఇతర జిల్లాలకు మళ్లే అవకాశం ఉందన్నారు. అలా అయితే అధికారుల అసమర్థతగా పరిగణించాల్సి ఉంటుందని హెచ్చరించారు. జిల్లాలో 3683 పనులు మంజూరుచేయగా ఇప్పటి వరకు 1439 మాత్రమే పూర్తికావడంపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్‌డీపీ కింద రూ.184.77కోట్లు మంజూరు కాగా ఇప్పటివరకు రూ.106.84 కోట్లు ఖర్చు చేశామని అధికారులు ఆయనకు వివరించారు. ఈ పనుల నిర్వహణలో పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరా విభాగాలు వెనుకబడి ఉండడంపై కలెక్టర్ ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. టెక్కలి, శ్రీకాకుళం రెవెన్యూ డివిజన్లలో పనులు మందకొడిగా సాగుతున్నాయని, త్వరితగతిన పూర్తిచేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మత్స్యకారులకు బోట్ల పంపిణీ సెప్టెంబర్ నెలాఖరునాటికి పూర్తిచేయాలని సూచించారు. వ్యవసాయ యాంత్రీకరణ కోసం మంజూరుచేసిన నిధులు డిసెంబర్ లోగా ఖర్చు చేయాలన్నారు. ఆయా శాఖలకు మంజూరు చేసిన ఎస్‌డీపీ నిధులకు సంబంధించిన అనుమతుల కోసం తక్షణమే ముఖ్యప్రణాళికాధికారికి ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో సీపీవో శివరామ్‌నాయకర్, మత్స్య శాఖ డీడీ డా.వీవీ కృష్ణమూర్తి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ రవి, వ్యవసాయ శాఖ జేడీ రామారావు, ఉద్యానవన శాఖ ఏడీ రహీం, ఏపీఎంఐపీ పీడీ జమదగ్ని, ఏపీ ఎస్ఐడీసీ, పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.


సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్

హర్షాతిరేకాలు

● ఎస్ఎస్ఏ కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనాల పెంపు
● జిల్లాలో వెయ్యిమందికి లబ్ధి

(శ్రీకాకుళం సిటీ)

సర్వశిక్షఅభియాన్(ఎస్ఎస్ఏ)లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, పార్ట్‌టైం ఉద్యోగులకు వేతనాలు పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఆ వర్గాల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. పెంచిన జీతాలు ఆగస్ట్ 1 నుంచి అమలులోకి వస్తాయని ఉత్తర్వుల్లో పొందుపరిచారు. మండలాల్లో పనిచేస్తున్న ఎంఐఎస్ కోఆర్డినేటర్లకు రూ. 15వేలు, డేటాఎంట్రీ ఆపరేటర్లు, అకౌంటెట్లు, క్లస్టర్ రిసోర్స్‌పర్సన్లకు (సీఆర్‌పీలు) రూ.15 వేలు, డీఎల్ఎంటీ అండ్ ఐఈఆర్‌టీలకు రూ. 17,500, పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లకు రూ. 12వేలు, మెసేంజర్లకు రూ.12వేలు ఇవ్వనున్నారు. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లకు రూ. 25 వేలు నుంచి రూ.27,755, కేజీబీవీ సీఆర్‌టీలకు రూ.19 వేల నుంచి రూ.21,555, వంటమనిషి, అటెండర్, స్వీపర్, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ.12 వేలు చెల్లించనున్నారు. కేజీబీవీ ఏఎన్ఎంలకు రూ.17,755 నుంచి రూ. 21,755కు పెంపుదల చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ తాజా పెంపుదలతో జిల్లాలో సర్వశిక్ష అభియాన్‌లో కాంట్రాక్ట్, పార్ట్ టైం, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు, కేజీబీవీ ఉద్యోగుల మొత్తం వెయ్యిమందికి లబ్ధిచేకూరనుంది. చాలా ఏళ్లుగా అతితక్కువ వేతనాలతో పనిచేస్తున్న ఎస్ఎస్ఏ కాంట్రాక్ట్ ఉద్యోగులకు వేతనాలు పెంపుదలపై ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం, వివిధ ఉపాధ్యాయ సంఘ నేతలు హర్షం ప్రకటించారు.



భోగాపురం పరిహారంపై
కొవ్వాడ గ్రామస్థుల ఆరా

భోగాపురం: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ బాధిత రైతులకు ఏవిధంగా పరిహారం అందజేశారో కొవ్వాడ గ్రామస్థులు ఆరా తీశారు. శుక్రవారం వారు భోగాపురంలో తహసీల్దార్ లక్ష్మారెడ్డిని కలిశారు. కొవ్వాడలో అణు విద్యుత్ కర్మాగారానికి సంబంధించి తమ భూములు తీసుకుంటున్నారని చెప్పారు. డీ పట్టా, జిరాయితీకి ఒకేవిధంగా ఎకరాకి రూ.18లక్షలు పరిహారం అందజేస్తామంటున్నారన్నారు. అయితే ఇక్కడ తీసుకున్న భూములకు మంచి ప్యాకేజీ ఇస్తున్నట్టు తెలిసిందని, ఇది ఎంత వరకు వాస్తవమని అడిగారు. అనంతరం వారు విలేఖరులతో మాట్లాడుతూ ఇక్కడిలాగే పరిహారం కొవ్వాడ గ్రామస్థులకు పరిహారం అందజేసేటట్టు అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.


తహసీల్దార్ లక్ష్మారెడ్డిని కలిసిన కొవ్వాడ గ్రామస్థులు

అర్హులకు ఇళ్లు కేటాయించండి

● కలెక్టర్‌ను కోరిన మాజీ ఎంపీ విశ్వనాథం

శ్రీకాకుళం సిటీ : హుద్‌హుద్ ఇళ్ల కేటాయింపులో అర్హులకందేలా చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీ డా.కణితి విశ్వనాథం శుక్రవారం కలెక్టర్ ధనుంజయరెడ్డిని కోరారు. ఈ మేరకు ఆయనకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విశ్వనాథం మాట్లాడుతూ ఇళ్ల కేటాయింపులో జన్మభూమి కమిటీల హవా కొనసాగుతోందని, దీంతో వారు అనుకూలురుకే ఇళ్లను కేటాయించేలా చూస్తున్నారని ఆరోపించారు. ఏ రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులైన లబ్ధిదారులకు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. పలాస-కాశీబుగ్గ, వజ్రపుకొత్తూరు తీరప్రాంత గ్రామాల్లో నిర్మించిన ఇళ్లలో కూడా రాజకీయప్రమేయం ఉందన్నారు. ఉద్దానం ప్రాంతంలోని కిడ్నీ బాధితుల కోసం నిధులు కేటాయించాలని కోరారు. వంశధార, బాహుదా నది అనుసంధానంతో పలాస నుంచి మందస వరకు రైతులకు ఎంతో ఉపయోగం ఉంటుందని, వంశధార, మహేంద్రతనయ నదులను అనుసంధానించడంతో మందస నుంచి ఇచ్ఛాపురం వరకు అన్నదాతలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. జిల్లా ప్రజలకు నీటి ఇబ్బందులు తప్పేలా ప్రణాళికలు రచించాలని కలెక్టర్‌ను కోరారు. ఆయన వెంట బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పైడి వేణుగోపాలం, దుప్పల రవీంద్రబాబు, పాలవలస వైకుంఠం, సంపతిరావు భాస్కరరావు, అట్టాడ రవిబాబ్జీ తదితరులు ఉన్నారు.

22న కోటబొమ్మాళి మండల సర్వసభ్య సమావేశం

కోటబొమ్మాళి: ఈనెల 22వ తేదీన మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ తర్ర రామకృష్ణ అధ్యక్షతన జరగనున్నట్లు ఎంపీడీవో ఎం.రేణుక శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు హాజరుకావాలని కోరారు. అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో రావాలన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు



అయోధ్యపురంలో గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

అయోధ్యపురం(టెక్కలిటౌన్): రైతులు తమ భూ సమస్యలు పరిష్కరించుకునేందుకు రైతు సేవలో రెవెన్యూ శాఖ చక్కటి వేదికని ఆర్ఐ బి.వెంకటరమణ చెప్పారు. శుక్రవారం అయోధ్యపురం, సుఖదేవుపురం, కంట్రగడ, చొంపాపురం గ్రామాల్లో రైతు సేవలో రెవెన్యూ శాఖ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనయ మాట్లాడుతూ రైతులకు పంపిణీ చేస్తున్న 1బీలతో పట్టాదారు పాసుపుస్తకాల్లోని భూ వివరాలు సరిచూసుకోవాలని, తేడాలుంటే తక్షణమే అర్జీలు అందిస్తే సరిచేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా 1బీలు 322 పంపిణీ చేయగా, 16 వినతులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో గున్న వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

'గ్రామ సభలతో సమస్యల పరిష్కారం'



రైతులకు పత్రాలు అందిస్తున్న అధికారులు

గోవిందపురం(సంతబొమ్మాళి): రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామ సభల్లో రైతుల భూ సమస్యలు పరిష్కరిస్తున్నామని తహసీల్దార్ బి.రామారావు చెప్పారు. శుక్రవారం మండలంలోని గోవిందపురం, నర్సాపురం రెవెన్యూ గ్రూపుల్లో రైతు సేవలో రెవెన్యూ శాఖ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల భూ సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమం చక్కటి వేదికన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు, 1బీ, అడంగల్, టైటిల్ డీడ్‌ల్లో తప్పులు దొర్లితే అధికారుల దృష్టికి తీసుకువస్తే సరిచేస్తారని చెప్పారు. కార్యక్రమంలో గోవిందపురం సర్పంచ్ రెడ్డి అప్పన్న, నర్సాపురం సర్పంచ్ ఆళ్ల బైరాగి, వీఆర్‌వోలు పిరియా వెంకటరమణ, అప్పన్న పాల్గొన్నారు.

'రైతు సేవలో... ఎంతో ఉపయోగకరం'

దేవుపురం(నందిగాం): రైతు సేవలో రెవెన్యూ శాఖతో రైతులకు ఉపయోగం ఉంటుందని తహసీల్దార్ ఎస్.వి.నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని దేవుపురం, జడ్యాడ, సవరరామకృష్ణాపురం, వెంకటాపురం, కవిటిఅగ్రహారం గ్రామాల్లో రైతు సేవలో రెవెన్యూ శాఖ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతి రైతు 1బీ, అడంగల్ కాపీలను పట్టాదారు పాసుపుస్తకాలతో సరిచూసుకొని తప్పులు ఉంటే తమ దృష్టికి తేవాలని కోరారు. కవిటిఅగ్రహారంలో భూ సమస్యలపై 90 వినతులు అందాయి. తహసీల్దార్, ఉప తహసీల్దార్ వి.లక్ష్మీనారాయణ, ఆర్ఐ పి.కామేశ్వరరావు నేతృత్వంలో నిర్వహించిన ఈ సభల్లో వ్యవసాయ శాఖ సిబ్బంది, సర్వేయర్ జోగారావు, వీఆర్‌వోలు ఖగేశ్వరరావు, ఈశ్వరరావు, వైకుంఠరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామసభలో పాల్గొన్న అధికారులు

'రైతు సేవలో... సద్వినియోగం చేసుకోండి'



నిమ్మాడలో రైతు సేవలో నిర్వహిస్తున్న అధికారులు

నిమ్మాడ(కోటబొమ్మాళి): రైతు సేవలో రెవెన్యూ శాఖను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వి.శివబ్రహ్మానంద్ అన్నారు. శుక్రవారం నిమ్మాడ, చిన్నవెంకటాపురం, దంత గ్రామాల్లో రైతు సేవలో రెవెన్యూ శాఖ నిర్వహించారు. ఈ సందర్భంగా నిమ్మాడలో తహసీల్దార్ మాట్లాడుతూ రైతుల సౌలభ్యం కోసం నేరుగా రెవెన్యూ అధికారులే గ్రామాలకు వచ్చి రైతుల సమస్యలు పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని చెప్పారు. పాసుపుస్తకాల్లో, అడంగల్, 1బీల్లో తేడాలను సరిచేసుకోవాలని తెలిపారు. దీనివలన పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరముండదన్నారు. అలాగే రైతులకు ఏమైనా సమస్యలుంటే తమకు తెలియజేస్తే పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. రైతులు కూడా తమకు సహకరించి శిస్తు బకాయి త్వరితగతిన చెల్లిస్తుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ డి.సోనీకిరణ్, ఆర్ఐలు శ్రీనివాసరావు, ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

సేవలు 'స్ఫూర్తి'దాయకం



ర్యాలీలో పాల్గొన్న ప్రముఖులు

పాతపట్నం: స్ఫూర్తి ఫ్రెండ్స్ అసోసియేషన్ సేవలు స్ఫూర్తిదాయకమని ఎంపీడీవో బి.చిన్నమ్ముడు, పలువురు వక్తలు కొనియాడారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన స్ఫూర్తి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏఎంసీ ఆవరణలో స్వచ్ఛ భారత్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నమ్ముడు మాట్లాడుతూ ఈ సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు ప్రజాదరణ పొందుతాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. పీఏసీఎస్ అధ్యక్షుడు మిరియాబిల్లి శ్యాంసుందరరావు కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు పైల లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రజాహిత కార్యక్రమాలకు అందరూ సహకరించాలని కోరారు. తెలుగు యువత జిల్లా శాఖ అధ్యక్షుడు శాసనపురి మధుబాబు మాట్లాడుతూ విద్యార్థులకు స్వచ్ఛ భారత్‌పై అవగాహన కల్పించి వారి తల్లిదండ్రులను ఈ కార్యక్రమానికి కార్యోన్ముఖులను చేయడం ప్రశంసనీయమన్నారు. అసోసియేషన్ ప్రతినిధి పైల బాబ్జి మాట్లాడుతూ పాతపట్నంలో 3 వేల ఇళ్లు ఉన్నాయని, ప్రతి ఇంటికీ రెండు బుట్టలు ఇచ్చి తడి, పొడి చెత్త అందులో వేసేలా చూసి పంచాయతీకి సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి మధుబాబు రూ.15 వేల విరాళం అందజేశారు. ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థ అధినేత జి.రాజేశ్వరరావు తదితరులు ప్రసంగించారు. అంతకుముందు విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి స్వచ్ఛ భారత్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్.భానోజీ, రాజారావు, వై.వెంకటరావు, వాన నాగు, శాఖా గ్రంథాలయాధికారి కాళ్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

'నగదు రహిత లావాదేవీలపై అవగాహన పెంచుకోవాలి'



మాట్లాడుతున్న ఆంధ్రా బ్యాంకు మేనేజర్ రాజారావు

ఎల్.ఎన్.పేట: నగదు రహిత లావాదేవీలపై అవగాహన పెంపొందించుకోవాలని ఆంధ్రాబ్యాంకు మేనేజర్ బి.రాజారావు అన్నారు. శుక్రవారం ఆయన వినియోగదారుల అవగాహన సదస్సులో మాట్లాడారు. నగదు రహిత లావాదేవీల నిర్వహణ వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. దీనివలన వినియోగదారులు ఇతరుల నుంచి మోసపోయే అవకాశం ఉండదని, అక్రమాలను అరికట్టగలమని చెప్పారు. బహుళ ప్రయోజనాలు పొందాలంటే నగదు రహిత లావాదేవీలే ఉత్తమమన్నారు. ఈ సదస్సులో వి.చంద్రశేఖరరావు, వి.రవి, సోమేశ్వరరావు, శ్రీనివాసరాజు, కాంతారావు, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఔషధ మొక్కలు పరిశీలించిన జాతీయ బృందం



ఔషధ మొక్కలను పరిశీలిస్తున్న మెడిసిన్ ప్లాంట్ బోర్డ్ సభ్యులు

హిరమండలం: మండల పరిధి జగన్నాథపురం, నౌగూడ అటవీ ప్రాంతంలోని ఔషధ మొక్కలను నేషనల్ మెడిసిన్ ప్లాంట్ బోర్డ్ సభ్యులు కిరణ్ తుమ్మా, సంజీత్ బండారి, ఇంద్రజిత్ కౌర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ రేంజర్ సోమశేకర్‌ను వివారాలు అడిగి తెలుసుకున్నారు. జగన్నాథపురం అటవీ ప్రాంతంలో 10 హెక్టార్లలో 5500 మొక్కలు పెంచుతున్నట్లు ఆయన చెప్పారు. ఉసిరి, నేరడు, వేప, గోరింట, తెల్లమద్ది, కాగు తదితర మొక్కలను బోర్డు సభ్యులు పరిశీలించారు. వీరి వెంట జగదీష్, తిరుపతిరావు, తుంబేషు, పోలయ్య, శివప్రాసాద్ తదితరులు ఉన్నారు.

దివ్యాంగుల సేవల పరిశీలన

మందస: మందస విద్యావనరుల కేంద్రంలో నిర్వహిస్తున్న విభిన్న ప్రతిభావంతుల కేంద్రాన్ని ఆర్‌వీఎం ఏఈ కో-ఆర్డినేటర్ సంజీవరావు శుక్రవారం పరిశీలించారు. ప్రతి వారం దివ్యాంగులకు జరుగుతున్న ఫిజియోథెరపీ వివరాలను అడిగి తెలుసుకున్నారు.

నేడు నిమ్మాడలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

కోటబొమ్మాళి: మండలంలోని నిమ్మాడ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని నిమ్మాడ, హరిశ్చంద్రాపురం వాండ్రాడ, చిన్నవెంకటాపురం, చిన్నబొమ్మిడి పెద్దబొమ్మిడి గ్రామాల్లో శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ మారం చంద్రశేఖరరావు తెలిపారు. నిమ్మాడ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతు పనులు చేపట్టనున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, ఆయా గ్రామాల పరిధిలోని వినియోగదారుల సహకరించాలని కోరారు.

ఊరటనిచ్చిన వర్షం

సంతబొమ్మాళి: ఎట్టకేలకు మండలంలో శుక్రవారం కురిసిన వర్షం రైతాంగానికి కాసింత ఊరటనిచ్చింది. ముఖ్యంగా ఉదయపురం ప్రాంతంలో వర్షం లేక, వంశధార నీరు రాక ఇప్పటికే చాలా గ్రామాల్లో వరిపైర్లు ఎండిపోయే దశకు చేరుకుంది. ఇటువంటి తరుణంలో కురిసిన వర్షం కొంతమేర ఆ రైతులకు ఊరిటనిచ్చింది. ఈ వర్షంతో వరినారు కొంతవరకు బతికి బట్టగలవని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షం పడివుంటే వంశధార నీరు ఈ ప్రాంతానికి వచ్చి ఉండేదని రైతులు అంటున్నారు. ఏది ఏమైనా ఈ వర్షం ఈ ప్రాంత రైతుల్లో వరిపంటపై ఆశలు పుట్టించింది.

'పాఠశాలలకు గుర్తింపు ఉండాల్సిందే'



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ రాంబాబు

హిరమండలం: ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ప్రభుత్వం గుర్తింపు పొందిన తరగతులనే నిర్వహించాలని ఎంఈఓ రాంబాబు చెప్పారు. శుక్రవారం ఆయన ఎమ్మార్సీలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అన్ని అర్హతలు ఉన్న వారినే ఉపాధ్యాయులుగా నియమించాలని సూచించారు. మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థుల ఫీజుల వివరాలను నోటీస్ బోర్డులో పెట్టాలని చెప్పారు.

'వయోధికుల సంక్షేమానికి చర్యలు తీసుకోండి'

శ్రీకాకుళం లీగల్: వయోధికుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యామలాదేవి సూచించారు. స్థానిక జిల్లాన్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఆమె శ్రీకాకుళం ఆర్డీవో బలివాడ దయానిధితో ఆమె మాట్లాడారు. వృద్ధుల సంక్షేమానికై చేపడుతున్న చర్యలను అడిగి తెలుసుకొన్నారు. వారు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వారి పోషణ, సంక్షేమానికి తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు.

ఒక్కరోజులో తాత్కాలిక ధ్రువీకరణ పత్రం



ధ్రువీకరణ పత్రం అందిస్తున్న నిర్వాహకుడు

అరసాడ(వంగర): రైతులకు ఇకపై పాస్‌పుస్తక తాత్కాలిక ధ్రువీకరణ పత్రం ఒక్కరోజులోనే అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తహసీల్దార్ అప్పారావు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతుల రెవెన్యూ జాబితాలను అంతర్జాలంలో పొందుపరిచి తాత్కాలికంగా ఒక్కరోజులోను, శాశ్వతంగా 73 రోజుల్లోనూ అందిస్తామన్నారు. ఈమేరకు ఇప్పటికే అన్ని మీ సేవా కేంద్ర నిర్వాహకులకు శిక్షణ ఇచ్చామన్నారు. ఈ మేరకు శుక్రవారం అరసాడ మీసేవ కేంద్రంలో రైతులకు ఇపాస్ పుస్తక తాత్కాలిక ధ్రువీకరణ పత్రాన్ని అందించారు.

వంతెన నిర్మాణానికి కృషి చేయండి



ప్రతిభాభారతికి వినతిపత్రం అందజేస్తున్న నారాయణస్వామి

వాల్తేరు(సంతకవిటి): వాల్తేరు-ఇసుకలపేట గ్రామాల మధ్య నాగావళి నదిపై వంతెన నిర్మాణం చేపట్టేందుకు కృషి చేయాలని వంతెన నిర్మాణ పోరాట కమిటీ కన్వీనర్ నారాయణ స్వామి మాజీ స్పీకర్ కావలి ప్రతిభాభారతిని కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆమె స్వగ్రామం కావలిలో కలిసి వినతిపత్రం అందించారు. వంతెన కోసం 179 రోజులుగా రిలే దీక్షలు చేస్తున్నా అధికారులు, ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. మీరైనా సమస్యను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వంతెన సమస్య, వంతెనకు నిధుల మంజూరు విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి స్థానికురాలిగా వంతెన సాధన కోసం తనవంతు కృషిచేస్తానని ఆమె హామీ ఇచ్చారు.

ఒక్క వ్యాక్సిన్‌తో తట్టు, రూబెల్లా నివారణ



చిన్నారికి వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

అప్పాపురం (రేగిడి): తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల లోపు విద్యార్థులకు ఒక్క వ్యాక్సిన్ వేయడం ద్వారా తట్టు, రూబెల్లా రాకుండా చూడవచ్చని రేగిడి వైద్యాధికారి పి.పవన్‌కుమార్ అన్నారు. శుక్రవారం అప్పాపురం, బొడ్డవలస, చిన్నయ్యపేట తదితర గ్రామాల అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు వ్యాక్సిన్ వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 7,500 మంది 15 ఏళ్ల లోపు వారిని గుర్తించగా, ఇప్పటి వరకు నాలుగు వేల మందికి వ్యాక్సిన్ వేశామన్నారు. ఆయనతోపాటు హెల్త్ సూపర్‌వైజర్ రుంకు శ్రీనివాసరావు, జనార్దనరావు, అంగన్‌వాడీ కార్యకర్తలు శాంతిప్రియ, ఇందిర, వైద్యసిబ్బంది ఉన్నారు.

ఇదేనా స్వచ్ఛభారత్?



బాగేంపేట పంచాయతీ కార్యాలయం ఎదుట మురుగునీరు

వంగర: ప్రభుత్వం స్వచ్ఛభారత్ పేరుతో ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ప్రత్యేక నిధులు విడుదల చేసినా గ్రామాల్లో మాత్రం ఎటువంటి మార్పు రావడం లేదనడానికి ఈ చిత్రమే ఒక ఉదాహరణ.. మరువాడ, చంద్రంపేట, బాగేంపేట, ఇరువాడలతో పాటు కొప్పర, కొత్తవలసల్లో పారిశుధ్య లోపంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు.. సమస్య తెలిసినా పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదు.. ఈ చిత్రం బాగేంపేట పంచాయతీ కార్యాలయం ఎదుటే ఉన్నా వారికి కనిపించకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.. ఇలాగే పలు గ్రామా ల్లోనూ పారిశుధ్య లోపం ఉందని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పారిశుధ్య పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


నీరు వృథా.. ప్రజలకు వ్యథ!



గరికిపాడు రక్షిత నీటి పథకం వద్ద ధారలా..



గరికిపాడులో ఫౌంటెన్‌ను తలపిస్తూ...



తాలాడ ప్రధాన వీధిలో...



తాలాడ ప్రాథమికోన్నత పాఠశాల వద్ద..

గ్రామాల్లోని నీటి సరఫరా తీరు అస్తవ్యస్తంగా ఉంది.. నీటి సరఫరా తీరును పర్యవేక్షించాల్సిన అధికారులు నిర్లక్ష్యం కార ణంగా ఇలా నీరు వృథా అవుతోంది.. 'తాంబూలాలిచ్చాం..' అన్న చందంగా కొళాయిలు వేసేశాం.. ఆ తరువాత మీ ఇష్టం అన్న ట్లు వ్యవహరిస్తున్నారు.. కొళాయిల నిర్వహణ పంచాయతీ లదే నని ఆర్‌డబ్ల్యూఎస్, తమకు భారమంటూ పంచాయతీలు ఎవరికి వారు తప్పించుకుంటుండడంతో కొళాయిలకు హెడ్‌లు లేకపోయినా, పాడైనా పట్టించుకోవడం లేదు.. దీంతో నీరు వృథాగా పోతోంది.. దీనివల్ల అవసరమైన గ్రామాలకు తాగునీరు లేక అక్కడి ప్రజలు అవస్థలకు గురవుతున్నారు.. రక్షిత నీటి పథకాల వద్ద పైప్‌లైన్లు లీకై నీరు వృథాగా పోతున్నా అధికారులకు కానరాక పోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి.. ఇదే పరిస్థితి మండ లంలోని తాలాడ, గరికిపాడు, బొద్దూరు, జీఎస్‌పురం, సంతకవిటి, ఎంఆర్ అగ్రహారం, ఎస్ఆర్ అగ్రహారం, వాసుదేవపట్నం తదితర గ్రామాల్లో నెలకొంది.. ఇప్పటికైనా నీటి వృథాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు..

-సంతకవిటి

ముగిసిన వరలక్ష్మి వ్రతాలు

రేగిడి: ఉంగరాడమెట్ట వేంకటేశ్వర షిర్డీసాయి, బూరాడ సంతోషిమాత ఆలయాల్లో శ్రావణమాసం నాలుగో శుక్రవారం సందర్భంగా ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయ అర్చకులు తిరుమలశర్మ, ముగిపాక ఉమామహేశ్వరరావు, జాడ సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో వరలక్ష్మీ వ్రతాల్లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. కుంకుమపూజలు, సామూహిక సహస్ర నామార్చనలు చేశారు. పలు గ్రామాల్లో ప్రత్యేక పూజలతో పాటు అన్న సంతర్పణ నిర్వహించారు.

రాజాంఅర్బన్: శ్రావణ మాసం నాలుగో శుక్రవారం సందర్భంగా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. నవదుర్గా అమ్మవారి ఆలయంలో మహిళలు దీపారాధన చేసి అమ్మవారికి మొక్కుకున్నారు. ఈవో శ్యామలరావు, ఆలయ ధర్మకర్త వి.నర్సింగరావు, సభ్యుడు కె.వెంకటరావు పర్యవేక్షణలో ట్రస్ట్ సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సహకరించారు. ప్రధాన అర్చకుడు వేమకోటి రవికిరణ్‌శర్మ మహిళలతో ప్రత్యేక పూజలు చేయించారు. రెండో మైళ్ల రాయి వద్ద ఉన్న శ్రీలక్ష్మీ, సరస్వతి దుర్గ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ధర్మకర్త గుండాల శ్రీనివాసరావు, వెంకన్న ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు జరిగాయి.



రేగిడి: బూరాడలో వరలక్ష్మీ వ్రతాలు చేస్తున్న మహిళలు



రాజాం అర్బన్: అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

బురదమయంగా ఆర్టీసీ బస్టాండ్





దారుణంగా ఉన్న బస్టాండ్ ఆవరణ

రాజాంఅర్బన్: పారిశ్రామిక పట్టణంగా విలసిల్లుతున్నా రాజాం ఆర్టీసీ బస్టాండ్ తీరు మాత్రం మారడం లేదు.. ఏమాత్రం వర్షం కురిసినా బురదమయంగా తయారై ప్రయాణికులు నడిచేందుకు కూడా వీలు లేకుండా పోతోంది.. పరిస్థితి సంబంధిత అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.. బస్సు వచ్చే టప్పుడు బురద ప్రయాణికులపై ఎగిరి పడుతున్న సందర్భాలూ లేకపోలేదు.. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

'వయోధికుల సంక్షేమానికి చర్యలు తీసుకోండి'

శ్రీకాకుళం లీగల్ : వయోధికుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యామలాదేవి సూచించారు. స్థానిక జిల్లాన్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఆర్డీవో దయానిధితో మాట్లాడారు. వృద్ధుల సంక్షేమానికై చేపడుతున్న చర్యలను అడిగితెలుసుకొన్నారు. వారు ఎటువంటి ఇబ్బంది లేకుండా వారి పోషణ, సంక్షేమానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు.

ఎన్ఐవోఎస్ పరీక్ష రేపు

శ్రీకాకుళం సిటీ: జిల్లాలోని సాక్షరభారత్ కేంద్రాల్లో 20న ఎన్ఐవోఎస్ పరీక్ష నిర్వహించనున్నట్లు వయోజనవిద్యా శాఖ డీడీ జి.కృష్ణారావు తెలిపారు. ఈ పరీక్షలకు 15-50 సంవత్సరాల మధ్య నూతన అక్షరాస్యులు ఎక్కువమంది హాజరుకావాలని ఆయన సూచించారు.

'వయోధికుల సంక్షేమానికి చర్యలు తీసుకోండి'



శ్రీకాకుళం లీగల్ : వయోధికుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యామలాదేవి సూచించారు. స్థానిక జిల్లాన్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఆర్డీవో దయానిధితో ఆమె మాట్లాడారు. వృద్ధుల సంక్షేమానికై చేపడుతున్న చర్యలను అడిగితెలుసుకొన్నారు. వారు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వారి పోషణ, సంక్షేమానికి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.



విశాఖ-బీ కాలనీ, డీసీసీబీఈ కాలనీల్లోని ఖాళీస్థలాల్లో చేరిన వరదనీరు...

కాల'నీళ్లు'

మురుగుకూపాలుగా ఖాళీస్థలాలు, జనావాసాలు
అవస్థలు పడుతున్న నగరజనం
పట్టించుకోని కార్పొరేషన్ యంత్రాంగం



మురుగునీటిలో పశువుల జలకాలాట

శ్రీకాకుళం సిటీ: నాలుగురోజులుగా కురుస్తున్న వర్షాలకు శ్రీకాకుళం నగరం తడిసిముద్దయింది. వర్షాకాలంలో కూడా అధిక పగటి ఉష్ణోగ్రతలతో అగ్నిగుండంగా మారిన నగరం చల్లగా మారిపోయింది. ప్రజల్లో ఆనందం వెల్లివిరిసింది. కానీ కురిసిన వర్షాలు ఆనందంతో పాటే కష్టాలను మోసుకొచ్చాయి. నగరంలో వివిధ కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ముఖ్యంగా విశాఖ-ఏ, విశాఖ-బీ, హడ్కోకాలనీ, డీసీసీబీ కాలనీ, కల్కీనగర్ తదితర ప్రాంతాల్లో ఖాళీస్థలాలు చెరువుల్లా మారిపోయాయి. ఈ కాలనీల్లో సీసీ రహదారులు నిర్మించి కాలువలు నిర్మించకపోవడం వల్ల కాలనీలు నీట మునిగే పరిస్థితులు ఎదురవుతున్నాయి. ప్రజల వాడకనీటితో పాటు వర్షపునీరు ఖాళీస్థలాలు, లోతట్టు ప్రాంతాల్లో చేరి మురుగుకూపాలుగా మారుతున్నాయి.మరోపక్క వర్షపునీరు, మురుగునీరు ఒకేచోట నిల్వ ఉండిపోవడం వలన పచ్చటి చెరువుల మాదిరిగా తయారవుతున్నాయి. ఇక్కడ పశువులు ఉపశమనం పొందుతూ పరిస్థితిని మరింత దిగజారుస్తున్నాయి. దీంతో స్థానికులు అవస్థలకు గురవుతున్నారు. వ్యాధులు ప్రబలుతాయని ఆందోళన చెందుతున్నారు.



హడ్కో కాలనీలో మురుగు, వర్షం నీరు కలగలిసి ఇలా... జనావాసాల చుట్టూ నిలిచిన నీరు.. రహదారికి ఇరువైపులా మురుగునీరు

22న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల(పురుషులు)లో బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో 22న జంతుశాస్త్ర విభాగంలోని అధ్యాపకులకు ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ డా.ఎం.బాబూరావు తెలిపారు. కొత్తగా ప్రారంభించిన సీబీసీఎస్ విధానంలో తృతీయ సంవత్సర జంతుశాస్త్ర సిలబస్‌లో బయోటెక్నాలజీని ప్రవేశపెట్టడం వల్ల జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో జంతుశాస్త్ర అధ్యాపకులకు బయోటెక్నాలజీపై అవగాహన కల్పించేందుకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా బయోటెక్నాలజీ విభాగంలో నిష్ణాతులైన డా.ఎస్.ఉదయ్‌భాస్కర్, బీఆర్ఏయూ బయోటెక్నాలజీ విభాగాధిపతి ఎస్.సుబ్బుతాత తదితరులు హాజరవుతారన్నారు. జిల్లాలోని వివిధ కళాశాలల జంతుశాస్త్ర అధ్యాపకులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని సూచించారు.

ఎన్ఐవోఎస్ పరీక్షలు రేపు

శ్రీకాకుళం సిటీ: జిల్లాలోని సాక్షరభారత్ కేంద్రాల్లో 20న ఎన్ఐవోఎస్ (జాతీయ సార్వత్రిక ప్రాథమిక అక్షరాస్యత) పరీక్ష నిర్వహించనున్నట్టు వయోజనవిద్యాశాఖ డీడీ జి.కృష్ణారావు తెలిపారు. ఈ పరీక్షలకు 15-50 సంవత్సరాల మధ్య నూతన అక్షరాస్యులు ఎక్కువమంది హాజరుకావాలని ఆయన సూచించారు.

విద్యార్థులకు అవగాహన సదస్సు



అవగాహన కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం నగరంలోని యంబాడవీధిలోని నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈమేరకు చేతులు శుభ్రపరచుకునే కార్యక్రమం, గ్లోబల్ వార్మింగ్, నీటిసంరక్షణ, ఆరోగ్యం, దంతాలు, నేత్ర ఆరోగ్యంపై రెడ్‌క్రాస్ జిల్లాచైర్మన్ పి.జగన్మోహనరావు, కార్యదర్శి బలివాడ మల్లేశ్వరరావు అవగాహన కల్పించారు. హెచ్ఎం ఎం.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు బి.కామేశ్వరి, వై.శృతి, రెడ్‌క్రాస్ సిబ్బంది సీహెచ్ జగన్నాథరావు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

ఖరీఫ్ రైతులకు ఊరట



వర్షం కురుస్తున్న దృశ్యం

శ్రీకాకుళం రూరల్ : రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో అన్నదాతలు అనందం వ్యక్తం చేస్తున్నారు. నెలరోజులుగా వరుణుడు కరుణించకపోవడంతో ఆందోళన చెందిన రైతులు ఎట్టకేలకు... కురుస్తున్న వర్షాల వల్ల పనుల్లో నిమగ్నమయ్యారు. రెండు రోజులుగా ఎడతెరుపులేకుండా కురుస్తున్న వర్షాలతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడంతో అన్ని వర్గాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

పూసర్లపాడు(గార) : మండలంలో శుక్రవారం కురిసిన వర్షపు జల్లులు ఖరీప్ వరికి ఎంతో ఊరట నిచ్చాయి. మండలంలో ప్రస్తుతం వంశధార కుడి కాలువ, బైరి దేశిగెడ్డ, నారాయణపురం కాలువలు ఆధారంగా, వ్యవసాయ పంపుసెట్లు ఆధారంగా ఖరీప్ వరి దమ్ములు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈనేపథ్యంలో ఇప్పటికే వరినాట్లు వేసిన పొలాలకు, వరి వెదలు పొలాలకు ఈ వర్షపు జల్లులు ఎంతగానో మేలు చేస్తున్నాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాలువలు నీటితో కళకళలాడుతుండగా మరోవైపు వర్షం అనుకూలిస్తుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అమ్మవారికి ఘనంగా శ్రావణ పూజలు

పాతశ్రీకాకుళం : నగరంలోని పలు ఆలయాల్లో అమ్మవార్లకు శ్రావణమాసం నాలుగో శుక్రవారం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాతశ్రీకాకుళంలోని సంతోషిమాత కోవెల, నానుబాలవీధిలోని విజయదుర్గ అమ్మవారి ఆలయంలో, మహాలక్ష్మీనగర్ కాలనీలోని కాత్యాయని అమ్మవారికి, నాగావళి తీరంలోనికల్యాణవెంకటేశ్వరస్వామి ఆలయంలో కొలువైన మహాలక్ష్మీదేవికి, పీఎన్‌కాలనీలోని నారాయణతిరుమలలో లక్ష్మీదేవి అమ్మవారికి ఈ సందర్భంగా ఆయా ఆలయాల అర్చకులు ఉషాకాలర్చన, క్షీరాభిషేకపూజలు, అర్చన నిర్వహించారు. లలితా సహస్ర నామపారాయణం కుంకుమపూజలు చేపట్టారు. అధికసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో విజయదుర్గ అమ్మవారు



సంతోషిమాత ఆలయంలో పూజలు



అమ్మవారికి క్షీరాభిషేకం చేస్తున్న అర్చకులు

రహదారి నిర్మాణం ప్రారంభం



వంగర: కొత్తవలస, వీవీఆర్‌పేటల్లో రోడ్డు లేకపోవడంతో పడుతున్న ఇబ్బందులపై స్థానికులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. పంచాయతీరాజ్ డీఈ సీతంనాయుడు గ్రామాల్లో పర్యటించి సమస్యను తెలుసుకున్నారు. కొత్తవలసలో సీసీ రోడ్డు, వీవీఆర్‌పేటలో సీసీ రోడ్డు, కాలువల నిర్మాణానికి నిధులు మంజూరుచేశారు. వారం రోజుల్లోగా పనులు పూర్తిచేయాలని పంచాయతీలకు సూచించారు. దీంతో యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించారు.

కొత్తవలసలో రోడ్డు పనులు ప్రారంభించిన దృశ్యం

రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోండి







రేగిడి, రాజాం, సంతకవిటి మండలాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్న అధికారులు

మారేడుబాక(రాజాంరూరల్): గ్రామాల్లోని రైతుల భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వై.శ్రీనివాసరావు అన్నారు. మారేడుబాక, కొత్తవలస గ్రామాల్లో శుక్రవారం రెవెన్యూ గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల అపరిష్కృత సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. గ్రామస్థాయిలో రైతుల నుంచి వచ్చే సమస్యలను పరిశీలించి తగు చర్యలు తీసుకంటామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీకాంత్, సర్పంచ్ దుప్పలపూడి ఆరుద్ర, టీడీపీ పట్టణ కార్యదర్శి దుప్పలపూడి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

అంబాడ(రేగిడి): రైతుల అపరిష్కృత భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తహసీల్దార్ బి.సూరమ్మ, ఏవో ఎం.మధుసూదనరావు అన్నారు. అంబాడ, ఏవీపురం, కోడిశ గ్రామాల్లో శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీసేవలో భూ సమస్యల కోసం మ్యూటేషన్లు చేసుకున్న రైతులకు పాస్‌పుస్తకాల మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. వారసత్వం ఇతర భూ సమస్యల కోసం దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి 42 అర్జీలు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ కంబాల శ్రీవిద్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

నీలయ్యవలస (వంగర): రైతులు తమ భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు ఎంతగానో దోహదపడతాయని తహసీల్దార్ పి.అప్పారావు అన్నారు. నీలయ్యవలస, బాగెంపేటల్లో శుక్రవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసి నెలలు గడుస్తున్నా ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. వీఆర్వో సుధాకర్ అందుబాటులో ఉండకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. పలు సమస్యలపై 200 మంది దరఖాస్తులు చేశారు. వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటానని తహసీల్దార్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్ఐ రామారావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మందరాడ(సంతకవిటి): రైతులు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలు గ్రామసభల్లో వినతులు అందిస్తే వారం రోజుల్లోగా పరిష్కరిస్తామని తహసీల్దార్ జి.సురేష్ అన్నారు. మందరాడ, చిన్నయ్యపేట గ్రామాల్లో శుక్రవారం రైతు సేవలో రెవెన్యూశాఖ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రమైన, స్పష్టమైన ఆధారాలతో దరఖాస్తు చేసుకుంటే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ సందర్భంగా 13 మంది రైతులు వినతులు అందించారు. కార్యక్రమంలో డీటీ యూకే గౌడ్, ఎంఆర్ఐ రుద్రప్రసాద్, వీఆర్వో పాల్గొన్నారు.

[ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ]

ప్రణాళికాబద్ధంగా
మండలాభివృద్ధి



బి.శంకరరావు, ఎంపీడీవో

రేగిడి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయడంతో పాటు మండలాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని ఎంపీడీవో బాసూరి శంకరరావు తెలిపారు. ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు.

ప్రశ్న: మండలాభివృద్ధికి ఎటువంటి ప్రణాళికలు తయారుచేశారు?

జవాబు: మండలంలోని అన్ని గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దేవిధంగా మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశాలు నిర్వహించి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాం

ప్ర: ఎన్టీఆర్ భరోసా కింద ఎన్ని పింఛన్లు, ఎన్ని లక్షలు నిధులు ఇస్తున్నారు?

జ: వికలాంగ, వితంతు, వృద్ధులు, చేనేత, ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులు తదితర అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ద్వారా 8,762 మందికి పింఛన్లు అందజేస్తున్నాం. వీరికి నెలవారీ రూ.95 లక్షలు మేర ఇస్తున్నాం.

ప్ర: 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి ఎన్ని కోట్లతో గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టారు?

జ: 39 గ్రామ పంచాయతీల్లోని 64 గ్రామాలకు సంబంధించి పారిశుధ్యం మెరుగునకు రూ.కోటి వరకు ఖర్చు చేశాం.

ప్ర: ఉపాధి హామీ పథకం ద్వారా ఈ ఏడాది ఎంతమందికి? ఎన్ని కోట్లతో పనులు కల్పించారు?

జ: 1,273 పనులకు రూ. 6.75 కోట్లతో పనులు కల్పించాం. వీరిలో వంద రోజులు పని పూర్తిచేసిన వారు 872 మంది ఉన్నారు. ఫారంపాండ్ ద్వారా 93 మందికి కల్పించాం, ఎన్టీఆర్ జలసిరి 18 మందికి బోర్లు తవ్వకాలు చేపట్టాం. ఎనిమిది ఉన్నత పాఠశాలల్లో రూ. 32 లక్షలతో క్రీడా మైదానాల అభివృద్ధి చేస్తున్నాం.

అర్హులకు రుణాల మంజూరు





ధ్రువపత్రాలను పరిశీలిస్తున్న సిబ్బంది, దరఖాస్తుదారులతో మాట్లాడుతున్న ఇన్‌చార్జి కమిషనర్ రాము

రాజాంఅర్బన్: అర్హులైన యువతకు ఎస్సీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్‌ల నుంచి రాయితీపై రుణాలందించేందుకు చర్యలు తీసుకుంటామని నగరపంచాయతీ ఇన్‌చార్జి కమిషనర్ బొడ్డేపల్లి రాము అన్నారు. శుక్రవారం కార్యాలయం ఆవరణలో బ్యాంకు రుణాలు మంజూరు నిమిత్తం లబ్ధిదారుల ఎంపిక నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ కార్పొరేషన్ 403 యూనిట్లకు రూ.4.54 కోట్లు మంజూరయ్యాయన్నారు. బీసీ కార్పొరేషన్ 46 యూనిట్లు, మైనార్టీ 6 యూనిట్లు, ముస్లిం మైనార్టీ 4 యూనిట్లు మంజూరయ్యాయని దరఖాస్తులను పరిశీలించి అర్హులకు అందిస్తామన్నారు. ఆన్‌లైన్‌లో 800 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇచ్చిన లక్ష్యాల మేరకు అన్ని యూనిట్లు సకాలంలో అందించేందుకు సహకరించాలని బ్యాంకర్లకు సూచించారు. గతంలో మంజూరైన యూనిట్లు కొన్ని పెండింగ్‌లో ఉండిపోయాయని, ఈ ఏడాది మంజూరైన యూనిట్లు కచ్చితంగా అందించాలన్నారు. మంజూరైన యూనిట్లు ఏర్పాటు చేసేలా తనవంతు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో టీపీఆర్వో పి.కామేశ్వరరావు, మెప్మా కోఆర్డినేటర్ సత్యనారాయణ, ఎస్సీ కార్పొరేషన్ ఏపీడీ ఎస్జీ నాయుడు, ఎంపిక కమిటీ సభ్యులు గార గున్నంనాయుడు, చిగురకోట రంగారావు, వివిధ బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

పథకాలపై ప్రజలను చైతన్యం చేయండి



మాట్లాడుతున్న ప్రతిభాభారతి

రాజాంరూరల్: ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించేలా నాయకులు కృషి చేయాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ స్పీకర్ కావలి ప్రతిభాభారతి అన్నారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పేదల సంక్షేమమే ధ్యేయంగా పథకాలు ప్రవేశపెడుతున్నారని, వీటిపై కొందరికి అవగాహన లేకపోవడంతో సద్వినియోగం చేసుకోలేకపోతున్నారన్నారు. ఈ విషయమై ప్రజలను చైతన్యపరచాల్సిన బాధ్యత నాయకులపై ఉందన్నారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పైల వెంకటరమణ, ఎంపీపీ జడ్డు ఉషారాణి, పట్టణ టీడీపీ అధ్యక్షురాలు కావలి గ్రీష్మాప్రసాద్, నాయకులు కిమిడి వినయ్‌కుమార్, గంధ్రేటి కేసరి, బొక్కేల సత్యంనాయుడు, గురవాన నారాయణరావు, జడ్డు విష్ణు, వంగా వెంకటరావు, టంకాల కన్నంనాయుడు, బి.త్రినాథరావు, కృష్ణమూర్తి, మోహనరావు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ రైతులకు
శతశాతం రాయితీపై యూనిట్లు

● రాష్ట్ర మైక్రో ఇరిగేషన్ పీడీ జమదగ్ని



కార్యక్రమంలో మాట్లాడుతున్న పీడీ జమదగ్ని

రాజాంరూరల్: చెరకు, మొక్కజొన్న పంటలు వేసిన ఎస్సీ, ఎస్టీ రైతులకు మైక్రో ఇరిగేషన్ ద్వారా బిందు సేద్యం యూనిట్లు శతశాతం రాయితీపై అందజేస్తామని రాష్ట్ర మైక్రోఇరిగేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ జమదగ్ని అన్నారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో వ్యవసాయ శాఖ అధికారులు, సంకిలి ప్యారీ సుగర్స్ ప్రతినిధులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిందుసేద్యం వల్ల రైతులకు ఏ విధమైన మేలు చేకూరుతుందో రైతులను చైతన్యపరచాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖ, సుగర్స్ ప్రతినిధులపై ఉందన్నారు. రాజాం, రణస్థలం, పాలకొండ వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలో మొక్కజొన్న, చెరకు పంటలు వేసిన రైతులను గుర్తించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతుల జాబితాలను తయారు చేసి నివేదికలు సకాలంలో అందిస్తే వారికి శతశాతం రాయితీపై బిందుసేద్యం యూనిట్లు మంజూరుచేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు ఏ విధమైన రుణం చెల్లించాల్సిన అవసరం లేదన్నారు.

కార్యక్రమంలో వ్యవసా య శాఖ జేడీ జి.రామారావు, ఏడీలు సీహెచ్ వెంకటరావు, ఎ.వెంకటరావు, ఏవోలు రవికుమార్, రంగారావు, మధుసూదనరావు, బాబ్జి, ఎంపీఈవోలు, ఏఈవోలు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఉన్న వినియోగదారులు ఈనెల 18 వరకు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి శనివారం గ్యాస్‌సరఫరా చేస్తామని నిర్వాహకుడు సాయి ప్రశాంత్‌కుమార్ తెలిపారు. ఏవైనా గ్యాస్ సమస్యలుంటే 08941- 251016, 251160, 94905 96519 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

సినిమాలు

రాజాం

అప్సర (ఎ.సి)- ఫిదా

సీతారామా (ఎ.సి)- జయ జానకి నాయక

సీతారామా (మినీ)- నేనేరాజు..నేనేమంత్రి

నర్శింగపల్లిలో తీవ్ర జ్వరాలు

నర్శింగపల్లి(టెక్కలి): టెక్కలి మండలంలోని నర్శింగపల్లి పంచాయతీ పరిధిలో పలువురు జ్వరాలతో మంచం పట్టారు. ఆయా గ్రామాల్లో పదుల సంఖ్యలో జ్వరపీడితులు ఉన్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతోంది. మూడు రోజులుగా పలువురు జ్వరాలతో ఇబ్బంది పడుతున్నా వైద్య సిబ్బంది జాడలేదు. దీంతో కొంతమంది సంచి వైద్యులను, మరికొందరు టెక్కలి ప్రభుత్వ ఆసుపత్రిని, ఇంకొందరు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి వైద్య సేవలు పొందుతున్నారు. గ్రామంలో రట్టి గోవిందరావు, కడియాల అప్పయ్య, రట్టి పద్మ, డి.చందనం తదితరులు జ్వరాలతో ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది స్పందించి జ్వరపీడితులకు వైద్యసేవలు అందించాలని స్థానికులు కోరుతున్నారు.

మండల కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు

- వేటకు వెళ్లొద్దు
- ఆర్డీవో వెంకటేశ్వరరావు
- ఊపందుకున్న ఉభాలు

టెక్కలి: బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని మండల కేంద్రాల్లో కంట్రోల్‌రూమ్‌లు ఏర్పాటుచేసినట్లు ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. సముద్రం అల్లకల్లోలంగా ఉన్నందున మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లకుండా మత్స్యకార గ్రామాల్లో దండోరా వేయించినట్లు చెప్పారు. మండల స్థాయిలో అధికారులను అప్రమత్తం చేసినట్లు వెల్లడించారు. టెక్కలి డివిజన్‌లో పలాసలో 17.4 మిల్లీమీటర్లు, మందసలో 22.2, ఇచ్ఛాపురంలో 12.2, కంచిలిలో 20.2, సోంపేటలో 22.2, నందిగాంలో 10.6, టెక్కలిలో 8.4, కవిటిలో 19.4, వజ్రపుకొత్తూరులో 24.6, కోటబొమ్మాళిలో 10.2, జలుమూరులో 4.2, సంతబొమ్మాళిలో 4.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు సబ్‌కలెక్టర్ కార్యాలయ గణాంకాధికారి ప్రతాప్‌కుమార్ నందా తెలిపారు. కాగా ఇప్పటివరకు మెట్ట ప్రాంతాల్లో ఉభాలకు దూరంగా ఉన్న రైతాంగం ఉత్సాహంగా ఆ పనులు చేపడుతున్నారు. ఈ వర్షాలతో కొద్దిగా నీరు చేరడంతో ఉభాలు జరిపిస్తున్నారు. ఈ వర్షాలు మరింతగా కురిస్తే మెరక ప్రాంతాల్లో కూడా పూర్తిస్థాయిలో ఉభాలు జరిగే అవకాశాలున్నాయి.



టెక్కలి మండలంలో మెరక ప్రాంతంలో ఉభాలు జరుగుతున్న దృశ్యం

పాఠశాలను సందర్శించిన ఎంఈవో



విద్యార్థులను ప్రశ్నిస్తున్న ఎంఈవో చిన్నవాడు

కోటపాడు(సంతబొమ్మాళి): మండల విద్యాశాఖాధికారి జె.చిన్నవాడు శుక్రవారం కోటపాడు పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యాబోధనను పరిశీలించారు. విద్యార్థులకు ప్రశ్నలు వేసి వారి సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. విద్యార్థులు చక్కటి జవాబులు చెప్పడంతో వారిని అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. గ్రామాల్లో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదవాలని సూచించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు.

159 మందికి వైద్య పరీక్షలు

సవరరామకృష్ణాపురం(నందిగాం): హర్షబాడ పంచాయతీ పరిధి సవరరామకృష్ణాపురంలో శుక్రవారం ఎన్టీఆర్ వైద్యసేవ కింద నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 159 మందికి వైద్య పరీక్షలు జరిపారు. స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో శ్రీకాకుళం గొలివి, రాగోలు జెమ్స్ ఆసుపత్రులు ఈ శిబిరం ఏర్పాటు చేశాయి. ఆయా ఆసుపత్రుల వైద్యులు స్వప్న, మల్లేశ్వరి రోగులను పరీక్షించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్య సేవ కింద ఏర్పాటుచేస్తున్న శిబిరాలను సద్వినియోగపర్చుకోవాలని కోరారు. జిల్లా సమన్వయకర్త పి.ప్రకాష్, జిల్లా మేనేజర్ టి.శ్రీనుబాబు, ప్రాంతీయ సమన్వయకర్తలు ఉమామహేశ్వరరావు, హేమసుందర్, చక్రి, ఆరోగ్యమిత్ర గిరిజాపద్మ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

'లోకేష్ దృష్టికి మత్స్యకారుల సమస్యలు'



విలేఖర్ల సమావేశంలో మత్స్యకార నాయకులు

సంతబొమ్మాళి: రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి మత్స్యకారుల సమస్యలు తీసుకువెళ్లినట్లు వారి సంఘ నాయకులు పుక్కళ్ల శ్రీనివాసరావు, సూరాడ ధనరాజ్ తెలిపారు. శుక్రవారం వారు సంతబొమ్మాళిలో విలేఖరులతో మాట్లాడుతూ 50 ఏళ్లు దాటిన మత్స్యకారులకు పింఛను ఇస్తామని గతంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు హామీ ఇచ్చారని, దాన్ని నెరవేర్చాలని కోరినట్లు చెప్పారు. అలాగే ఉపాధి హామీ పథకంలో మత్స్యకార కుటుంబాలకు 200 రోజుల పాటు కల్పించాలని కోరామన్నారు. ఇటీవల విజయనగరంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ శిక్షణలో ఈ సమస్యలు శిక్షణా శిబిరం ద్వారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. దీనిపై మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

టెక్కలిటౌన్: మండలంలోని గూడేం పంచాయతీ పరిధి సన్యాసినీలాపురం గ్రామం వద్ద ఎదురెదురుగా వస్తున్న ఆటో, ద్విచక్రవాహనం ఢీకొని ఒకరికి గాయాలయ్యాయి. టెక్కలి నుంచి నర్శింగపల్లి వెళ్తున్న ఆటోను, నర్శింగపల్లి నుంచి టెక్కలి వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఆటోలో డ్రైవర్ పక్క సీట్లో ఉన్న తోట రాములుకు తీవ్రగాయాలయ్యాయి. 108 వాహనంలో క్షతగాత్రుడ్ని టెక్కలి ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స నిర్వహించారు. దీనిపై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిర్వాసిత గ్రామాలకు దమ్ము ట్రాక్టర్లు

టెక్కలి: వంశధార నిర్వాసిత గ్రామాలైన పాడలి, దుగ్గుపురం, గార్లపాడు, చిన్నకొల్లివలస తదితర ప్రాంతాల్లో రైతులు ఇప్పటికే ఉబాలు చేయడంతో ఆ ప్రాంతాల్లో పంటలను తొలగించే పనులు అధికారులు చేపట్టారు. అందులో భాగంగా టెక్కలి డివిజన్ నుంచి ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు ఇప్పటివరకు 14 ట్రాక్టర్లు అక్కడకు పంపించారు. ఆయా ట్రాక్టర్లకు ఇందనం నింపి వాటిని నిర్వాసిత ప్రాంతాలకు పంపిస్తున్నారు. శనివారం మరో పది ట్రాక్టర్లను పంపించేందుకు రెవెన్యూ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే భారీగా పోలీసులను మోహరించి వారి సహకారంతో ఉబాలైన ప్రాంతాల్లో ట్రాక్టర్లతో తిరిగి దున్నించేందుకు అధికారులు సంసిద్ధులయ్యారు. నిర్వాసిత ప్రాంతాల్లో పొలాలు, పొలంగట్లు అన్నీ తొలగించేందుకు ఈ ట్రాక్టర్లు వెళ్తున్నాయి. అయితే ట్రాక్టర్ యజమానులు మాత్రం భయంతోనే వెళ్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.



ట్రాక్టర్లకు ఇంధనం పోయిస్తున్న ఆర్డీవో వెంకటేశ్వరరావు

వీరిని నిలువరించే వారేరీ?



వంశధార ప్రధాన ఎడమ కాలువలోకి దూకుతున్న కుర్రాడు

టెక్కలి: స్థానిక ఆది ఆంధ్రా వీధి సమీపంలో ఎర్రన్నాయుడు పార్కుకు పక్కనే ఉన్న వంతెన పైనుంచి పలువురు చిన్నారులు 20 అడుగుల లోతుగా ఉన్న వంశధార ప్రధాన ఎడమ కాలువలో దూకుతూ స్థానికులను భయాందోళనలకు గురిచేస్తున్నారు. గ్రామాల్లో ఇటువంటి సాధారణమేనని కొంతమంది పట్టించుకోవడం లేదు గాని పిల్లలు దూకుతున్నప్పుడు ఏమైనా తేడావస్తే ఆ చిన్నారుల ప్రాణాలకు అంతే సంగతులు. కాలువలను నిరంతరం పరిశీలించాల్సిన లస్కర్ల జాడ ఉండకపోవడం, తల్లిదండ్రులు, స్థానికులు ఈ చిన్నారులను మందలించకపోవడంతో పిల్లలు మరింత బరితెగించి 20 అడుగుల ఎత్తులో నుంచి కాలువలోకి దూకుతున్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నందిగాం: మండల కేంద్రం నందిగాంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌కు చెందిన లట్టిగాం ఫీడర్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ టి.వెంకటరమణ తెలిపారు. ఫీడర్ పరిధిలో మరమ్మతులు చేపడుతుండడంతో ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

'రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాల్సిందే'

కోటబొమ్మాళి: గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి దస్త్రాల నిర్వహణ పక్కాగా ఉండాలని టెక్కలి ఏపీడీ కె.స్వరూపారాణి చెప్పారు. శుక్రవారం ఆమె మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉపాధి హామీ క్షేత్రసహాయకులు, టెక్నికల్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. జాబ్ కార్డు ఉపాధి రిజిస్టర్, పనికి కేటాయించిన రిజిస్టర్, స్థిరాస్తులు, మెటీరియల్, ఫిర్యాదులు, పనులకు సంబంధించిన రిజిస్టర్ల నిర్వహణ సరిగా ఉండాలని చెప్పారు. ఎప్పుడు పరిశీలించినా పక్కా సమాచారం తెలిసేలా ఉండాలని సూచించారు. మూడు రోజుల్లో రికార్డులన్నీ పూర్తిచేయాలని ఆదేశించారు. ఆస్తుల రిజిస్ట్రేషన్ జియోట్యాగింగ్ ద్వారా శార్వాణితో ఎప్పటికప్పుడు సమాచారం అందజేయాలన్నారు. జియోట్యాగింగ్ ఇప్పటికే 60 శాతం పూర్తయ్యిందని, మిగిలింది త్వరితగతిన పూర్తిచేయాలని చెప్పారు. వ్యక్తిగత మరుగుదొడ్లకు సంబంధించి పంచాయతీల వారీగా అంచనాలు వేయాలన్నారు. 2018-19 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లేబర్ బడ్జెట్‌కు అనుగుణంగా పనులు గుర్తించి కూలీల మొబైల్ నెంబర్లను యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. దీనివలన కూలీలకు వేతనాలు వారి ఖాతాల్లో జమైనట్లు మెసేజ్‌ల ద్వారా తెలియజేయవచ్చుచని తెలిపారు. వేతనాలు ఖాతాల్లో పడ్డాయో, లేదో అని తెలుసుకునేందుకు కార్యాలయాల చుట్టూ తిరిగే విధానాన్ని నిర్మూలిద్దామన్నారు. క్షేత్రసహాయకులంతా చిత్తశుద్ధితో పనిచేసి లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక ఈసీ జి.హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న స్వరూపారాణి

'వలస పిల్లల వివరాలు అందించండి'

నందిగాం: గ్రామాల నుంచి వలస వెళ్లిన పిల్లల వివరాలను త్వరితగతిన అందించాలని ప్రత్యామ్నాయ పాఠశాల సమన్వయకర్త గోవిందరావు కోరారు. శుక్రవారం ఆయన స్థానిక మండల రీసోర్స్ కేంద్రంలో ఎంఈవో ఆధ్వర్యంలో సీఆర్‌పీలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సీఆర్‌పీలు తమ పరిధిలోని గ్రామాల్లో ఇంటింటా సర్వే నిర్వహించి వలస వెళ్లిన పిల్లల వివరాలతో పాటు బడిఈడు పిల్లలను గుర్తించాలని చెప్పారు. బడిఈడు పిల్లలను బడికి పంపించడంతో పాటు వలస పిల్లల వివరాలను డీపీవో కార్యాలయానికి త్వరితగతిన అందించాలని సూచించారు. ప్రతి సీఆర్‌పీ తమకు అప్పగించిన బాధ్యతలను త్రికరణశుద్ధితో చేపట్టాలన్నారు. సమావేశంలో బాలికల విద్య సమన్వయకర్త ఎం.భారతి, తదితరులు పాల్గొన్నారు.



సీఆర్‌పీలతో మాట్లాడుతున్న గోవిందరావు

టెక్కలిలో సినిమాలు

సుదర్శన్	: నేనే రాజు నేనే మంత్రి
భవాని	: జయ జానకి నాయక

కోటబొమ్మాళిలో..

శివకృష్ణ	: లై
అనుపమ	: నేనే రాజు నేనే మంత్రి

24 నుంచి వీఆర్ఏల రిలే దీక్షలు

శ్రీకాకుళం సిటీ:టీడీపీ అధికారంలోకి వస్తే నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి 75శాతం పదోన్నతులు కల్పిస్తామని హామీఇచ్చినా ప్రభుత్వం, సీసీఎల్ఏ అధికారులు నోరు మెదపకపోవడంతో ఈనెల 24 నుంచి విజయవాడ అలంకార్ సెంటర్‌లో రిలేదీక్షలు చేపడుతున్నట్లు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.గోవిందరావు, వీఆర్ఏల జిల్లా ప్రధాన కార్యదర్శి యడ్ల అప్పలస్వామి తెలిపారు. శ్రీకాకుళంలో వారు విలేఖరులతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అవలంబించిన విధానాన్ని మన ప్రభుత్వం అమలు చేయాలని కోరారు.

'ర్యాగింగ్‌కు పాల్పడితే శిక్ష తప్పదు'



మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్యామలాదేవి

శ్రీకాకుళం లీగల్ : విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడితే శిక్ష తప్పదని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యామలాదేవి హెచ్చరించారు. స్థానిక శాంతినికేతన్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు, తమ తోటి విద్యార్థులను శారీరకంగా లేదా మానసికంగా ఇబ్బందులకు గురిచేయడం నేరమన్నారు. ఇలాంటి నేరాలకు పాల్పడి విద్యార్థులు తమ భవిష్యత్తు నాశనం చేసుకోకూడదని హితవు పలికారు. ఈనేపథ్యంలో చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్య అభ్యసించి ఉన్నతశిఖరాలకు చేరుకోవాలని అభిలాషించారు. అందరికీ సమాన హక్కులను రాజ్యాంగం కల్పించిందనీ.. వాటిని కోల్పోయినట్లు భావిస్తే.. న్యాయవ్యవస్థ ద్వారా పొందవచ్చన్నారు. రాజ్యాంగంలో పొందుపరచిన హక్కులు, ఆదేశ సూత్రాలను క్షుణ్ణంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు, వృద్ధులకు ఇతరులకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ, ఉచిత న్యాయసహాయాన్ని అందిస్తుందని గుర్తుచేశారు. అనంతరం బాల్యవివాహాల నిరోధ చట్టం, మత్తుపదార్థాల వినియోగం, ఆస్తిహక్కు తదితర చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సురంగి మోహనరావు, న్యాయవాది ఇందిరా ప్రసాద్ ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణపై కళాజాత


ఆర్టీసీ కాంప్లెక్స్‌లో కళాజాత ప్రదర్శన

శ్రీకాకుళం సిటీ: ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో కళాజాత ప్రదర్శించారు. మట్టి గణపతిని పూజించాలి, మట్టి గణపతే మహాగణపతి అంటూ ప్రచారం చేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో పాటు, ఇనుము, పాదరసం, క్రోమియం, సీసం వంటి విషపూరిత రసాయనాలతో తయారుచేసిన వినాయక విగ్రహాలను పూజించి నిమజ్జనం చేయడం వల్ల నీరు కలుషితమవుతుందని వివరించారు. ఈ నీటిని మనుషులు, పశువులు తాగితే ప్రాణహాని ఉందని పేర్కొన్నారు. కాగా.. నీటిలో చేపలు, కప్పలు, తాబేళ్లు వంటి జలచరాలకు ముప్పు ఉందని తెలిపారు. చలోక్తులు, ఆటపాటలతో సాగిన కళాజాతను ప్రయాణికులు ఆసక్తిగా చూశారు.

మరుగుదొడ్ల వాడకంపై ఆర్టీసీ ర్యాలీ


ర్యాలీ చేస్తున్న డిప్యూటీ సీటీఎం, డీఎంలు

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్‌ను పరిశుభ్రంగా ఉంచాలని కోరుతూ ఆర్టీసీ అధికారులు, సిబ్బంది శుక్రవారం స్ఫూర్తిదాయక ర్యాలీ నిర్వహించారు. ఆకర్షణీయమైన నినాదాలతో కూడిన ప్లకార్డులు ప్రదర్శించారు. డిప్యూటీ సీటీఎం కుప్పిలి శ్రీనివాసరావు నేతృత్వంలో డిపో మేనేజర్లు ఢిల్లీశ్వరరావు, అరుణ, ఉద్యోగులు, కార్మికులు ఇందులో భాగస్వాములయ్యారు. స్వచ్ఛత పాటించండి... భవితకు బంగారుబాటలు వేయండి, ఆర్టీసీలో మలమూత్రశాలలు వాడండి.. బహిరంగంగా విసర్జించే శునక చేష్టలు వీడండి అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీటీఎం మాట్లాడుతూ కాంప్లెక్స్‌కు అన్నిమూలల మరుగుదొడ్లు ఉండగా... బహిరంగంగా విసర్జించడం సరికాదన్నారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్‌కు ఎడమవైపున ఐదు మరుగుదొడ్లను నూతనంగా ప్రారంభించారు.

హామీలే మిగిలాయ్..

అమలుకు నోచుకోని రూ.కోట్లాది ప్రతిపాదనలు
చర్యలు తీసుకోవడంపై ఎడతెగని ఉదాసీనత


తాగునీటి కష్టాలు ఇలా..


కాలువ లేకుండా సీసీరోడ్డు నిర్మాణం


ఇంకా మట్టిరోడ్లే..

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం నగర పాలక సంస్థలో కొన్ని ప్రధాన సమస్యలు ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోవడం లేదు. పట్టించుకోవాల్సిన అధికార యంత్రాంగం, పాలకులు పట్టింపులేనితనం వల్ల సమస్యలు యథాతథంగా ఉన్నాయి. ప్రధానంగా నగరంలో సమగ్ర డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల ఇటీవల వేసవిలో కురిసిన తేలికపాటి వర్షాలకు సైతం నీరు రహదారిపైకి చేరి లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయి. ఈ సమస్య పరిష్కారానికి ఇప్పటివరకూ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.

మిర్తిబట్టి ఆక్రమణల మాటేంటి..?

నగరానికి ఆనుకుని ఉన్న మిర్తిబట్టి ఆక్రమణలు వల్ల భారీ వర్షాల సమయంలో పలు కాలనీలు రోజుల తరబడి ముంపు బారిన పడుతున్నాయి. ఆక్రమణలు తొలగించి కాలువను పటిష్టపర్చాల్సి ఉంది.

ముంపు నివారణ చర్యలేవీ..?

నగరంలో సమగ్ర మురుగునీటి వ్యవస్థ ఏర్పాటుకు రూ.119 కోట్లతో, వరదనీటి కాలువ ఏర్పాటుకు మరో రూ.150 కోట్లతో నగరపాలక సంస్థ అధికారులు తయారుచేసిన ప్రతిపాదనలు ఆచరణకు నోచుకోలేదు. హుద్‌హుద్ తుపాన్ సమయంలో నాగావళి నదికి వచ్చిన వరదలు సమయంలో నగరంలోని వైష్ణవవీధి ముంపునకు గురైన సమయంలో ఈ ప్రాంతంలో నగరంలోకి నాగావళి వరదనీరు ప్రవేశించకుండా పటిష్ట చర్యలు చేపడతామని పాలకులు హామీనిచ్చారు. అది ఇప్పటికీ ఆచరణకు నోచుకోలేదు.

కానీ ఆ దిశగా చర్యల్లేవు. ఈ సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే లక్ష్మీదేవి దృష్టి సారించారు. ఎంతవరకూ సత్ఫలితాలు ఇస్తాయో చూడాలి.

తప్పని ట్రాఫిక్ సమస్య

రోజురోజుకి నగరంలో వాహనాల సంఖ్య పెరుగుతోంది. దీంతో డే అండ్ నైట్ జంక్షన్, రామలక్ష్మణ జంక్షన్, ఏడురోడ్ల జంక్షన్, పొట్టి శ్రీరాములు జంక్షన్, ఇతర జంక్షన్లలో ట్రాఫిక్ సమస్య పెరుగుతోంది. ఈ జంక్షన్లను విస్తరిస్తే ట్రాఫిక్ సమస్య పరిష్కారమతుతుంది. ఈ బాధ్యతను విశాఖ పట్టణాభివృద్ధి సంస్థ(వుడా) స్వీకరించింది. కానీ ఈ పనుల్లో కదలిక కనిపించడం లేదు.

అతీగతి లేని రింగ్‌రోడ్డు..

ఇక నగరానికి రింగ్ రోడ్డు ప్రతిపాదనకు అతీగతీ లేదు. అంచనా పెరిగిపోవడంతో ప్రభుత్వం చేతులెత్తేసింది. రింగ్ రోడ్డు ప్రతిపాదన ముందుకెళ్లే పరిస్థితి కనిపించడం లేదు. అలాగే నగర ప్రజలతో పాటు ఎచ్చెర్ల తదితర ప్రాంతాలకు తాగునీరు అందించే నాగావళి నదిలోకి నగరంలోని మురుగునీటిని శుద్ధి చేయకుండా నేరుగా విడిచిపెట్టడం వల్ల నది వేసవిలో మురికికూపంగా మారుతోంది.

సరుకు రవాణాలో సత్తా చాటుతాం..

● ఇకపై నేరుగా సరుకుల రవాణా ● ఆర్టీసీ డిప్యూటీ సీటీఎం శ్రీనివాసరావు


మాట్లాడుతున్న డిప్యూటీ సీటీఎం

శ్రీకాకుళం సిటీ: ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించడంతో పాటు సరుకు రవాణా, కొరియర్ సేవలు సైతం మరింత మెరుగ్గా అందించేందుకు ఏర్పాట్లు చేశామని ఆర్టీసీ డిప్యూటీ సీటీఎం కుప్పిలి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆర్టీసీని జిల్లాలో ఆర్థికంగా ప్రగతిపథంలో నడిపించేందుకు చర్యలు తీసుకునే క్రమంలో ఏఎన్ఎల్ పార్శిల్ స్థానంలో నేరుగా ఆర్టీసీ ద్వారా కొరియర్, సరుకురవాణా సేవలు అందుబాటులోకి తెస్తున్నామని వివరించారు. ఈనెల 24 నుంచి ఏఎన్ఎల్‌తో సంబంధం లేకుండా నేరుగా ఆర్టీసీ ద్వారానే పార్శిల్ సేవలు అందిస్తామన్నారు. ఇందుకోసం ప్రత్యేక కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ప్రయాణికులకు చౌక రవాణా చార్జీలతో ఆర్టీసీ అందిస్తున్న వస్తు పార్శిల్ సేవలను ఆర్టీసీ ప్రత్యేక యాప్‌ను ఏపీఎస్‌ఆర్టీసీ లైవ్ ట్రాక్ సిస్టం ద్వారా ఇంటి నుంచే వినియోగించుకోవచ్చునని సూచించారు. అలాగే... తెలుగు వెలుగు సర్వీస్ నుంచి అద్దెబస్సులతో సహా అన్ని సర్వీసులకు జీపీఎస్ సిస్టం అనుసంధానం చేసామనీ.. దీని ద్వారా బస్సు ఏ సమయంలో ఎక్కడ ఉన్నది క్షణాల్లో తెలుసుకునే సౌలభ్యం ఉందన్నారు. సమావేశంలో శ్రీకాకుళం 1, 2 డిపో మేనేజర్లు డి.ఢిల్లేశ్వరరావు, ఎన్. అరుణకుమారి, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ (కమర్షియల్) ఎం.సన్యాసిరావు, డీఈఈ రవికుమార్, సూపర్‌వైజర్లు, ఆర్టీసీ ప్రజాసంబంధాల అధికారి బీఎల్‌పీ రావు తదితరులు పాల్గొన్నారు.

వనిత కార్డుల కౌంటర్ ప్రారంభం

శ్రీకాకుళం సిటీ: వనిత కార్డులతో ప్రయాణ రాయితీ పొందాలని ప్రజలకు ఏపీఎస్ ఆర్టీసీ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ కుప్పిలి శ్రీనివాసరావు కోరారు. ఈమేరకు శుక్రవారం శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో వనిత కార్డుల జారీకౌంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెల్ల రేషన్‌కార్డు కలిగిన కుటుంబాలకు వనిత ఫ్యామిలీ కార్డును రూ. 100కు, కుటుంబసభ్యులకు రూ. 20 చెల్లించి మిగిలిన కుటుంబ సభ్యులకు యాడ్‌ఆన్ కార్డులు మంజూరు చేస్తామన్నారు. రెండేళ్ల పాటు ఆర్టీసీ బస్సుల్లో 10శాతం రాయితీ పొందవచ్చున్నారు. రూ. లక్ష ప్రమాదబీమా సౌకర్యం కూడా ఉందన్నారు. ఈ నెల 31వరకు ర కౌంటర్లు కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్లు, ప్రజాసంబంధాల అధికారి బీఎల్‌పీ రావు పాల్గొన్నారు.

తెలగ కులస్థులకు పూర్తిస్థాయి రిజర్వేషన్లు కల్పించండి

డేఅండ్‌నైట్ జంక్షన్ : తెలగ కులస్థులకు పూర్తిస్థాయి బీసీ రిజర్వేషన్లు కల్పించాలని తెలగ సంక్షేమ అధ్యక్షుడు ద్వారపు అజిత్‌కుమార్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలో ఈ కులస్థులు ఆర్థికంగా, విద్యాపరంగా, ఉద్యోగపరంగా , రాజకీయంగా ఎంతో వెనుకబడి ఉన్నారని గుర్తుచేశారు. సరైన ఉపాధి అవకాశాలు లేక వలస కూలీలుగా జీవనం సాగిస్తున్నారని ఆవేదనం వ్యక్తం చేశారు. ఈమేరకు ఎమ్మెల్యే గుండ లక్ష్మిదేవిని శుక్రవారం తన నివాసంలో కలిసి వినితిపత్రం అందజేశారు. తెలగ కులస్థులను బీసీ జాబితాల్లో చేర్చడానికి చొరవ తీసుకోవాలని విన్నవించారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. కాపు కార్పొరేషన్ ఇచ్చిన రుణాలకు సంబంధించి అత్యధిక తెలగకులస్థులకు రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఎ మ్మెల్యేను కలిసిన వారిలో పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు రవికుమార్, వెంకటేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెకరేటరీ భరణి ఉన్నారు.


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఎల్.ఎన్.పేటలో శౌచాలయాలు లేని కుటుంబాలు 2,478

ఎల్.ఎన్.పేట: మరుగుదొడ్లు లేని కుటుంబాలను గుర్తించడంలో జిల్లాలో ఎల్.ఎన్.పేట మండలం మూడో స్థానంలో ఉందని ఎంపీడీఓ సిహెచ్.మోహన్‌ప్రసాద్ తెలిపారు. మండలంలోని 19 పంచాయతీల పరిధిలో మరుగుదొడ్లు లేని కుటుంబాలు 2478 ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పారు. వీటిలో 1238 ఆన్‌లైన్ చేసినట్లు పేర్కొన్నారు. 1030 మంది ఆధార్ నెంబర్లు, రేషన్‌కార్డు నెంబర్లు తప్పుగా ఉండడంతో వాటిని సరిచేయనున్నట్లు తెలిపారు. మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో ఆన్‌లైన్ చేస్తామన్నారు.

మీ భూమిని మీరే సరిచూసుకోండి



ఫిర్యాదులు తీసుకుంటున్న అధికారులు

పెద్దపద్మాపురం(మెళియాపుట్టి): రైతుల భూములు సరిచేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జె.చలమయ్య అన్నారు. శుక్రవారం ఆయన పెద్దపద్మాపురంలో నిర్వహించిన రైతు సేవలో రెవెన్యూ శాఖలో మాట్లాడారు. ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న సమస్య పరిష్కారం చేసుకోవడానికి అవకాశం వచ్చిందని, సరిచేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ లింగాల సంజీవరావు, కార్యదర్శి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

'గ్రామ సభల్లో రైతు సమస్యల పరిష్కారం'



రైతుసేవలో నిర్వహిస్తున్న దృశ్యం

దబ్బపాడు(ఎల్.ఎన్.పేట): గ్రామ సభల్లో రైతుల సమస్యలు పరిష్కరించడం సులభతరం అవుతుందని తహసీల్దార్ కె.అప్పారావు చెప్పారు. మండలంలోని గొట్టిపల్లి, దబ్బపాడు గ్రామాల్లో శుక్రవారం రైతు సేవలో రెవెన్యూ శాఖ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు గ్రామాలకు వచ్చినపుడే రైతులు వారి దృష్టి కి సమస్యలు తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో ఉప తహసీల్దార్ జి.వి.నారాయణమూర్తి, ఆర్ఐలు కె.గోవిందరావు, వై.ఆర్.కె.బాబ్జి సర్వేయర్ జి.గవరయ్య, వీఆర్‌ఓ ఎల్.తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

రేపు అక్షరాస్యత పరీక్షలు



గోడ పత్రిక ఆవిష్కరిస్తున్న దృశ్యం

హిరమండలం: మండలంలోని అన్ని సాక్షర భారత్ కేంద్రాల్లో ఈ నెల 20న అక్షరాస్యత పరీక్షలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కాశీవిశ్వనాథరావు చెప్పారు. శుక్రవారం ఆయన సాక్షర భారత్ కో-ఆర్డినేటర్లుతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లోని నూతన అక్షరాస్యులు, చిన్నతనంలో బడి మానేసిన వారు, గతంలో నిర్వహించిన ఎన్ఐఓఎస్ పరీక్షల్లో సీ గ్రేడ్ వచ్చిన వారు ఈ పరీక్ష రాయవచ్చని తెలిపారు. పాలకొండ డివిజన్ వయోజన విద్య సూపర్‌వైజర్ టి.వైకుంఠరావు అక్షరాస్యత పరీక్షల గోడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల సాక్షర భారత్ కోఆర్డినేటర్ పి.మోహనరావు పాల్గొన్నారు.

'కమిషన్ ఏర్పాటు హర్షణీయం'

పాతపట్నం: రాష్ట్రంలోని బేడ, బుడగ జంగాలలను ఎస్సీలుగా గుర్తించేందుకు కమిషన్‌ను నియమిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయం హర్షణీయమని ఆ కులస్థులు పేర్కొన్నారు. ఈ కులాలకు చెందిన ప్రతినిధి డాక్టర్ రుద్రపంక్తి మల్లికార్జునరావు శుక్రవారం విలేఖర్లతో మాట్లాడుతూ దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్న జంగాలు తమ పిల్లల్ని చదివించుకోలేని స్థితిలో ఉన్నారన్నారు. గతంలో ఎస్సీలుగా గుర్తిస్తూ జారీ చేసిన జీఓ తెలంగాణలోని వారికి మాత్రమే ఉపయోగపడిందని చెప్పారు. ఆయన వెంట ముద్దుబాబు, కళ్యాణ్, విభూతి రాజేష్‌కుమార్ చదువుల విశ్వనాథం, బూరగాపు తేజేశ్వరరావు తదితరులు ఉన్నారు.

కల్వర్టులు శిథిలమైనా పట్టించుకోరా?



సోద గ్రామం వద్ద దుస్థితి



గుమ్మగెడ్డ వద్ద గతుకులమయమైన కల్వర్టు

పాతపట్నం: మండలంలోని పలు గ్రామాల్లో కల్వర్టులు శిథిలావస్థకు చేరాయి. దీంతో వాహనచోదకులు ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని భయపడుతున్నారు. ముఖ్యంగా ఒడిశాలోని పర్లాకిమిడి నుంచి రుగడ గ్రామానికి వెళ్లే బీటీరోడ్డులోని కల్వర్టు చాలా ఏళ్ల కిందటే శిథిలమైంది. అలాగే శోభ గ్రామానికి చేరువలో ఉన్న కల్వర్టు కూడా అలాగే ఉంది. దీంతో వాహనచోదకులు ఈ కల్వర్టుల వద్ద బితుకుబితుకుమంటూ ప్రయాణం చేస్తున్నారు. ముఖ్యంగా భారీ వాహనాలు వచ్చాయంటే ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఈ భారీ వాహనాలు వెళుతున్నప్పుడు కల్వర్టులు కూలిపోతాయేమోనని ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో తిష్ఠవేసిన సమస్యలపై దృష్టి సారించడంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అందుకే శిథిలావస్థకు చేరిన కల్వర్టులకు కనీస స్థాయిలో మరమ్మతులు చేపట్టడం లేదని ఈ ప్రాంత వాసులు అంటున్నారు.

అలాగే పాతపట్నం మండల పరిధి సీది గ్రామానికి వెళ్లే బీటీ రహదారిలో గుమ్మగెడ్డ కల్వర్టు కూడా శిథిలమై ఎప్పుడు కూలిపోతుందో తెలియని స్థితిలో ఉంది. ఓవర్‌లోడ్‌తో వచ్చే వాహనాలు తరచూ ఇక్కడ కూరుకుపోతునే ఉంటాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి శిథిలావస్థకు చేరిన కల్వర్టులకు కనీస స్థాయిలో మరమ్మతులు చేయించాలని లేదా కొత్తవి నిర్మించాలని ఈ ప్రాంత వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

'ప్రతి వీధి సుందరంగా తయారుచేసుకుందాం'



సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

మెళియాపుట్టి: మండల కేంద్రం మెళియాపుట్టిలోని ప్రతి వీధిని సుందరంగా తయారుచేసుకుందామని పాతపట్నం మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు అనపాన రాజశేఖరరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మెళియాపుట్టి పొందరవీధిలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వీధి సీసీ రోడ్డుతో పాటు మొక్కలను, వీధిదీపాలను ఏర్పాటు చేసుకోగలిగితే మెళియాపుట్టి సుందరంగా కనిపిస్తుందని చెప్పారు. సర్పంచ్ తలసముద్రం భారతి మాట్లాడుతూ ప్రతి ఇల్లు పరిశుభ్రంగా ఉంటే వీధంతా సుందరంగా తయారుచేసుకోగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు సురేష్ భాస్కర్‌గౌడో, మండల పరిషత్ సీనియర్ సహాయకుడు కిల్లారి నారాయణరావు, వట్టికూళ్ల చక్రి, ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ బసవ భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'నేతాజీ కార్యదీక్ష యువతకు స్ఫూర్తిదాయకం'



నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

కొరసవాడ(పాతపట్నం): నేతాజీ సుభాష్ చంద్రబోస్ కార్యదీక్ష యువతకు స్ఫూర్తిదాయకమని స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎస్.ఎ.మంగమ్మ, తదితరులు అన్నారు. నేతాజీ వర్ధంతిని శుక్రవారం పాఠశాల ఆవరణలో రామరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వాతంత్ర సంగ్రామం సమయంలో నేతాజీ చేసిన సేవలు శ్లాఘనీయమని వక్తలు అన్నారు. అంతకుముందు నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు పారశెల్లి రామరాజు, ఉపాధ్యాయలు, విద్యార్థులు పాల్గొన్నారు.

'వ్యాపారులకు జీఎస్‌టీపై అవగాహన తప్పనిసరి'



మాట్లాడుతున్న అసిస్టెంట్ కమిషనర్ ఆనందరావు

కొత్తూరు: వ్యాపారులు జీఎస్‌టీపై అవగాహన పెంచుకోవాలని జీఎస్‌టీ అసిస్టెంట్ కమిషనర్ పి.ఆనందరావు అన్నారు. శుక్రవారం ఆయన కొత్తూరులో హిరమండలం, భామిని, కొత్తూరు మండలాల వ్యాపారులతో నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. జీఎస్‌టీ విధానంలో వ్యాపారులు రికార్డులను పారదర్శకంగా నిర్వహించాలని చెప్పారు. అక్రమాలు, తప్పుడు నివేదికలు చూపకుండా వాస్తవాలను నమోదు చేయాలన్నారు. కొనుగోలు, అమ్మకాల పన్ను ఒకేసారి పడనుందని, దీనిపై ఎటువంటి అపోహలు వద్దని చెప్పారు. ప్రతి వ్యాపారి కొనుగోలు, అమ్మకాల రికార్డులను సక్రమ పద్ధతిలో చూపించాలన్నారు. సదస్సులో శ్రీరామమూర్తి, ఉమామహేశ్వరరావు, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

'నిర్వాసితులపై దాడి శోచనీయం'

మెళియాపుట్టి: వంశధార నిర్వాసితులను అణచివేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుండడం శోచనీయమని సీపీఎం నాయకుడు తాడేల భూపతిరావు అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వంశధార నిర్వాసితులపై పోలీసులతో దాడులు చేయించడం మానుకోవాలని కోరారు. శాంతియుతంగా పోరాడుతున్న నిర్వాసితులను రెచ్చగొడుతోందని అన్నారు. నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించకుండా గ్రామాలను ఖాళీ చేయమనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఆయన వెంట సూరయ్య, మోహనరావు ఉన్నారు.

'ఎస్సీ, ఎస్టీ నిర్వాసితులకు న్యాయం చేయాలి'



మాట్లాడుతున్న దళిత సంఘ నాయకుడు

హిరమండలం: వంశధార రిజర్వాయర్ ముంపు గ్రామాల్లోని ఎస్సీ, ఎస్టీ నిర్వాసితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ మోనిటరింగ్ కమిటీ సభ్యుడు కంఠవేణు కోరారు. శుక్రవారం ఆయన పాడలి, దుగ్గుపురం నిర్వాసిత గ్రామాల్లో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

నేడు నివగాంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

కొత్తూరు: నివగాం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. సబ్ స్టేషన్ మరమ్మతు పనులు చేపడుతుండడంతో ఆకులతంపర, బలద, నివగాం గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు, ఈ విషయాన్ని గుర్తించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

పాతపట్నంలో సినిమాలు

ఉమామహల్: జయ జానకి నాయక

హిరమండలంలో..

వరలక్ష్మి : లై

కొత్తూరులో..

గౌరీశంకర : జయ జానకి నాయక

ఉమాశంకర: లై

ఘనంగా లక్ష్మీ కుబేర పూజలు



పొందూరు: మండల కేంద్రంలో వెలసిన స్వర్ణ కంచి కామాక్షి ఆలయంలో శుక్రవారం లక్ష్మీ కుబేర పూజలు నిర్వహించారు. బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు పూజించిన స్వర్ణ కంచి కామాక్షి విగ్రహాన్ని విశాఖ నుంచి తెప్పించారు. విప్ సతీమణి, మాజీ ఎంపీపీ కూన ప్రమీల, ఎంపీటీసీ సభ్యురాలు అనూష తదితరులు సామూహిక కుంకుమ పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ జిల్లా సంఘం అధ్యక్షుడు ఎస్.ధనుంజయ రావు పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న విప్ సతీమణి కూన ప్రమీల

మృత్యుపాశాలు..

- ప్రమాదకర స్థితిలో కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలు
- విద్యుదాఘాతంతో రెండు నెలల్లో ముగ్గురి మృతి
- విద్యుత్‌శాఖపై మండలవాసుల ఆగ్రహం

పొందూరు: మండలంలో అత్యంత కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలు ప్రజలపాలిట యమపాశాలుగా మారుతున్నాయి. సరి చేయాల్సిన విద్యుత్‌శాఖ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈకారణంగా పలువురు విద్యుదాఘాతానికి గురై మృత్యువాత పడ్డారు. వారి కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యాయి. విద్యుత్‌శాఖ సిబ్బంది నిర్లక్ష్య వైఖరిపై మండలవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత రెండు నెలల్లో మండలంలో వివిధ గ్రామాలకు చెందిన ముగ్గురు వ్యక్తులు విద్యుదాఘాతానికి గురై ప్రాణాలు వదిలారు. ముఖ్యంగా గ్రామాల్లో విద్యుత్ తీగలు కిందికి వేలాడడంతోపాటు పలు కారణాల వల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గ్రామాల్లో పొలాల మీదుగా ఉండే విద్యుత్ తీగలు మరీ ప్రమాదకరంగా మారాయి. విద్యుత్‌శాఖ క్షేత్రస్థాయి సిబ్బంది ఎప్పటికప్పుడు పరిశీలన జరిపి అవసరమైన వాటిని సరిచేయాల్సి ఉన్నప్పటికీ తగిన చర్యలు తీసుకోకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. పంట పొలాల మధ్య వెళ్తున్న విద్యుత్ తీగలు పంటలను తాకే స్థాయిలో ఉన్నాయి.

ప్రమాదాలు ఇలా....

మండలంలో రెండు నెలల్లో జరిగిన ప్రమాదాల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోవడాన్ని బట్టి చూస్తే పరిస్థితి తీవ్రత అర్థమవుతోంది. రెండునెలల క్రితం జాడపేట గ్రామంలో పొలంలో విద్యుత్ తీగ తెగి స్టార్‌కనెక్షన్ వైరుపై పడింది. గ్రామానికి చెందిన జాడ వెంకట రమణ అనేవ్యక్తి అనుకోకుండా ఆ వైరును తాకడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పది రోజుల క్రితం కృష్ణాపురం గ్రామంలో దళ్ళిపేటకు చెందిన పెయ్యిల తవుడు అనే గొర్రె కాపరి విద్యుత్‌తీగలు తాకడంతో మృతిచెందారు. రెండురోజుల క్రితం ఇల్లయ్య పేట గ్రామానికి చెందిన కొంచాడ వెంకట రమణ అనే 22 ఏళ్ళ యువకుడు తమ పొలంలోనే విద్యుత్ తీగలకు బలయ్యాడు. రెండు నెలల్లోనే ఈ విధంగా ప్రమాదాలు చోటుచేసుకోవడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా విద్యుత్ శాఖ తగిన చర్యలు తీసుకోకపోతే మరెంతోమంది అమాయకులు బలికాక తప్పదు.



పొలంలో కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలు

ఎప్పటికైనా ప్రమాదమే..



మా పొలంగుండా వెళ్లే విద్యుత్ తీగలు చాలా కిందకి ఉన్నాయి. ఎన్నిసార్లు విద్యుత్ సిబ్బందికి చెప్పినా పట్టించుకోవడం లేదు. పొలంలో పని చేయాలంటేనే భయంగా ఉంటోంది. వాటిని సరిచేయకపోతే మాకు ఎప్పటికైనా ప్రమాదమే.

- వి.శ్రీదేవి, వావిలపల్లిపేట

విద్యుత్‌శాఖ సిబ్బంది నిర్లక్ష్యమే



విద్యుత్ ప్రమాదాలకు ఆ శాఖ సిబ్బంది నిర్లక్ష్యమే కారణం. ప్రమాదం ఉందని ఎన్నిసార్లు చెప్పినా లైన్‌మెన్లు స్పందించరు. విద్యుత్‌తీగలు సరిచేయాలని నెలలు తరబడి మొత్తుకున్నా సరిచేసిన పాపాన పోవడం లేదు.

- కె.గిరిబాబు, మాజీ సర్పంచ్, రాపాక

యుద్ధప్రాతిపదికన మరమ్మతులు

మండలానికి వచ్చి కొద్ది నెలలే అయ్యింది. ప్రస్తుతం మండలంపై పూర్తి అవగాహన రాలేదు. మండలంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను, విద్యుత్‌తీగలను మార్చేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నాం.

- వరదరాజులు, ఏఈ, విద్యుత్‌శాఖ, పొందూరు

మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం

ఆమదాలవలస: పురపాలక సంఘంలో పూర్తి స్థాయిలో తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టామని మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, టీడీపీ నాయకురాలు కూన ప్రమీల అన్నారు. 1వవార్డు తిమ్మాపురం గ్రామం వద్ద హుదూద్ నిధుల సహాయంతో నిర్మిస్తున్న 512 ఇళ్ల కాలనీ సమీపంలో రూ.1.30 కోట్ల వ్యయంతో రక్షిత మంచినీటి పథకం నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. పురపాలకసంఘం ఏర్పడి మూడు దశాబ్దాలు గడుస్తున్నా తిమ్మాపురం గ్రామానికి తాగునీరు అందించలేదన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు కాలనీ వాసులకు తాగునీటి సమస్యను అధిగమించే ఉద్దేశ్యంతో విప్ కూన రవికుమార్ సహాయంతో రక్షిత మంచినీటి పథకం నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని తెలిపారు. రూ.1.28 కోట్ల హుదూద్ నిధులతో కాలనీలో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టనున్నామని, రూ.83లక్షలతో సీసీ రోడ్లు నిర్మిస్తామని చెప్పారు. అలాగే రూ.38లక్షల వ్యయంతో మెటల్ రోడ్డు నిర్మాణం, రూ.30 లక్షలతో విద్యుత్ సదుపాయం కల్పిస్తున్నామని వివరించారు. మౌలిక సదుపాయాలు కల్పించి పేదలకు పక్కా ఇళ్ల మంజూరు చేయడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సంపతిరావు మురళీరావు, టీడీపీ పట్టణ అధికార ప్రతినిధి టి.విద్యాసాగర్, కమిషనర్ బి.రాము, హౌసింగ్ ఈఈ శ్రీనివాసరావు, డీఈ రంగారావు, ఏఈ డీబీ శ్రీనివాసరావు, టీపీఎస్ జి.సీతారాం, బోర గోవిందరావు పాల్గొన్నారు.



మంచినీటి పథకానికి శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గీత

విద్యార్థులకు పేట్ల పంపిణీ

కుమ్మరిపేట (ఆమదాలవలస రూరల్): కుమ్మరిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు సర్పంచ్ జోగి చంద్రశేఖర్ భోజనం ప్లేట్లను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కె.వాసుదేవరావు పాల్గొన్నారు.



ప్లేట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్

ఎంపీడీవోగా రవీంద్రబాబు

బూర్జ: మండల పరిషత్ ఇన్‌చార్జి అభివృద్ధి అధికారిగా రవీంద్రబాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న ఎంపీడీవో సీహెచ్ లక్ష్మీబాయ్ దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో ఆమె స్థానంలో ఆమదాలవలస ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ రవీంద్రబాబును ఇన్‌చార్జి ఎంపీడీఓగా నియమించారు.

వెంకటసాయి విద్యార్థికి ట్రిపుల్ ఐటీ

సరుబుజ్జిలి: మండలంలోగల శ్రీవెంకటసాయి ప్రైవేటు స్కూల్ విద్యార్థి పనుకు వంశీకి నూజివీడు ట్రిపుల్ ఐటీలో సీటు వచ్చిందని పాఠశాల కరస్పాండెంట్ కూన జగన్నాథం తెలియజేశారు. ఈసందర్భంగా విద్యార్థిని అభినందించారు.

'ఆదినారాయణను మంత్రివర్గం నుంచి తొలగించండి'

పొందూరు: దళితులపై అనుచిత వాఖ్యలు చేసిన రాష్ట్రమంత్రి ఆదినారాయణరెడ్డిని రాష్ట్ర మంత్రివర్గం నుంచి వెంటనే తొలగించాలని దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సోకేటి నాగరాజు డిమాండ్ చేశారు.

నేడు రుణమేళా ధ్రువీకరణ పత్రాలు పరిశీలన

ఆమదాలవలస: బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు, ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి కల్పన కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ధ్రువీకరణ పత్రాలను శనివారం పరిశీలిస్తారని మున్సిపల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము తెలిపారు.

కార్మిక సమస్యలు పరిష్కరించండి

దూసి(ఆమదాలవలస రూరల్): కాన్‌కాస్ట్ ఫ్యాక్టరీలో కార్మిక సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం ఆగదని సీఐటీ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.గోవిందరావు అన్నారు. కాన్‌కాస్ట్ ఫ్యాక్టరీ గేటు వద్ద కార్మికులతో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి నెల నుంచి వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పి.శ్రీనివాసరావు, డి.కాళిదాసు, కె.ధనుంజయరావు, సీహెచ్ జానకీరావు, పి.రామచంద్రరాజు, ఎం.లక్ష్మణరావు, బి.రాఘవేంద్ర, ఎ.గోవింద, బి.రమణారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న కాన్‌కాస్ట్ కార్మికులు

చలో కార్మికశాఖ కార్యాలయం నేడు..

ఈనెల 19 వతేదీ శనివారం చలో కార్మిక శాఖ కార్యాలయం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డి.గోవిందరావు పిలుపు నిచ్చారు.

బయోమెట్రిక్‌తో హాజరు పారదర్శకం

పొందూరు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు పారదర్శకంగా ఉండాలంటే బయోమెట్రిక్ విధానంతోనే సాధ్యమని శ్రీకాకుళం డివిజన్ డిప్యూటీ విద్యాశాఖాధికారి వీఎస్ఎస్ సుబ్బారావు అన్నారు. కింతలి జడ్పీ ఉన్నత పాఠశాలను ఆయన శుక్రవారం సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఉన్నత పాఠశాలలకు బెంచీలు సరఫరా చేశామని తెలిపారు. ఈ ఏడాది ప్రతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో శతశాతం ఫలితాలు సాధించడమే ప్రణాళికలు రూపొందించామని చెప్పారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని హెచ్ఎం గోవిందరావుతో పాటు ఉపాధ్యాయులకు సూచించారు.

రెవెన్యూ సేవలు వినియోగించుకోండి

ఆమదాలవలస: రైతు భూ సమస్యల తక్షణ పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు ఉపయోగ పడుతున్నాయని తహసీల్దార్ ఎస్.బాల్జీరావు అన్నారు. తిమ్మాపురంలో శుక్రవారం రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం ఆయన అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సంపతిరావు మురళీరావు, సర్వేయర్ బొడ్డేపల్లి గోవిందరావు, ఆర్ఐ రామచంద్రరావు పాల్గొన్నారు.

పొందూరు: అధికారులతో తమకు అవసరమైన సేవలు పొందడం రైతుల హక్కు అని తహసీల్దార్ వరప్రసాదరావు అన్నారు. తోలాపిలో శుక్రవారం రైతుసేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ ఈశ్వర రావు, వీఆర్వోలు జనక చక్రవర్తి, రంగారావు, నీటి సంఘం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ పొన్నాడ రామారావు తదితరులు పాల్గొన్నారు.

బూర్జ: రైతుల భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం రైతు సేవలో రెవెన్యూ కార్యక్రమం నిర్వహిస్తోందని ఆర్ఐ వెంకటరమణ తెలిపారు. మండలంలోని జంగాలపాడు, గోపిదేవిపేట, వావాం గ్రామాల్లో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ 24 దరఖాస్తులు వచ్చినట్టు ఆర్ఐ చెప్పారు. ఆర్ఐ సత్యవతి, సర్వేయర్ భాస్కరరావు, వీఆర్వోలు రెయ్యన్న, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

నందికొండ(సరుబుజ్జిలి): గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న రైతు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తహసీల్దారు ప్రభాకర్ జేమ్స్ అన్నారు. మండలంలోగల నందికొండ, మర్రిపాడు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభల్లో తహసీల్దారు హాజరై మాట్లాడారు. డీటీ ఎంఎన్ ప్రసాద్, తహసీల్దారు వేర్వేరుగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్వేయర్ పీవీ సూర్యనారాయణ, ఆర్ఐలు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, పలు శాఖల సిబ్బంది, సర్పంచ్ ప్రతినిధి బి.సింహాచలం, పలువురు రైతులు హాజరైతిరి.

సీఆర్‌పీ పోస్టుకు ఇంటర్వ్యూలు

బూర్జ: మండలంలో గుత్తావిల్లి క్లస్టర్‌కు సంబంధించి గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం ఖాళీలను భర్తీ చేసేందుకు శుక్రవారం ఇంటర్వ్యూ నిర్వహించారు. స్థానిక ఎంఆర్‌సీ భవనంలో ఎంఈవో ఐ.వెంకటరావుతోపాటు హెచ్ఎంలు సోమేశ్వరరావు, కృష్ణవేణిలతో కూడిన కమిటీ ఇంటర్వ్యూలు నిర్వహించింది. అయితే ఈపోస్టుకు ఎనిమిది మంది దరఖాస్తు చేసుకోగా వీరిలో ముగ్గురు మాత్రమే ఇంటర్వ్యూకు హాజరయ్యారని ఎంఈవో తెలిపారు.

మహారాజ మార్కెట్‌పై సర్వే

పొందూరు: మండల కేంద్రంలోని మహారాజ మార్కెట్‌ను విజయనగరం వంశీకులు సర్వే చేయించారు. మహారాజ మార్కెట్‌కు సంబంధించి 1.70 ఎకరాల భూమి ఉంది. దశాబ్దాలుగా మార్కెట్‌లో కొంతమంది వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారు. ఇప్పటివరకు మార్కెట్‌ను దివానులు ఆశీల్లవాళ్లకు ఇవ్వడం.. వారు వ్యాపారుల నుంచి ఆశీళ్ల వసూలు చేస్తున్నారు. అయితే అనధికారికంగా విక్రయాలు జరుగుతున్నాయని దివాన్ వంశీకులకు ఫిర్యాదులు అందినట్లు సమాచారం. దీంతో వారు మార్కెట్‌ను సమగ్రంగా సర్వే నిర్వహిస్తున్నారు. ఈనేపథ్యంలో మార్కెట్‌ను విక్రయించవచ్చనే సమాచారం జోరుగా వినిపిస్తోంది. దీంతో వ్యాపారుల్లో ఆందోళన నెలకొంది. అయితే మార్కెట్‌ను విక్రయిస్తే కొనుగోలు చేసి సొంతం చేసుకుంటేనే మంచిదని కొంతమంది వ్యాపారులు భావిస్తున్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌తో పూర్తిస్థాయి రక్షణ

కొర్లకోట(ఆమదాలవలస రూరల్): చిన్నారులకు పూర్తిస్థాయిలో రక్షణ కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వైద్యురాలు పి.అరుణ అన్నారు. తొగరాం పీహెచ్‌సీ పరిధి కొర్లకోటలో సన్‌రైజ్ పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్లు వేసే కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంఆర్ వ్యాక్సిన్‌తో తట్టు, పొంగు వ్యాధుల నుంచి పిల్లలకు రక్షణ కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఈవో అప్పారావు, ఏఎన్ఎం లీలావతి, పాఠశాల కరస్పాండెంట్స్ పి.శిరీష, భారతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం చంద్రన్న బీమా

కొంగరాం(ఎచ్చెర్ల): చంద్రన్న బీమా పేదలకు వరం లాంటిదని జన్మభూమి కమిటీ సభ్యుడు గోపిన నాగేంద్రకుమార్ అన్నారు. మండలం కొంగరాం గ్రామానికి చెందిన అందవరపు అనంతరావు మృతి చెందాడు. ఆయన భార్య లక్ష్మికి చంద్రన్న బీమా తక్షణ సాయం కింద రూ. 5 వేలు ఆయన శుక్రవారం అందజేశారు. మిగతా రూ. 25వేలు బ్యాంకు ఖాతాలో జమచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామైక్య అధ్యక్షురాలు గోపిన సుధారాణి పాల్గొన్నారు.



చంద్రన్న బీమా అందజేస్తున్న దృశ్యం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

రేపు ప్రాథమిక అక్షరాస్యత పరీక్ష

ఎచ్చెర్ల: సాక్షరత భారత్ కేంద్రాల ద్వారా అక్షరాస్యులైన వారికి ఈ నెల 20వ తేదీన ప్రాథమిక అక్షరాస్యత పరీక్ష నిర్వహించనున్నట్టు ఏపీవో నాగేశ్వరరావు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సాక్షర భారత్ కో-ఆర్డినేటర్లతో సమావేశం శుక్రవారం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో 1028 మంది ఈ పరీక్ష రాయనున్నట్టు తెలిపారు. ఎంపీడీవో బీబీ మిశ్రో మాట్లాడుతూ నూతన అక్షరాస్యులు ఈ పరీక్షకు తప్పనిసరిగా హాజరయ్యేలా కోఆర్డినేటర్లు చూడాలన్నారు. అనంతరం దీనికి సంబంధించి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మండల కో-ఆర్డినేటర్ నక్క చంద్రశేఖరరావు పాల్గొన్నారు.

27న 'నవరత్నాల'పై అవగాహన సభ



మాట్లాడుతున్న గొర్లె కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల: వైసీపీ అధికారంలో వస్తే నవరత్నాలు పేరిట సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తామని వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి ప్రకటించారని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త గొర్లె కిరణ్‌కుమార్ తెలిపారు. నవరత్నాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ నెల 27న లావేరు మండలం సుభద్రాపురంలో బహిరంగ సమావేశం నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టీడీపీకి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో పార్టీ నేతలు సనపల నారాయణరావు, మాడుగుల మురళీధర్‌బాబా, జరుగుళ్ల శంకరరావు కళ్లేపల్లి తిరుపతిరావు, పంచిరెడ్డి రాంబాబు, కన్నబాబు పాల్గొన్నారు.

కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం

చిలకపాలెం(ఎచ్చెర్ల): ఈ ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరూ కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించుకోవాలని ప్రభుత్వ మహిళా కళాశాల(శ్రీకాకుళం) ఉపన్యాసకులు పి.త్రినాధరావు అన్నారు. స్థానిక శివానీ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న ఎన్‌వైకే వలంటీర్ల శిక్షణ తరగుతుల్లో ఆయన శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ నేర్చుకోవడం వల్ల మనకు అన్ని విధాలుగా ఉపయోగపడుతుందన్నారు.యువత చైతన్యంతోనే సమాజం అభివృద్ధి బాటలో పరుగులు తీస్తుందన్నారు. అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకొని స్వయం ఉపాధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ డి.విష్ణుమూర్తి, గీతా ఫౌండేషన్ ప్రతినిధి గీతా శ్రీకాంత్, ఎన్‌వైకే ప్రతినిధి సీర సత్యనారాయణ, సోషల్ వర్కర్ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌వోలపై చర్యలకు రంగం సిద్ధం

రణస్థలం : కొవ్వాడలో అణువిద్యుత్ కేంద్రం భూసేకరణకు సంబంధించి పరిహారం చెల్లింపులో విషయంలో ఇద్దరు వీఆర్వోలపై వేటు పడనుంది. కోటపాలెం ఇన్‌చార్జి వీఆర్వోగా పనిచేసిన జగన్నాథం, వీఆర్వో వెంకన్నలు అవకతవకలకు పాల్పడినట్టు ఉన్నతాధికారులకు రైతులు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోనున్నట్టు విశ్వసనీయ సమాచారం.

ఎస్‌ఎంపురం గురుకులానికి... కొత్త హంగులు

● రూ. 60లక్షలతో డార్మెటరీ ● రూ.1.2 లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణం



ఎస్‌ఎంపురంలోని ఏపీ గురుకుల పాఠశాల

ఎస్‌ఎంపురం(ఎచ్చెర్ల): ఉత్తమ ఫలితాల సాధనలో తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకుంది మండలంలోని ఎస్‌ఎంపురంలోని ఏపీ గురుకుల పాఠశాల. పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధిస్తున్న ఆ పాఠశాల విద్యార్థులకు ఇప్పటి వరకూ అరకొర సౌకర్యాలే గతయ్యాయి. ఎట్టకేలకు ఆ పాఠశాలకు కొత్త హంగులు సమకూరుతున్నాయి. లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ఇందులో భాగంగానే రూ. 60 లక్షలతో డార్మెటరీ, రూ. 1.2లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. మౌలిక సదుపాయాలైన ఫర్నీచర్, మంచాలు, కుర్చీలు, బీరువాలు, టేబుల్స్ తదితర సామగ్రిని సమకూర్చేందుకు రూ. 32లక్షలతో ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఇవి త్వరలోనే సమకూర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటి వరకూ డార్మెటరీ, మరుగుదొడ్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చేది. కనీస సౌకర్యాలు లేక వారు పడే బాధలు వర్ణణాతీతం. ఈ పాఠశాలలో 5 నుంచి 10వ తరగతి వరకు 480 మంది విద్యార్థులకు ఈ సమస్యలు ఇక తీరనున్నాయి. అలాగే ఇక్కడ లేబొరేటరీ, గ్రంథాలయం, డిజిటల్ తరగతులు ఏర్పాటు చేయాల్సి ఉంది.



డార్మెటరీ నిర్మాణం కోసం చేపడుతున్న పనులు



మరుగుదొడ్లను నిర్మిస్తున్న దృశ్యం

సమస్యలు తీరనున్నాయి..



గురుకుల పాఠశాలలో డార్మెటరీ లేక విద్యార్థులు తీవ్ర అవస్థలు పడేవారు. రూ. 60 లక్షలతో చేపడుతున్న డార్మెటరీ నిర్మాణం పూర్తయితే చాలా వరకు సమస్యలు పరిష్కారమైనట్టే. అలాగే రూ. 32 లక్షలతో మౌలిక వసతులైన ఫర్నీచర్, మంచాలు, కుర్చీలు, బీరువాలు తదితర సామగ్రిని సమకూర్చేందుకు ప్రతిపాదించాం.

- కిమిడి జగన్మోహనరావు, ప్రిన్సిపాల్, ఏపీ గురుకుల పాఠశాల, ఎస్‌ఎంపురం

గొయ్యి తవ్వారు.. వదిలేశారు..

రణస్థలం : నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే జాతీయ రహదారిపై ప్రైవేట్, ప్రభుత్వ అవసరాలకు గోతులు తీసి.. పూడ్చకుండా వదిలేస్తున్నారు. దీంతో అటుగా వెళ్లే ప్రయాణికులకు అవస్థలు తప్పడం లేదు. ఇందుకు నిదర్శనమే మండల కేంద్రంలోని జాతీయ రహదారికి ఆనుకొని కేబుల్ నెట్‌వర్క్ కోసం 4 అడుగుల వెడల్పు, 5 అడుగుల లోతుతో కొద్దిరోజుల కిందట గోతులు తీశారు. పనులు నిలిచిపోవడంతో గోతులు అలా ఉండిపోయాయి. దీంతో వాహనచోదకులు, పాదచారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులు గోతుల్లో పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. వర్షాకాలం కావడంతో గుంతలో నీరు చేరి చెరువును తలపిస్తోంది. ఇప్పటికైనా సంబంధిత సిబ్బంది త్వరతిగతిన కేబుల్ పనులు పూర్తిచేసి గోతులు పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.



జాతీయ రహదారిపై గోతులు తీసిన దృశ్యం

సెప్టెంబర్ 11 నుంచి వర్సిటీలో వర్క్‌షాపు

ఎచ్చెర్ల: స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో వచ్చే నెల 11 నుంచి 15 వరకు ప్రత్యేక విద్య బోధించే టీచర్లు, లెక్చరర్లకు 'స్పీక్ ఫర్ కౌన్సెలింగ్ ఫేరెంట్స్ ఆఫ్ స్టూడెంట్స్ విత్ స్పెషల్ నీడ్స్' అనే అంశంపై వర్క్‌షాపు నిర్వహించనున్నట్టు ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ హనుమంతు సుబ్రమణ్యం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్‌సీఐ (న్యూ ఢిల్లీ) సౌజన్యంతో ఈ వర్క్‌షాపు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. మరిన్ని వివరాలు అంబేద్కర్ వర్సిటీ వెబ్‌సైట్‌లో పొందుపర్చామన్నారు. 30 మందికి మాత్రమే శిక్షణ ఇవ్వనున్నామని, ఆసక్తి గలవారు ఈ నెల25లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

నష్టపరిహారాన్ని సద్వినియోగపర్చుకోండి

● **జేసీ చక్రధరబాబు**

కొవ్వాడ (రణస్థలం) : కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన అణువిద్యుత్ కేంద్రం కోసం స్థానిక రైతులు భూములు ఇవ్వడం మంచి శుభపరినామమని జేసీ చక్రధరబాబు అన్నారు. శుక్రవారం కొవ్వాడ గ్రామాన్ని ఆయన సందర్శించారు. అభివృద్ధికి సహకరిస్తున్న కొవ్వాడ గ్రామస్థులను ఆయన అభినందించారు. భూములు కోల్పోయిన రైతులకు వచ్చే నష్టపరిహారాన్ని సక్రమైన పద్ధతిలో వినియోగించుకోవాలని సూచించారు. బయోమెట్రిక్ ద్వారా నష్టపరిహారం చెల్లించనున్నామని ఆయన తెలిపారు. రైతులకు ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈయనతో పాటు ఆర్‌ఐ మూర్తి, తదితరులు ఉన్నారు.



కొవ్వాడ మత్స్యకారులతో మాట్లాడుతున్న జేసీ

మహిళా మోర్చ అధ్యక్షురాలిగా నలిని

రణస్థలం : మహిళా మోర్చ అధ్యక్షురాలిగా ఉప్పలపాటి నలిని, ప్రధాన కార్యదర్శిగా పి. లక్ష్మీ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. మండలంలోని వేలుపురాయిలో బీజేపీ సీనియర్ నాయకుడు ఎస్.వి. సన్యాసిరావు ఆధ్వర్యంలో మహిళా మోర్చ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా మోర్చ అధ్యక్షురాలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రత్నకుమారి, బీజేపీ నేతలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడండి

రణస్థలం : ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని మేమున్నాం సంస్థ అధ్యక్షుడు పి.సాయిరాం అన్నారు. స్థానిక హైస్కూల్‌లో మట్టి వినాయకుని విగ్రహాలపై వ్యాచరచన పోటీలు శుక్రవారం నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన వినాయక ప్రతిమలను వాడడం వల్ల పర్యావరణం విషతుల్యమవుతుందన్నారు. మట్టి వినాయక విగ్రహాలు వాడడం వల్ల పర్యావరణ పరిరక్షణ సాధ్యమని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కస్తాం

జీరుపాలేం (రణస్థలం) : రైతులు సమస్యలు పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కె.శ్రీరాములు అన్నారు. మండలం జీరుపాలెంలో రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలు తమ దృష్టికి వస్తే పరిష్కరిస్తామన్నారు.

మాకివలసలో పారిశుధ్య కార్యక్రమాలు

మాకివలస(నరసన్నపేట): మాకివలసలో శుక్రవారం పారిశు ధ్య కార్యక్రమాలు చేపట్టారు. సర్పంచ్ యాళ్ల వేణుగోపాలరావు ఆధ్వర్యంలో డ్రైనేజీల్లోని మురికిని తొలగించారు. ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో స్వచ్ఛభారత్ పాటించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సూరప్పుడు తదితరులు పాల్గొన్నారు.



మాకివలసలో పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్న దృశ్యం

అంగన్‌వాడీ కేంద్రాలకు వంట పాత్రల పంపిణీ



వంట పాత్రలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ కల్పనా రాంబాబు

పోలాకి: పోలాకి పంచాయతీ పరిధిలోగల ఎనిమిది అంగన్‌వాడీ కేంద్రాలకు సర్పంచ్ లుకలాపు కల్పనా రాంబాబు శుక్రవారం వంట పాత్రలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాల్లో ప్రవేశపెట్టిన అన్నఅమృతహస్తం పథకం నిర్వహణకు వంట పాత్రలు లేనందున పంచాయతీ నిధుల నుంచి వితరణగా అందజేశామని సర్పంచ్ చెప్పారు. కార్యక్రమంలో వంశధార ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు మిరియప్పల్లి వెంకట అప్పలనాయుడు, సరోజిని, దుర్గమ్మ, రాజ్యలక్ష్మి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

20న ఎన్‌ఐవోఎస్ పరీక్షలు

సారవకోట: మండలంలో ఈనెల 20న ఎన్‌ఐవోఎస్ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్ వెలమల విజయలక్ష్మి తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో శుక్రవారం నిర్వహించిన గ్రామ కోఆర్డినేటర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. మండలం 60 కేంద్రాల్లో 1,068మంది ఎన్‌ఐవోఎస్ పరీక్షలు రాయనున్నట్టు తెలిపారు. ఈ పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలని గ్రామ కోఆర్డినేటర్లకు ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ కోఆర్డినేటర్లకు పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ అందించారు.

22న ఉచిత నేత్ర వైద్య శిబిరం

సారవకోట: ఈనెల 22న మండలంలోని అలుదు గ్రామంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు స్వర్గీయ వరుదు పరిమళ చారిటబుల్ ట్రస్టు ప్రతినిధి వరుదు వంశీకృష్ణ తెలిపారు. విశాఖ పట్నానికి చెందిన శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రి వారు పర్యవేక్షణలో ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

ఘనంగా శ్రీముఖలింగేశ్వరుని గ్రామోత్సవం

శ్రీముఖలింగం (జలుమూరు): దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీముఖలింగంలో పార్వతీ పరమేశ్వరులకు శుక్రవారం సాయంత్రం ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. శ్రావణ మాసం బహుళ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని గ్రామోత్సవం చేపట్టారు. అర్చకులు అప్పారావు, నారాయణమూర్తి, శ్రీకృష్ణ, సింహాచలం, పలువురు భక్తులు పాల్గొన్నారు.



గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

నేడు పశువైద్యశాల ప్రారంభం

జలుమూరు: జలుమూరులో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ పశువైద్యశాలను స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి శనివారం ప్రారంభిస్తున్నట్లు పశువైద్యాధికారి ఉప్పాడ తిరుపతిరావు తెలిపారు.

29న డివిజన్ స్థాయి యువజనోత్సవాలు

జలుమూరు: టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 29న టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డివిజన్‌స్థాయి యువజనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పి.వాసుదేవరావు తెలిపారు. ఈసందర్భంగా నిర్వహిస్తున్న పోటీలకు 15 నిండి 29 సంవత్సరాలు లోపు వయసుగల యువతీ యువకులు మాత్రమే అర్హులన్నారు. డివిజన్‌స్థాయిలో ప్రథమస్థానం పొందిన విజేతలు జిల్లాస్థాయి యువజనోత్సవ పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలియజేశారు.

నేడు సరస్వతీదేవి విగ్రహం ఆవిష్కరణ

జలుమూరు: కత్తిరివానిపేట ప్రాథమిక పాఠశాలలో నూతనంగా నిర్మించిన సరస్వతిదేవి, మహాత్మాగాంధీ విగ్రహాలను ఎంఈవో బి.మాధవరావు శనివారం ప్రారంభిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు యూ.సురేష్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా విరాళాలు అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

కరువు తీరా.. వాన

నరసన్నపేట/సారవకోట: పలు గ్రామాల్లో శుక్రవారం భారీ వర్షం కురవడంతో అన్నదాతల్లో ఖరీఫ్‌పై ఆశలు చిగురించాయి. గోపాలపెంట, పోతయ్యవలస, నర్సింగరాయుడుపేట, పాలకొండపేట, లుకలాం ప్రాంతాల్లో ఊబాలు ఊపందుకున్నాయి. వర్షాలు లేక ఎండిన ఎదపొలాలు వర్షంతో కళకళలాడుతున్నాయి.

నత్తే నయం..

- కొమనాపల్లి వంతెన పనులు ఈ ఏడాదైనా పూర్తయ్యేనా..?
- ఏటా తప్పని పడవ ప్రయాణం
- వంతెన కోసం ఎదురుచూస్తున్న ఆరు మండలాల ప్రజలు

జలుమూరు: కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.. అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల కొమనాపల్లి వద్ద వంశధారనదిపై చేపడుతున్న వంతెన పనులు నత్తనడకన సాగుతున్నాయి. గత ప్రభుత్వం హయాంలో వంశధారనదిపై వంతెన నిర్మాణానికి రూ.48 కోట్లు ఎండీఆర్ నిధులు మంజూరుచేసి టెండర్లను గుత్తేదారుకు ఖరారు చేశారు. ఈ పనులను 2014లో అప్పటి ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు ప్రారంభించారు. అనంతరం టీడీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత 2015వ సంవత్సరం మార్చినెల 2న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి వంతెన పనులకు శంకుస్థాపన చేశారు. వంతెన పనులు 2016 డిసెంబరు నాటికి పూర్తిచేయాల్సి ఉన్నప్పటికీ పనులు నత్తనడకన సాగడంతో 2017 డిసెంబరు వరకు ప్రభుత్వం గడువు పెంచింది. అయినప్పటికీ పనులు ముందుకు సాగలేదు. ప్రస్తుతం వంశధారనదిలో పిల్లర్స్ వేసి పైన వాల్స్ ఏర్పాటు చేశారు. ఇక వంతెన పొడవునా స్లాబు వేయాల్సి ఉంది. ఇప్పటి వరకు 70 శాతం పనులు పూర్తయినట్లు ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం నది ప్రవహిస్తున్నందున వంతెన పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. దీంతో ఈ ఏడాదికైనా వంతెన పూర్తయ్యేనా అని స్థానికలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పర్యవేక్షణ లోపం వల్ల వంతెన పనుల్లో నాణ్యత కనిపించడం లేదని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.



పడవ ప్రయాణం సాగిస్తున్న ప్రజలు

ఆశ నిరాశయ్యే..

వంశధారనదిపై కొమనాపల్లి వద్ద నిర్మాణం జరుగుతున్న వంతెన పనులు పూర్తికాక పోవడంతో ఈఏడాది కూడా పడవ ప్రయాణం తప్పడంలేదు. జలుమూరు, సారవకోట, కోటబొమ్మాళి మండలాల ప్రజానీకం ఆమదాలవలస, సరుబుజ్జిలి, ఎన్ఎన్ పేట మండలాలకు వెళ్లడానికి తప్పనిసరిగా వంశధారనది దాటాల్సిందే. ఈ ఏడాదైనా వంతెన పనులు పూర్తయితే పడవ ప్రయాణం తప్పుతుందని ఆరు మండలాల ప్రజానీకం ఆశపడ్డారు. ఆశ నిరాశయింది.



నత్తనడకన సాగుతున్న వంతెన పనులు

భూసేకరణ కూడా అడ్డంకే..

కొమనాపల్లి, దబ్బపాడు వద్ద వంతెనపైకి వెళ్లడానికి భూసేకరణ పూర్తికాలేదు. వంతెన పనులకు భూసేకరణ కూడా అడ్డంకిగా మారింది. ఏదైనా వచ్చే డిసెంబరు నుంచి పనులు వేగవంతం చేయడానికి చర్యలు చేపడుతున్నాం.

- కిల్లి సత్యనారాయణ, ఆర్అండ్‌బీ డీఈ

పట్టాదారు పాస్‌పుస్తకాలు అందజేస్తాం: ఎమ్మెల్యే బగ్గు

పోలాకి(జొన్నం): మండలంలోని వనితమండలం, జొన్నాం గ్రామాల్లో భూములను సర్వే జరిపించి పట్టాదారు పాస్‌పుస్తకాలను అందజేస్తామని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి రైతులకు హామీ ఇచ్చారు. వనితమండలం, జొన్నాం గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన రైతుసేవలో రెవెన్యూ శాఖ కార్యక్ర మంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ ప్రాంతంలో సుమారు 220 ఎకరాల విస్తీర్ణంలోగల భూములకు హక్కుపత్రాలు లేవని రైతులు తమకు ఫిర్యాదు చేశారన్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి మొత్తం భూమిని అసైన్డ్ సర్వే జరిపించి రైతులకు హక్కు పత్రాలు అందజేస్తామని భరోసా ఇచ్చారు. రెవెన్యూ అధికారులు రైతులకు సహకరించాలన్నారు. డీఆర్డీఏ పీడీ కిశోర్‌బాబు మాట్లాడుతూ రైతులకు భూ యాజమాన్య పత్రాలు అందజేసేందుకే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందన్నారు. అనంతరం పలువురు రైతులకు వన్‌బీ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వేణమ్మ, ఆర్ఐ ఢిల్లీశ్వరరావు, వీఆర్వో, వీఆర్ఏలు పాల్గొన్నారు.

సారవకోట: రైతుల భూ సమస్యల పరిష్కారానికి రైతుల సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం ఉపయోగపడుతుందని తహసీల్దారు జామి ఈశ్వరమ్మ తెలిపారు. మండలంలోని వాంద్రాయి, పెద్దలంబ గ్రామాల్లో శుక్రవారం రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దారు ఈశ్వరమ్మ బృందం వాంద్రాయిలో, డీటీ రవి బృందం పెద్దలంబలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆర్ఐ నారాయణ, సర్వేయర్ నారాయణరావు, పలువురు వీఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.





పోలాకి.. జొన్నాంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బగ్గు,
నరసన్నపేట.. నర్సంగపల్లిలో ప్రసంగిస్తున్న తహసీల్దార్ రామారావు

నరసన్నపేట: రైతుల సమస్యలను పరిష్కరించేందుకే రైతు సేవలో రెవెన్యూ శాఖను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తహసీల్దార్ జల్లేపల్లి రామారావు అన్నారు. నర్సింగపల్లిలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులకు తమకు ఉండే భూయాజమాన్యపు హక్కుల పత్రాలు తీసుకువస్తే అడంగళ్, పాస్‌పుస్తకాల్లో తప్పుఒప్పులను సవరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సుమారు 200 మంది రైతులు తమ సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఆర్ఐ వెంకునాయుడు, సర్వేయరు పంగ వెంకటరమణ, వంశధార, ఉద్యానవన శాఖాధికారులతో పాటు గ్రామపెద్ద పంగ బావాజీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

కొమనాపల్లి (జలుమూరు): రైతుల ఆధీనంలో గల భూములకు హక్కులను కల్పించడానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు కె.ప్రవల్లికప్రియ తెలిపారు. కొమనాపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన సదస్సులో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రైతులు తమ సమస్యలను అర్జీరూపంలో అందిస్తే వాటిని పరిశీలించి తక్షణం పరిష్కరిస్తామన్నారు. డెప్యూటీ తహసీల్దారు ఆధ్వర్యంలో దరివాడలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుల్లో రెవెన్యూ పరిశీలకులు రావాడ త్యాగరాజు, చిన్నారావు, సర్వేయరు చిన్నప్పన్న, వీఆర్వోలు బాలకృష్ణ, విజయబాబు పాల్గొన్నారు.

వైభవంగా శ్రావణమాసం పూజలు





నరసన్నపేట, జలుమూరు ఆలయాల్లో సామూహిక కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళలు

నరసన్నపేట: పట్టణంలో పలు దేవాలయాల్లో శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తామరాపల్లి గల సాంబ జగదీశ్వర స్వామి, పట్టణంలో ఉమామహేశ్వర, నీలకంఠశ్వర, వాసవీ కన్యక పరమేశ్వరి, పైడితల్లి ఆలయం, చౌడేశ్వరిదేవి, సంతోషిమాత, శాంతామణి, మజ్జి గౌరమ్మ తదితర ఆలయాల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలు నిర్వహించారు.

జలుమూరు: మండలంలోని శ్రీముఖలింగం వారాహి అమ్మవారి ఆలయ ప్రాంగణంలోను, చల్లవానిపేట సంతోషిమాత ఆలయంలోను శ్రావణ మాసం పూజలు వైభవంగా నిర్వహించారు. మహిళలు సామూహిక కుంకుమ పూజలు చేపట్టారు.

గ్యాస్ సమాచారం

నరసన్నపేట: స్థానిక హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులు ఈనెల 16న బుక్‌చేసిన వారికి, ఈనెల 15న బుక్ చేసిన ఇండియన్ గ్యాస్ వినియోగదారులకు శనివారం గ్యాస్ పంపిణీ చేయనున్నారు.

నరసన్నపేటలో సినిమాలు

శ్రీదేవి - నేనే రాజు.. నేనే మంత్రి
రాజేశ్వరి - లై
శ్రీవెంకటేశ్వర - జయ జానకి నాయక

ఘనంగా లక్ష్మీ కుబేరులకు పూజలు

పొందూరు: మండల కేంద్రంలో వెలసిన స్వర్ణ కంచి కామాక్షి ఆలయంలో శుక్రవారం లక్ష్మీ కుబేర సామూహిక పూజలు వైభవంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు పూజించిన స్వర్ణ కంచి కామాక్షి విగ్రహాన్ని పూజలు కోసం విశాఖ నుంచి తెప్పించారు.108 మంది మహిళలుఅమ్మవారికి కుంకుమపూజలు చేశారు. కార్యక్రమంలో విప్ సతీమణి, మాజీ ఎంపీపీ కూన ప్రమీల, ఎంపీటీసీ సభ్యురాలు అనూషతో పాటు మహిళలు పూజలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ జిల్లా సంఘం అధ్యక్షుడు ఎస్.ధనుంజయరావు పాల్గొన్నారు.

'మంత్రి ఆదినారాయణరెడ్డిని తొలగించండి'

పొందూరు: దళితులపై అనుచిత వాఖ్యలు చేసిన రాష్ట్రమంత్రి ఆదినారాయణరెడ్డిని రాష్ట్ర మంత్రివర్గం నుంచి వెంటనే తొలగించాలని దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సాకేటి నాగరాజు డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు జరగకుండా మంత్రిపై అట్రాసిటీ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు.

బయోమెట్రిక్‌తో పారదర్శకంగా హాజరు

పొందూరు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు పారదర్శకంగా ఉండాలంటే బయోమెట్రిక్ విధానంతోనే సాధ్యమని శ్రీకాకుళం డివిజన్ డిప్యూటీ విద్యాశాఖాధికారి వీఎస్ఎస్ సుబ్బారావు అన్నారు. కింతలి జడ్పీ ఉన్నత పాఠశాలను ఆయన శుక్రవారం సందర్శించారు. ప్రభుత్వ పాఠశాల్లో విద్యాప్రమాణాలను పెంచే దిశలో తగిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పనలో భాగంగా ఉన్నత పాఠశాలలకు బెంచీలు సరఫరా చేశామని తెలిపారు. ఈ ఏడాది ప్రతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో శతశాతం ఫలితాలు సాధించడంపై ప్రణాళికలు రూపొందించామని చెప్పారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని హెచ్ఎం గోవిందరావుతో పాటు ఉపాధ్యాయులకు సూచించారు.

మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం


శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గీత

ఆమదాలవలస: పురపాలక సంఘంలో పూర్తి స్థాయిలో తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టామని మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, టీడీపీ నాయకురాలు కూన ప్రమీల అన్నారు. 1వవార్డు తిమ్మాపురం గ్రామం వద్ద హుదూద్ నిధుల సహాయంతో నిర్మిస్తున్న 512 ఇళ్ల కాలనీ సమీపంలో రూ.1.30 కోట్ల వ్యయంతో రక్షిత మంచినీటి పథకం నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. పురపాలకసంఘం ఏర్పడి మూడు దశాబ్దాలు గడుస్తున్నా తిమ్మాపురం గ్రామా నికి తాగునీరు అందించలేదన్నారు. గ్రామ స్థుల కోరిక మేరకు కాలనీ వాసులకు తాగునీటి సమస్యను అధిగమించే ఉద్దేశ్యంతో విప్ కూన రవికుమార్ సహయంతో రక్షిత మంచి నీటి పథకం నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని తెలిపారు. రూ.1.28 కోట్ల హుదూద్ నిధులతో కాలనీలో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టనున్నామని, రూ.83లక్షలతో సీసీ రోడ్లు నిర్మిస్తామని చెప్పారు. అలాగే రూ.38లక్షల వ్యయంతో మెటల్ రోడ్డు నిర్మాణం, రూ.30 లక్షలతో విద్యుత్ సదుపా యం కల్పిస్తున్నామని వివరించారు. మౌలిక సదుపాయాలు కల్పించి పేదలకు పక్కా ఇళ్లు మంజూరు చేయడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సంపతిరావు మురళీరావు, టీడీపీ పట్టణ అధికార ప్రతినిధి టి.విద్యాసాగర్, కమిషనర్ బి.రాము, హౌసింగ్ ఈఈ శ్రీనివాసరావు, డీఈ రంగారావు, ఏఈ డీబీ శ్రీనివాసరావు, టీపీఎస్ జి.సీతారాం, గోవిందరావు పాల్గొన్నారు.

'మత్స్యకారుల సంక్షేమానికి టీడీపీ కృషి'

పుక్కళ్లపేట (శ్రీకాకుళం రూరల్): తెలుగుదేశం పార్టీ మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉంది. వివిధ పథకాలను చేరువ చేస్తూ ఆర్థికాభివృద్ధికి సహకరిస్తోందని ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి అన్నారు. ఈమేరకు శుక్రవారం ఎన్‌డీపీ పథకం అమలులో భాగంగా స్థానిక మత్స్యకారులకు ఫైబర్ తెప్పలు, వలలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యూనిట్ విలువ రూ.25లక్షలు కాగా ప్రభుత్వం 80శాతం రాయితీపై మత్స్యకారులకు బోట్లను అందజేస్తోందన్నారు. ఈమేరకు పుక్కళ్లపేటకు ఐదు యూనిట్లు మంజూరు చేసినట్లు వివరించారు. నూతన సాంకేతికతను వినియోగించుకుని మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ గొండు జగన్నాధరావు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు నర్సింగరావు, ఏఎంసీ చైర్మన్ నూకళ్ల శ్రీనివాసరావు, దాసరి కామరాజు, ఎంపీటీసీ ప్రతినిధి సిహెచ్ గన్నయ్య, మత్స్యశాఖ డీడీ కృష్ణమూర్తి, ఏడీవో నిర్మల కుమారితో పాటు అధికసంఖ్యలో మత్స్యకారులు తదితరులు న్నారు.


బోట్లు, వలల పంపిణీలో ఎమ్మెల్యే లక్ష్మీదేవి, ఎంపీపీ జగన్నాధరావు

రైతు సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

చింతాడ(శ్రీకాకుళం రూరల్) : రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు రైతుసేవలో రెవెన్యూశాఖ గ్రామసభలను ఏర్పాటు చేస్తున్నామని ఆర్డీవో బలివాడ దయానిధి అన్నారు. ఈమేరకు శుక్రవారం చింతాడ రెవెన్యూ గ్రామంలో నిర్వహించిన రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రెవెన్యూ రికార్డుల్లో తప్పులను సవరించేదుకు రైతులు రెవెన్యూ కార్యాలయాలు చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా నేరుగా వారి వద్దకే వచ్చి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. ఇలాంటి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ పూజారి రాంబాబు, మండల సర్వేయర్ బొడ్డపల్లి రామగణపతి, ఏఎస్ఓ మెట్ట రవికుమార్, ఆర్ఐ లింగరాజు, వీఆర్వోలు పాల్గొన్నారు

బూరవెల్లి(గార) : బూరవెల్లిలో శుక్రవారం రైతుసేవలో రెవెన్యూ శాఖ గ్రామసభను నిర్వహించారు. కార్యక్రమానికి ఉప తహసీల్దార్ చక్రవర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల భూముల సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంపోలు నీటి సంఘం అధ్యక్షుడు, న్యాయవాది మళ్ల అబ్బాయినాయుడు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని ఇందులో భాగంగానే సాగునీరు అందించడం, రాయితీపై విత్తనాలు , ఎరువులు, క్రిమిసంహారిక మందులు, వ్యవసాయ యంత్ర పరికరాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. వీటిని రైతులు వినియోగించుకోవాలన్నారు కార్యక్రమంలో ఏపీవో నారాయణరావు, ఏపీఎం శ్రీధర్, ఏఎంసీ ఉపాధ్యక్షుడు మళ్ల నర్సింగరావు, వీఆర్వో అప్పలరామయ్య తోపాటు రైతులు పాల్గొన్నారు.




శ్రీకాకుళం రూరల్: ఫిర్యాదులు పరిశీలిస్తున్న ఆర్డీవో దయానిధి... గార: బూరవెల్లిలో పాల్గొన్న అధికారులు

గార మండల అధికారుల ఫోన్ నంబర్లు

ఎ.సింహాచలం	తహసీల్దారు	8499886055
పక్కి కాంతారావు	ఎంపీడీవో	8790007906
బి.గణేష్	సబ్ ఇన్‌స్పెక్టర్	9440795821
పైల నవీన్	వ్యవసాయాధికారి	8886612700
రామ్మోహనరావు	ఈవోపీఆర్డీ	8978914770
జి.శ్రీధర్	వెలుగు ఏపీఎం	8008803885
సీహెచ్ నారాయణరావు	ఏపీవో	8790007882
ఎం.భాస్కరరావు	ఎంఈవో	9502599890
ఫణీంద్రకుమార్	ట్రాన్స్‌కో ఏఈ	9440812431
శంకరరావు	హౌసింగ్ ఏఈ	7093930244
పి.గోవిందరావు	మండల ఇంజనీర్	9441478870
సీహెచ్ గోవిందరావు	ఆర్‌అండ్‌బీ ఏఈ	9440416921
కె.నారాయణమూర్తి	పశు వైద్యాధికారి	9985109363
డాక్టర్ పి.జగదీష్	ఆయుష్ వైద్యులు	9493764553

శ్రీముఖలింగేశ్వరుడికి గ్రామోత్సవం

శ్రీముఖలింగం (జలుమూరు): దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీముఖలింగంలో పార్వతీ పరమేశ్వరులకు శుక్రవారం సాయం త్రం ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. శ్రావణ మాసం బహుళ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని గ్రామోత్సవం చేపట్టారు. అర్చకులు అప్పారావు, నారాయణమూర్తి, శ్రీకృష్ణ, సింహాచలం, పలువురు భక్తులు పాల్గొన్నారు.

'లోకేష్ దృష్టికి మత్స్యకారుల సమస్యలు'

సంతబొమ్మాళి: రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి మత్స్యకారుల సమస్యలు తీసుకువెళ్లినట్లు వారి సం ఘ నాయకులు పుక్కళ్ల శ్రీనివాసరావు, సూరాడ ధనరాజ్ తెలిపారు. శుక్రవారం వారు సంతబొమ్మాళిలో విలేఖరులతో మాట్లాడుతూ 50 ఏళ్ల దాటిన మత్స్యకారులకు పించను ఇస్తామని గతంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు హామీ ఇచ్చారని, దాన్ని నెరవేర్చాలని కోరినట్లు చెప్పారు. అలాగే ఉపాధి హామీ పథకంలో మత్స్యకార కుటుంబాలకు 200 రోజుల పాటు కల్పించాలని కోరామన్నారు. ఇటీవల విజయనగరంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ శిక్షణలో ఈ సమస్యలు శిక్షణ శిబిరం ద్వారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. దీనిపై మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

కాన్‌కాస్ట్ కార్మికుల ధర్నా


ధర్నా చేస్తున్న కార్మికులు

దూసి(ఆమదాలవలస రూరల్): కాన్‌కాస్ట్ ఫ్యాక్టరీలో కార్మిక సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం ఆగదని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.గోవిందరావు అన్నారు. కాన్‌కాస్ట్ ఫ్యాక్టరీ గేటు వద్ద కార్మికులతో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి నెల నుంచి వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పి.శ్రీనివాసరావు, డి.కాళిదాసు, కె.ధనుంజయరావు, సీహెచ్ జానకీరావు, పి.రామచంద్రరాజు, ఎం.లక్ష్మణరావు, బి.రాఘవేంద్ర, ఎ.గోవింద, బి.రమణారావు, ప్రసాద్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు ఎనిమిది మంది ఎంపిక

సీతంపేట: ఐటీడీఏ పరిధిలో వివిధ మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి శుక్రవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో రాతపరీక్ష నిర్వహిం చినట్టు పీవో ఎల్.శివశంకర్ తెలిపారు. ఈ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన ఎనిమిది మందిని ఎంపిక చేసినట్టు చెప్పారు. తొమ్మిది పోస్టుల భర్తీకి రాత పరీక్ష నిర్వహించగా 23 మంది హాజరయ్యారని చెప్పారు. వీరిలో ఎనిమిది మందిని ఎంపిక చేసి నియామక పత్రాలు అందజేసినట్టు చెప్పారు.

ఆయనతో పాటు ఐసీడీఎస్ పీడీ లీలావతి, డిప్యూటీ డీఎంహెచ్‌వో నరేష్‌కుమార్, సీడీపీవోలు, సూపర్‌వైజర్లు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రావణ శుక్రవారం పూజలు

● అమ్మవారి ఆలయాల కిటకిట
● సామూహిక కుంకుమార్చనల్లో పాల్గొన్న భక్తులు



కోటదుర్గమ్మ ఆలయంలో సామూహిక కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళలు

పాలకొండ రూరల్: శ్రావణమాసం చివరి శుక్రవారం అమ్మవారి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువజాము నుంచి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, సామూహిక కుంకుమార్చన లు నిర్వహించారు. పట్టణంలోని కోటదుర్గమ్మ ఆలయంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు దార్లపూడి లక్ష్మీప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో మహిళలు సామూహిక కుంకుమ పూజలు చేశారు. పురటాల పోలమ్మ దేవాలయంలో అర్చకుడు వేమకోటి రవిశర్మ, గాయత్రీ దేవాలయంలో ప్రధానార్చకుడు బంకుపల్లి చిట్టిబాబు, సంతోషిమాత ఆలయంలో ప్రధాన అర్చకుడు బంకుపల్లి నాగేశ్వరశర్మ మహిళలతో లక్ష్మి పూజలు చేయించారు. కాశీవిశ్వేశ్వరాలయంలో అర్చకుడు అంజిబాబు, అష్టలక్ష్మి గాయత్రీదేవి ఆలయంలో ప్రత్యేక కుంకుమ పూజలు చేశారు. మహిళలు కుటుంబ సభ్యులతో దేవాలయాలకు వెళ్లి అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.



భామిని: సామూహిక పూజల్లో పాల్గొన్న దంపతులు

సీతంపేట: శ్రావణమాసం చివరి శుక్రవారం స్థానిక సంతోషిమాత ఆలయానికి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుడు వేమకోటి సాయికృష్ణ శర్మ ఆధ్వర్యంలో మహిళలు సామూహిక కుంకుమ పూజలు చేపట్టారు.

బత్తిలి (భామిని): బత్తిలి సంతోషిమాత ఆలయంలో శ్రావణమాసం చివరి శుక్రవారం పురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు రంపా తాతబాబుశర్మ, సీతారాంభట్టు ఆధ్వర్యంలో మహిళలు సామూహిక కుంకుమపూజలు, ఉద్యాపనలు చేపట్టారు. ఈసందర్భంగా భక్తులకు ప్రసాదం పంపిణీ చేవారు.

వీరఘట్టం: పైడితల్లి అమ్మవారి ఆలయంలో శుక్రవారం శ్రావణలక్ష్మి పూజలను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ యజ్ఞకర్త ఎస్‌వీఎల్ఎన్ శర్మయాజి ఆధ్వర్యంలో మహిళలు కుంకుమ పూజలు చేశారు. అనంతరం పైడితల్లి అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

అక్రమాలకు తావులేకుండా చర్యలు



మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో

సీతంపేట: ఉపాధి హామీ పథకం పనుల్లో అక్రమాలకు తావులేకుండా చూడాల్సిన బాధ్యత ఎన్ఆర్ఈజీఎస్ అధికారులపై ఉందని ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్ అన్నారు. స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో శుక్రవారం ఏడు మండలాల ఏపీడీలు, ఏపీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో గిరిజనులకు అవసరమైన పనులను గుర్తించి వాటిని చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కూలి గిట్టుబాటయ్యేలా చూడాల్సిన బాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్లపై ఉందన్నారు. ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మండలాల వారీగా చేపట్టిన పనుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ఎన్ఆర్జీఎస్ ఏపీడీలు గార రమణమ్మ, అప్పలసూరి, ఏడు మండలాల టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి కృషి చేయండి



మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌చార్జి జయకృష్ణ

భామిని: క్షేత్రస్థాయిలో పార్టీ మరింత అభివృద్ధికి కార్యకర్తలు, నాయకులు సమష్టిగా పాటుపడాలని పాలకొండ టీడీపీ నియోజక వర్గ ఇన్‌చార్జి నిమ్మక జయకృష్ణ కోరారు. సోమవారం భామినిలో కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవగాహన ఉన్న వారికే బూత్ కమిటీ సభ్యులుగా ఎంపిక చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో కీలకబాధ్యత వారిదేనన్నారు. ఇంటింటికి టీడీపీ ప్రచారంలో ప్రతి ఒక్కరూ పాల్గొని సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు ఎస్.గోపాల రావు, ప్రత్యేక ఆహ్వానితుడు బి.ఆనం దరావు, ఎం.జగదీశ్వరరావు, సర్పంచ్ పి.కొండయ్య, నాగేశ్వరరావు, సింహాచలం, గంటా సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి మమాలి ఎంపిక

భామిని: రెండో విడత ట్రిపుల్ ఐటీకి భామిని ఆదర్శ పాఠశాల విద్యార్థిని మమాలిసాంత్రో ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ మంజుబహుదూర్ తెలిపారు. సింగిడికి చెందిన ఈమె తండ్రి దుర్యోధన సాంత్రో ట్రాక్టర్ డ్రైవర్. తల్లి సమితాసాంత్రో గృహిణి. నిరుపేద కుటుంబానికి చెందిన మమాలిసాంత్రో ట్రిపుల్ ఐటీకి ఎంపిక కావడంపై ఉపాధ్యాయులు అభినందించారు. ఈ ఏడాది పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థినులు ఎంపికయ్యారని వైస్ ప్రిన్సిపాల్ ప్రసాదరావు, ఉపాధ్యా యులు రవికిశోర్, నీలయ్య, మురళి తెలిపారు.

వర్షపు నీటితో ఇబ్బందులు



ఎస్‌బీఐ ఆవరణలో చేరిన వర్షపు నీరు

సీతంపేట రూరల్: విస్తారంగా కురుస్తున్న వర్షాలకు స్థానిక ఎస్‌బీఐ ఆవరణలోకి వర్షపు నీరు చేరుతోంది. ఇదే ఆవరణలో ఎస్‌బీఐతో పాటు మండల మహిళా సమాఖ్య కార్యాలయాలున్నా యి. ప్రతిరోజు వందలాది మంది గిరిజన మహిళలు, ఖాతాదారులు వివిధ పనుల నిమిత్తం వస్తుంటారు. వర్షం, బురదనీరు కార్యాలయం ఆవరణలో నిల్వ ఉండడంతో వారు ఇబ్బందులకు గురవుతున్నారు. దీనికి ఆనుకొని జలవిహార్, చిల్డ్రన్ పార్క్ పనులు చేపట్టి ఆ ప్రాంతాన్ని ఎత్తు చేయడంతో వర్షపు నీరు నిలిచిపోవడంతో ఈ రెండు కార్యాల యాలకు రాకపోకలు ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. అధికారులు స్పందించి నిలిచిన నీటిని రవికలబంద చెరువులోకి మళ్లించే చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించండి



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

పాలకొండ టౌన్: వంశధార ప్రాజెక్టులో సర్వం కోల్పోయిన నిర్వాసితులకు పూర్తి స్థా యిలో నష్టపరిహారంతో పాటు ఇతర ప్యాకేజీలు అందజేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.తిరుపతిరావు డిమాండ్ చేశారు. శుక్రవారం వంశధార నిర్వాసితులపై పోలీసులు లాఠీచార్జికి నిరసనగా స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వంశధార నిర్వాసితులకు పూర్తిగా నష్ట పరిహారం చెల్లించకుండా ప్రభుత్వం నిర్బంధించడం హేయమైన చర్య అని అన్నారు. బలవంతంగా గ్రామాల ను ఖాళీ చేయించే ఆలోచనను విరమించు కోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి దావాల రమణారావు, నాయకులు కాద రాము, దూసి దుర్గారావు, దూసి లక్ష్మణరావు, మజ్జయ్య, జయమ్మ తదతరులు పాల్గొన్నారు.

గ్రామసభల్లో భూ సమస్యల పరిష్కారం



పాలకొండ రూరల్: గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

ఎం.సింగుపురం (పాలకొండ రూరల్): రైతుల ముంగిటకు అధికారులు వెళ్లి వారి భూ సమస్యల పరిష్కారానికే 'రైతు సేవలో రెవెన్యూ శాఖ' కార్యక్రమ ఉద్దేశమని దీనిని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జి.మంగు అన్నారు. ఎం.సింగుపురం, జీవీపురం, జంపరకోట గ్రామాల్లో శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఇచ్చి న పాసుపుస్తకాలు, 1బీ అడంగల్‌లో తప్పులుంటే సరిచేసుకోవాలన్నారు. ఈసందర్భంగా ఎం.సింగుపురంలో 15, జీవీపురంలో 5 సమస్యలపై వినతులిచ్చారు. కార్యక్ర మంలో సర్పంచ్‌లు పైల సత్తిబాబు, రణస్థలం రాంబాబు, ఆర్ఐ సీహెచ్ రమేష్‌బాబు, వీఆర్వోలు కోట శ్రీనివాసరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పెద్దూరు (వీరఘట్టం): రాష్ట్ర ప్రభుత్వం 'రైతు సేవలో రెవెన్యూశాఖ' కార్యక్రమం నిర్వహిస్తోందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎంవీ రమణ అన్నారు. శుక్రవారం పనసనందివాడ, పెద్దూరు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూ సమస్యలు, అడంగల్‌లో సవరణ, తదితర సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తే తక్షణమే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొరికాన సన్యాసినాయుడు, ఆర్ఐలు రమేష్, సన్యాసి రావు, ఎం.షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీ విజేతలకు పీవో అభినందన



కరాటే విజేతలను అభినందిస్తున్న పీవో, తదితరులు

సీతంపేట: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలో జరిగిన ఆలిండియా ఇండిపెం డెన్స్ కరాటే చాంపియన్ షిప్ పోటీలో హడ్డుబంగి బాలికల ఉన్నత, సీతంపేట బాలికల ఆశ్రమ పాఠశాలల విద్యార్థినులు ప్రతిభ కనబరిచారని ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్ అన్నారు. ఆలిండియా స్థాయిలో తృతీయస్థానం పొందిన బి.చామంతి, డి.కుమారి, సీహెచ్ స్వప్న, అనిత, దేవి, ఉషారాణిలను శుక్రవారం ఐటీడీఏలో ఆయన అభినందించారు. ఈనెల 29న క్రీడా దినోత్సవాన్ని పురస్కరించు కొని విద్యార్థినులను సత్కరించనున్నట్లు చెప్పారు. శిక్షణ ఇచ్చిన కరాటే కోచ్ సింహాచలం, పీడీలు వెంకటరమణ, మల్లికలను కూడా అభినందించారు. కార్యక్రమంలో డీడీ ఎం.రోజా రాణి, డిప్యూటీ డీఈవో జి.రామ్మోహన్‌రావు, హెచ్ఎంలు ఎ.లిల్లీరాణి, కె.సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.